# ఇప్పుడు స్వయాన్ని ముక్తులు చేసుకుని మాస్టర్ ముక్తిదాతయై సర్వులకు ముక్తినిచ్చేటందుకు నిమిత్తం కండి ..... 18-1-2007

ఈరోజు స్నేహ సాగరుడైన బాప్‌దాదా నలువైపుల ఉన్న స్నేహి పిల్లలను చూస్తున్నారు. రెండు రకాలైన పిల్లలను చూసి హర్షిస్తున్నారు. 1. లవలీన పిల్లలు 2. లవ్లీ పిల్లలు, ఇద్దరి స్నేహపు అలలు బాప్‌దాదా దగ్గరకి అమృతవేళ కంటే ముందు నుండే చేరుతున్నాయి. ప్రతి ఒక్కరి హృదయం నుండి 'నా బాబా' అనే పాట స్వతహాగా వస్తుంది. అదేవిధంగా బాప్‌దాదా యొక్క హృదయం నుండి కూడా ' నా పిల్లలూ! గారాభ పిల్లలూ! శిరోకిరీటాలూ! అనే పాట వస్తుంది.

ఈరోజు స్మృతిదినోత్సవం కనుక అందరి మనసుల్లో స్నేహపు అలలు ఎక్కువగా ఉన్నాయి. అనేక పిల్లల యొక్క స్నేహ ముత్యాలమాలలు బాప్‌దాదా కంఠాన్ని అలంకరిస్తున్నాయి. బాబా కూడా తన స్నేహ భుజాల యొక్క మాలను పిల్లలకు ధరింపచేస్తున్నారు. బేహద్ బాబా యొక్క బేహద్ బాహువులలో ఇమిడిపోయారు. ఈరోజు అందరు విశేషంగా స్నేహం అనే విమానం ద్వారా చేరుకున్నారు మరియు దూరదూరాల నుండి కూడా మనస్సు అనే విమానం ద్వారా అవ్యక్తరూపంలో, ఫరిస్తా రూపంలో చేరుకున్నారు. కనుక పిల్లలందరికీ బాప్‌దాదా ఈరోజు సమర్థ దినోత్సవం యొక్క పదమాపద స్మృతిని ఇస్తున్నారు. ఈరోజు ఎన్ని స్మృతులను అందిస్తుంది మరియు ప్రతీ స్మృతి సెకనులో సమర్థంగా తయారు చేస్తుంది. స్మృతుల యొక్క జాబితా సెకనులో స్మృతిలోకి వస్తుంది కదా! స్మృతి రావటంతోనే సమర్థత యొక్క నషా ఎక్కుతుంది. మొట్టమొదటి స్మృతి జ్ఞాపకం ఉంది కదా? బాబా వారిగా అయిన తర్వాత బాబా మొదటగా ఏమి స్మృతిని ఇప్పించారు? మీరు కల్పపూర్వపు భాగ్యశాలి ఆత్మ. ఈ మొదటి స్మృతి ద్వారా మీలో ఏమి పరివర్తన వచ్చిందో గుర్తు తెచ్చుకోండి. ఆత్మాభిమాని అవ్వటం ద్వారా పరమాత్మ తండ్రి స్నేహం యొక్క నషా వచ్చింది. నషా ఎందుకు వచ్చింది? మనస్సు నుండి మొట్టమొదటగా ఏ స్నేహ మాట వచ్చింది? ' నా మధురమైన బాబా ' అని వచ్చింది మరియు ఈ ఒక్క స్వర్ణిమ మాట రావటం ద్వారా ఏమి నషా వచ్చింది? నా బాబా అని అనటం ద్వారా, తెలుసుకోవటం ద్వారా, అంగీకరించటం ద్వారా పరమాత్మ ప్రాప్తులన్నీ మీవిగా అయిపోయాయి. అనుభవం ఉంది కదా! నా బాబా అనటం వలన ఎన్ని ప్రాప్తుల మీ సొంతం అయ్యాయి! ఎక్కడ ప్రాప్తులు ఉంటాయో అక్కడ స్మృతి చేయవలసిన అవసరం ఉండదు, స్మృతి స్వతహాగానే ఉంటుంది. ఎందుకంటే ప్రాప్తులు మీవి అయినవి కదా! తండ్రి ఖజానా నా ఖజానా అయిపోయింది, కనుక మనవి అయినవి ప్రత్యేకంగా స్మృతి చేయాల్సిన పని ఉండదు, స్వతహాగానే స్మృతిలో ఉంటాయి. నాది అనుకున్నది మర్చిపోవటం కష్టం కానీ గుర్తు ఉంచుకోవటం కష్టం కాదు. నా శరీరం అనుకున్నప్పుడు శరీరాన్ని మర్చిపోగలరా? మర్చిపోలేరు ఎందుకంటే నాది అనే భావన ఉంటుంది కదా! కనుక అది సహజంగా గుర్తు ఉంటుంది. ఈ విధంగా స్మృతి మిమ్మల్ని సమర్థ ఆత్మగా తయారు చేసింది. నా బాబా అని ఒక్కమాట అనటం ద్వారా బాగ్య విధాత, తరగని ఖజానాల దాత అయిన బాబాని మీవారిగా చేసేసుకున్నారు. పిల్లలు ఇటువంటి అద్భుతం చేసేవరు. పరమాత్మ పాలనకి అధికారిగా అయిపోయారు. పరమాత్మ పాలన కల్పమంతటిలో ఒక్కసారే లభిస్తుంది, ఆత్మల యొక్క లేదా

Created by Universal Document Converter

దేవాత్మల యొక్క పాలన అయితే లభిస్తూనే ఉంటుంది. కానీ పరమాత్మ పాలన కేవలం ఒక్క జన్మలోనే లభిస్తుంది.

ఈ రోజు స్మృతి నుంచి సమర్థదినోత్సవం, ఈ రోజున పరమాత్మ పాలన యొక్క నషా మరియు సంతోషం సహజంగా గుర్తు ఉంది కదా. ఎందుకంటే ఈ రోజు సహజ స్మృతి యొక్క వాయు మండలం ఉంటుంది. కనుక ఈ రోజు సహజయోగిగా ఉన్నారు కదా లేక ఈ రోజు కూడా స్మృతి కొరకు యుద్ధం చేయవలసి వచ్చిందా? ఎందుకంటే ఈ రోజుని స్నేహం రోజు అని అటారు. కనుక స్నేహం శ్రమని తొలగిస్తుంది. స్నేహం అన్ని విషయాలను సహజం చేసేస్తుంది. కనుక అందరూ ఈ రోజు విశేషంగా సహజ యోగిగా ఉన్నారా లేక శ్రమపడ్డారా? ఈ రోజు కూడా శ్రమపడ్డవారు చేతులెత్తండి. ఎవరికీ శ్రమ అనిపించలేదా? అటే అందరూ సహజయోగులు, మంచిది. అయితే సహజ యోగులు అయిన వారు చేతులెత్తండి. మంచిది. సహజయోగులుగా ఉన్నారా? అంటే ఈ రోజు మాయకి శెలవు ఇచ్చేశారా? ఈ రోజు మాయ రాలేదా? ఈరోజు మాయకి వీడ్కోలు ఇచ్చేశారా? మంచిది. ఈ రోజు వీడ్కోలు ఇచ్చేశారు, శుభాకాంక్షలు. ఇదే విధంగా సదా స్నేహంలో లీనమై ఉంటే మాయ సదాకాలికంగా వీడ్కోలు తీసేసుకుంటుంది. ఎందుకంటే ఇప్పుడు 70 సం||లు పూర్తి కావస్తుతన్నాయి కనుక . **1. బాప్‌దాదా ఈ సంవత్సరాన్ని అతీత మరియు సర్వ ప్రియ సంవత్సరంగా, శ్రమ మరియు సమస్యల నుంచి ముక్తి సంవత్సరంగా జరుపుకోవాలని కోరుకుంటున్నారు. మరీ మీ అందరికీ ఇష్టమేనా? ఇష్టమేనా? ముక్తి సంవత్సరం జరుపు కుంటున్నారా? ఎందుకంటే ముక్తిధామానికి వెళ్లాలి. ముక్తిదాత అయిన బాబాకి తోడుయై అనేకాత్మలకు దు:ఖం అశాంతి నుంచి ముక్తినివ్వాలి. కనుక స్వయం ముక్తియై మాస్టర్ ముక్తిదాతలు అయినప్పుడే ముక్తి సంవత్సరం జరుపుకోగలరు.** ఎందుకంటే బ్రాహ్మణాత్మలైన మీరు స్వయం ముక్తులై అనేకులకు ముక్తినిచ్చేటందుకు నిమిత్తులు. ఒక భాష ముక్తినివ్వడానికి బదులు బంధనలో బంధిస్తుంది. సమస్యకి ఆధీనం చేస్తుంది. ఆ భాష ఏమిటంటే ఇలా కాదు అలా, ఆ విధంగా కాదు ఈ విధంగా... సమస్య వచ్చినప్పుడు బాబాకి ఇవే చెప్తున్నారు. బాబా ఇలా కాదు అలా, ఇలా అవ్వటం లేదు, ఇలా అవుతుంది కదా ఇలా సాకులు చెప్పే ఆట ఆడుతున్నారు. బాప్‌దాదా అందరి ఫైల్ చూశారు. అయితే ఆ ఫైల్ ఏమి చూశారు? ఎక్కువ మంది యొక్క ఫైల్స్ ప్రతిజ్ఞల కాగితాలలో నిండి పోయి ఉన్నాయి. ప్రతిజ్ఞ చేసే సమయంలో చాలా మనస్ఫూర్వకంగా చేస్తున్నారు, ఆలోచిస్తున్నారు కూడా కానీ ఇప్పటి వరకు ఫైల్ పెరిగిపోతూ ఉంది కానీ ఫైనల్ అవ్వటం లేదు. ధృఢ ప్రతిజ్ఞ గురించి బాబా చెప్తారు - ప్రాణం పోయినా కానీ ప్రతిజ్ఞను వదలకూడదు. ఈ విధంగా ఈ రోజు బాప్‌దాదా అదరి ఫైల్ చూశారు. చాలా మంచి మంచి ప్రతిజ్ఞలు చేశారు. మనస్సుతో చేశారు మరియు వ్రాసి ఇచ్చారు. కనుక ఈ సంవత్సరం ఏమి చేస్తారు? ఫైల్‌ని పెంచుతారా లేక ప్రతిజ్ఞ పూర్తి చేసేస్తారా? ఏం చేస్తారు? మొదటి వరుసలోని వారు చెప్పండి, పాండవులు చెప్పండి, టీచర్స్ చెప్పండి. సమాప్తి చేసేస్తారా? వంగవసి వచ్చినా, మారవలసి వచ్చినా, సహించవలసి వచ్చినా, వినవలసి వచ్చినా మారి తీరతవలసిందే అని భావించేవారు చేతులెత్తండి. టీవీలో అందరి ఫోటోలు చూపండి. నాలుగైదు టీవీలు ఉన్నాయి కదా. అందరినీ ఫోటో తీయండి. రికార్డ్ చేసి ఉంచండి. ఫోటో తీసి బాబాకి ఇవ్వాలి. టీవీ విభాగం వారు ఎక్కడ ఉన్నారు? బాప్‌దాదా కూడా ఫైల్ యొక్క లాభాన్ని చూడాలి కదా? శుభాకాంక్షలు.. శుభాకాంక్షలు..

Created by Universal Document Converter

మీకొరకు మీరే చప్పట్లు కొట్టండి. ఒకవైపు విజ్ఞానం, రెండవ వైపు భ్రష్టాచారం, మూడోవైపు పాపాచారం అన్నీ తమ తమ కార్యాల్లో ఉన్నాయి మరియు వృద్ధి పొందుతూ ఉన్నాయి. చాలా కొత్త కొత్త ప్లాన్స్ వేస్తున్నారు. మీరు అయితే సృష్టికర్త యొక్క సంతానం కనుక మీరు ఈ సంవత్సరం నవీన సాధనాలను ఉపయోగించి ప్రతిజ్ఞను ధృడం చేసుకోవాలి. ఎందుకంటే అందరూ ప్రత్యక్షతను కోరుకుంటున్నారు. ఎంతో ఖర్చు చేస్తున్నారు, ప్రతి చోట పెద్ద, పెద్ద కార్యక్రమాలు చేస్తున్నారు. ప్రతి వర్గం వారు బాగా శ్రమిస్తున్నారు. కానీ ఈ సంవత్సరం ఒక విషయాన్ని జోడించండి - ఏ సేవ చేస్తున్నా అనగా నోటి ద్వారా సేవ చేస్తున్నా కేవలం నోటి ద్వారానే కాదు మనసా మరియు వాచా మరియు స్నేహం సహయోగం రూపీ  కర్మ మూడు సేవలూ ఒకే సమయంలో చేయాలి. వేర్వేరుగా కాదు. ఒకే సేవ చేయటం ద్వారా బాప్‌దాదా తను చూడాలనుకుంటున్న ఫలితాన్ని చూడలేక పోతున్నారు. ప్రత్యక్షత జరగాలి అని మీరు కూడా కోరుకుంటున్నారు. ఇప్పటి వరకు ఫలితం మంచిదే. మొదట్లో కంటే ఫలితం చాలా బావుంది. అందరూ మంచిది, మంచిది, చాలా మంచిది అంటూ వెళ్తున్నారు. కానీ వారు కూడా మంచిగా అవ్వటమే ప్రత్యక్షత జరగటం, కనుక **2. ఇప్పుడు ఒకే సమయంలో మనసా-వాచా-కర్మణాలో స్నేహీ సహయోగిగా అవ్వాలి ఇప్పుడు ఈ విషయాన్ని జోడించండి. మీతో పాటు ఉన్న ప్రతి ఒక్కరు బ్రాహ్మణులు అయినా, సేవకి నిమిత్తమైన బయటవారు అయినా ఎవరైనా కానీ సహయోగం మరియు స్నేహం ఇవ్వాలి, కర్మణా సేవలో నెంబరు తీసుకోవటం అటే ఇదే.** వీరు ఇలా చేశారు కదా అందువలనే ఈ విధంగా చేయవలసి వచ్చింది... ఇలాంటి భాషను సమాప్తి చేయండి. స్నేహానికి బదులు కొద్ది కొద్దిగా అనవలసి ఉంటుంది, చూడవలసి ఉంటుంది... అనకండి. ఇన్ని సంవత్సరాలు చూశారు, అయినా బాప్‌దాదా ఊరుకున్నారు. ఇలా కాదు అలా అంటూ అలాగే ఎంత వరకు చేస్తారు? **3.ఆఖరికి పరదా ఎప్పుడు తెరుచుకుంటుంది అని చాలా మంది పిల్లలు బాప్‌దాదాని ఆత్మిక సంభాషణలో అడుగుతున్నారు.ఎంత వరకు నడుస్తుంది? అని అడుగు తున్నారు. కానీ బాప్‌దాదా మీకు చెప్పేది ఏమిటంటే ఈ పాత భాష, పాత నడవడిక, సోమరితనం, కఠినత్వం ఎంత వరకు ఉంటాయి? ఎంత వరకు అని బాప్‌దాదా మిమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. మీరు సమాధానం చెప్తే బాప్‌దాదా కూడా ఎప్పుడు వినాశనం అవుతుందో చెప్తారు. ఎందుకంటే బాప్‌దాదా అయితే వినాశనం యొక్క పరదాను ఇప్పుడే తెరవగలరు, ఈ సెకెనులో తెరువగలరు కానీ మొదట రాజ్యం చేసేవారు తయారుగా ఉండాలి కదా! ఇప్పటి నుంచి తయారీ చేస్తే సమాప్తి సమీపంగా వస్తుంది.**ఏ బలహీనత యొక్క విషయంలోను కారణం చెప్పకండి, నివారణ చేయండి. బాప్‌దాదా రోజంతటిలో పిల్లల యొక్క ఆట చూస్తూ ఉంటారు. పిల్లలంటే ప్రేమ కనుక మాటిమాటికి పిల్లల ఆటను చూస్తుంటారు. బాప్‌దాదా యొక్క టివీ చాలా పెద్దది.  ఒకేసారిగా ప్రపంచం అంతా కనిపిస్తుంది. నలువైపులా ఉన్న పిల్లలందరూ కనిపిస్తారు. ఇలా బాప్‌దాదా చాలా ఆటలు చూస్తున్నారు. తెలివిగా తప్పించుకునే భాష చాలా బాగా మాట్లాడుతున్నారు. బాబా నా పొరపాటు ఏమీ లేదు. ఇదీ కారణం, అందుకే ఇలా చేశాను అంటున్నారు.  వారు చేశారు సరే మీరు సమాధాన పరిచారా? కారణాన్ని కారణంగానే చేసుకున్నారా? లేక కారణాన్ని నివారణలోకి మార్చారా? బాప్‌దాదా తన ఆశ ఏమిటో చెప్తున్నారు - బాప్‌దాదాకి ఉన్న ఆశ ఒక్కటే అది ఏమిటంటే నివారణ కనిపించాలి. కారణం సమాప్తి అయిపోవాలి. సమస్య సమాప్తి అయిపోయి సమాధానపడాలి. అవుతుందా? అవుతుందా? మొదటి

Created by Universal Document Converter

వరుసలోని వారు చెప్పండి అలా అవుతుందా? చేతులూపండి, వెనుక ఉన్న వారు చెప్పండి, అలా జరుగుతుందా? అవుతుందా? మంచిది. రేపు ఈవీ చూసినప్పుడు టీవీలో తప్పక ఆ విధంగా కనిపిస్తారు కదా! కనుక బాప్‌దాదా రేపు టీవీ చూస్తే దానిలో భారతీయులు అయినా, విదేశీయులు అయినా, చిన్న గ్రామాల్లోని వారు అయినా, చాలా పెద్ద రాష్ట్రంలోని వారు అయినా ఎక్కడి వారైనా కానీ వారిలో కారణం అనేది కనిపించకూడదు. ఈ విషయంలో సరే అనటం లేదు. అవుతుందా? చేతులెత్తండి. చేతులు చాలా బాగా ఎత్తుతారు, బాప్‌దాదా సంతోషం అయిపోతారు. చేతులు ఎత్తటం నిజంగా అద్భుతం. పిల్లలకి బాబాని సంతోషం చేయటం వచ్చు. ఎందుకంటే బాప్‌దాదా చూస్తున్నారు, మీరు కోట్లలో కొందరు, కొందరిలో కొందరు నిమిత్తులు అయ్యారు కనుక పిల్లలైన మీరు తప్ప మరెవ్వరు చేస్తారు? చేయాల్సింది అయితే మీరే కదా! బాప్‌దాదాకి అయితే పిల్లలైన మీపై ఆశలు ఉన్నాయి. ఇక ముందు వచ్చేవారు మీ స్థితిని చూసి సరి అయిపోతారు. వారు శ్రమ పడనక్కర్లేదు, మీరు తయారైపోండి చాలు ఎందుకంటే మీరందరూ కూడా జన్మ తీసుకుంటూనే బాబాతో ప్రతిజ్ఞ చేశారు – బాబా నీతోనే ఉంటాం, నీతోనే తయారవుతాం మరియు నీవెంటనే వెళ్తాం మరియు బ్రహ్మాబాబాతో పాటు రాజ్యంలోకి వస్తాం అని ప్రతిజ్ఞ చేశారు కదా? వెంటే ఉంటాం, వెంటే వెళ్తాం అంటే సేవలో కూడా వెంటే ఉండే సహయోగులు కదా! కనుక ఇప్పుడు ఏం చేస్తారు? చేతులు అయితే చాలా బాగా ఎత్తారు, బాప్‌దాదా సంతోషపడ్డారు కానీ ఎప్పుడైనా ఏదైనా విషయం వస్తే ఈ రోజు మరియు ఈ తారీఖు, ఈ సమయాన్ని గుర్తు ఉంచుకోండి, మేమే ఏ విషయానికి చేతులు ఎత్తాం అనేది గుర్తు ఉంచుకోండి, అప్పుడు సహాయం లభిస్తుంది. తయారవ్వాల్సింది అయితే మీరే కానీ ఇప్పుడు త్వరగా తయారైపోండి. కల్పపూర్వంలో కూడా మేమే అయ్యాము, ఇప్పుడు అవుతాం మరియు ప్రతి కల్పం మేమే అవ్వాలి అని అనుకుంటారు కదామీరు, పక్కాయేనా లేక రెండు సంవత్సరాలు తయారై మూడవ సంవత్సరంలో వెళ్లిపోతారా? కనుక సదా మేమే నిమిత్తం, కోట్లలో కొందరు మరియు కొందరిలో కొందరు మేము అని గుర్తు ఉంటుకోండి. కోట్లలో కొద్దిమంది అయితే వస్తారు కానీ మీరు కొందరిలో కొందరు.

ఈరోజు స్నేహ రోజు, అయితే స్నేహంలో ఏమి చేయాలన్నా కష్టమనిపించదు. కనుకనే బాప్‌దాదా ఈ రోజే అందరికీ స్మృతిని ఇప్పిస్తున్నారు. బ్రహ్మాబాబాపై పిల్లలకి ఎంత ప్రేమ ఉందో అని శివబాబా చాలా సంతోషిస్తున్నారు. నలువైపులా చూశారు. ఏడు రోజుల కోర్స్ చేసిన బిడ్డ అయినా, 70 సంవత్సరాల బిడ్డ అయినా ఇద్దరూ కూడా ఈ రోజు ప్రేమలో మునిగి ఉన్నారు. బ్రహ్మాబాబాపై పిల్లలకు ఉన్న ప్రేమను చూసి శివబాబా కూడా హర్షిస్తున్నారు.

ఈనాటి మరింత సమాచారం చెప్పనా! ఈ రోజు అడ్వాన్స్‌పార్టీ వారు కూడా బాప్‌దాదా దగ్గర ప్రత్యక్షమయ్యారు. బాబాతో పాటు ముక్తిధామం యొక్క ద్వారం ఎప్పుడు తెరుస్తారు అని వారు కూడా మిమ్మల్ని స్మృతి చేస్తున్నారు. అడ్వాన్స్‌పార్టీ వారందరూ కూడా మాకు తారీఖు చెప్పండి అని బాప్‌దాదాను అడుగుతున్నారు. ఏమి జవాబు చెప్పమంటారు? చెప్పండి, ఏమి చెప్పమంటారు? జవాబివ్వటంలో తెలివైనవారు ఎవరు? చాలా త్వరలోనే అయిపోతుంది అని బాప్‌దాదా సమాధానం ఇస్తున్నారు. కానీ ఈ విషయంలో పిల్లలైన మీ సహయోగం బాబాకి కావాలి, అందరూ కలిసే వెళ్తారు కదా, వెంట వెళ్లేవారేనా లేక ఆగి ఆగి వెళ్లేవారా? వెంట వెళ్లేవారే కదా? వెంట వెళ్లటం ఇష్టం కదా? మరైతే సమానంగా అవ్వాలి కదా. వెంట వెళ్లాలంటే

Created by Universal Document Converter

సమానంగా అవ్వవలసిందే కదా! చేతిలో చేయి కలిపి తోడుగా నడవాలి అని అంటూంటారు కదా! చేతిలో చేయి అంటే సమానం అని అర్థం. అయితే దాదీలు చెప్పండి, తయారీ అవుతుందా, దాదీలు చెప్పండి, దాదాలు (పెద్ద అన్నయ్యలు) చేతులెత్తండి. మిమ్మల్ని పెద్ద అన్నయ్యలు అని అంటారు కదా, కనుక పెద్ద అక్కయ్యలు, పెద్ద అన్నయ్యలు తారీఖు ఏమిటో చెప్పండి. (ఇప్పుడు లేకున్నా మరెప్పుడూ లేదు) ఇప్పుడు లేకున్నా మరెప్పుడూ లేదు అంటే అర్థం ఏమిటి? ఇప్పుడే తయారు అనే కదా అర్థం, మంచి జవాబిచ్చారు. దాదీలూ? పూర్తి అవ్వవలసిందే, ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించండి, చిన్న పెద్ద అందరూ బాధ్యులే, దీనిలో చిన్నవారు కాదు కదా, ఏడు రోజుల బిడ్డ కూడా బాధ్యుడే, ఎందుకంటే వెంట వెళ్లాలి కదా! బాబా ఒంటరిగా వెళ్లిపోవాలనుకుంటే వెళ్లగలరు కానీ బాబా అలా వదిలేసి వెళ్లలేరు, వెంటే వెళ్లాలి. ఈ ప్రతిజ్ఞ తండ్రిది కూడా మరియు పిల్లలైన మీది కూడా, ప్రతిజ్ఞను నిలుపుకోవాలి క దా! నిలపుకోవాలి కదా? ఇక్కడ మధువనం వారు కూర్చుంటారు కదా! మధువనంలో ఎవరైతే విభాగాలకు పెద్దగా ఉన్నారో, విభాగాలు అయితే చాలా ఉన్నాయి. శాంతివనం, జ్ఞానసరోవరం, పాండవభవనం అన్ని చోట్ల ఉన్నాయి. కనుక విభాగాలకు పెద్దగా వ్యవహరించేవారి పేర్ల జాబితా బాప్‌దాదాకు ఇవ్వండి, వారి నుంచి లెక్క తీసుకుంటారు. టీచర్స్, సేవా కేంద్రాల ఇన్‌ఛార్జ్‌లు, జోన్‌ఇన్‌ఛార్జ్‌లు వారందరినీ ఒక రోజు సంఘటిత పరిచి లెక్కల ఖాతా అడుగుతారు. ఎందుకంటే బాప్‌దాదా దగ్గరికి దు:ఖం, అశాంతి యొక్క ధ్వని చాలా వస్తుంది. అలజడి అరుపులు వినిపిస్తున్నాయి. మీకు వినిపించడం లేదా, మీకు కూడా భక్తులు ఉంటారు కదా, మరి భక్తుల పిలుపు ఇష్టదేవతలైన మీకు చేరటం లేదా? టీచర్స్‌కి భక్తుల పిలుపు వినిపిస్తుందా? మంచిది. నలువైపుల నుంచి ఉత్తరాలు, స్మృతులతో కూడా ఈమెయిల్స్ చాలా చాలా వచ్చాయి. మదువనానికి వచ్చాయి, మరియు వతనానికి కూడా చేరుతున్నాయి. ఈరోజు బంధనాలలో ఉన్న మాతల యొక్క స్నేహంతో నిండిన మనస్పూర్వక స్మృతులు చాలా బాప్‌దాదా దగ్గరికి చేరుకున్నాయి. బాప్‌దాదా అటువంటి స్నేహి పిల్లలకు చాలా స్మృతి ఇస్తారు మరియు ఆశీర్వాదాలు కూడా ఇస్తారు. ఈ రోజుల్లో అందరూ కూడా దూరంగా ఉన్నా కానీ బాబాని చూస్తూ చాలా సంతోషంతో సమీపంగా అనుభవం చేసుకుంటున్నారు, కానీ మధువనంలో సమ్ముఖంగా చూడడం, మీ జోలెను నింపుకోవటం, ఇంత పెద్ద పరివారంతో కలుసుకోవడంతో చాలా సంతోషం ఉంటుంది కదా, ఎందుకంటే ఈ పరివారం తక్కువ కాదు ఐదువేల సంవత్సరాల తరువాత కలుసుకున్నారు అంటే ఎంతో సంతోషంగా ఉంటుంది కదా! కనుక ఏ రీతిలో చూసినా కానీ పరివారాన్ని ఎదురుగా చూడటంలో సంతోషంగా ఉంటుంది కదా. ఆ అనుభవమే వేరు. మధువన నివాసీగా అయ్యే స్వర్ణిమ అవకాశం చాలా సహయోగం ఇస్తుంది. మరియు అందరూ అనుభవం చేసుకుంటున్నారు కూడా, బాప్‌దాదాకి సంతోషంగా ఉంది ఎందుకంటే అందరికీ మురళీపై ప్రేమ ఉంది. మురళీపై ప్రేమ ఉంది అంటే మురళీధరునితో కూడా ప్రేమ ఉన్నట్లే. మురళీధరునితో మాకు ప్రేమ ఉంది అని చెప్తూ అప్పుడప్పుడూ మురళీ వింటూంటే అటువంటి వారి ప్రేమను బాబా ప్రేమగా భావించరు. ప్రేమను నిలుపుకోవటం వేరు, ప్రేమించడం వేరు. మురళీతో ప్రేమ ఉన్నవారే ప్రేమను నిలుపుకునేవారు. మురళీతో ప్రేమ లేదు అంటే ప్రేమించేవారి జాబితాలో ఉంటారు కానీ నిలుపుకునేవారి జాబితాలో ఉండరు. మధువనంలో మురళీ మోగింది అని మధువనానికి మహిమ ఉంది మధువన భూమికే గొప్పతనం ఉంది. మంచిది.

Created by Universal Document Converter

నలువైపుల ఉన్న స్నేహి పిల్లలకు, లవ్లీ మరియు లవలీన పిల్లలకు, సదా బాబా యొక్క శ్రీమతానుసారంగా ప్రతి అడుగులో కోటానుకోట్లు జమచేసుకునే జ్ఞాన సాగరులు మరియు శక్తిశాలీ పిల్లలకు, సదా స్నేహి, స్వమానధారి మరియు సన్మానధారులకు, సదా బాబా యొక్క శ్రీమతాన్ని పాలన చేసే విజయీ పిల్లలకు, సదా బాబా యొక్క అడుగుపై ప్రతి అడుగు వేసే సహజయోగి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు ఈ రోజు వనంలో ఉన్న అడ్వాన్స్ పార్టీ పిల్లలు ఒక్కొక్కరు ఏమి చెప్పారంటే మా తరుపున కూడా అందరికీ, నలువైపులా ఉన్న పిల్లలకు ప్రియస్మృతులు ఇవ్వండి మరియు మేము వారికొరకు ఎదురుచూస్తున్నాం, త్వరత్వరగా తయారవ్వండి అనే సందేశాన్ని కూడా ఇవ్వండి అని అన్నారు. విశేషంగా మీ అందరి ప్రియ మమ్మా, దీది మరియు విశ్వకిషోర్ దాదా మరియు మిగిలిన వారందరూ కూడా మీ అందరికీ ప్రియస్మృతులు ఇచ్చారు మరియు ఇప్పుడు విజయీ అయ్యి దు:ఖం మరియు బాధను దూరం చేసి త్వరత్వరగా ముక్తిధామం యొక్క ద్వారాన్ని తెరిచేటందుకు బాబాతో పాటు సంసిద్ధులు కండి అని విశేషంగా మీమధుర మమ్మా చెప్పారు. మరియు ఎవరైతే సాకారంలో బ్రహ్మాబాబాను చూడలేదో వారందరికీ కూడా బ్రహ్మాబాబా చాలా మనస్ఫూర్వకంగా ప్రియస్మృతులను ఇస్తున్నారు. ప్రియస్మృతులు మరియు నమస్తే.

ప్రశ్నలు

1. ఈ సంవత్సరాన్ని ముక్తి సంవత్సరంగా జరుపుకోవాలంటే ఏమి చేయాలి?
2. కర్మణా సేవలో నెంబరు ఏ విధంగా పొందగలము?
3. వినాశనం ఎప్పుడు జరుగుతుంది?

## పరమాత్మ ప్రాప్తులతో సంపన్న ఆత్మ యొక్క గుర్తు – పవిత్ర స్థితి, ఉన్నత స్థితి మరియు ధనవంత స్థితి ...... 2-2-07

ఈరోజు విశ్వపరివర్తకుడైన బాప్‌దాదా తన యొక్క సహయోగి పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. ప్రతి ఒక పిల్లవాని మస్తకంలో మూడు విశేషమైన ప్రాప్తులను పరమాత్మ చూస్తున్నారు. 1.పవిత్రస్థితి, 2. ఉన్నత స్థితి, 3. ధనవంత స్థితి. ఈ జ్ఞానం యొక్క పునాదియే హోలీ అంటే పవిత్రంగా అవ్వటం. కనుక ప్రతి ఒక పిల్లవాడు పవిత్రమే, పవిత్రత అంటే కేవలం బ్రహ్మచర్యమే కాదు కానీ మనసులో, మాటలో, కర్మలో, సంబంధ సంపర్కంలో పవిత్రత ఉండాలి. పరమాత్మ పిల్లలు బ్రాహ్మణాత్మలైన మీరు ఆది, మధ్య, అంత్యం మూడు కాలాలలో పవిత్రంగా ఉంటున్నారు. మొట్టమొదట ఆత్మ పరంధామంలో ఉన్నప్పుడు కూడా పవిత్రంగా ఉండేది, మరలా ఆదిలో దేవతారూపంలో కూడా పవిత్ర ఆత్మగా ఉండేది. పవిత్రాత్మ యొక్క గుర్తు – ప్రవృతిలో (కుటుంబంలో) ఉంటూ సంపూర్ణ పవిత్రంగా ఉండాలి. మీ పవిత్రత యొక్క విశేషత స్వప్నంలో కూడా అపవిత్రత అనేది టచ్ అవ్వకూడదు. సత్యయుగంలో ఆత్మ కూడా పవిత్రంగా ఉంటుంది, శరీరం కూడా పవిత్రంగా ఉంటుంది. దేవాత్మరూపంలో ఆత్మ మరియు శరీరం రెండు పవిత్రంగా

Created by Universal Document Converter

నలువైపుల ఉన్న స్నేహి పిల్లలకు, లవ్లీ మరియు లవలీన పిల్లలకు, సదా బాబా యొక్క శ్రీమతానుసారంగా ప్రతి అడుగులో కోటానుకోట్లు జమచేసుకునే జ్ఞాన సాగరులు మరియు శక్తిశాలీ పిల్లలకు, సదా స్నేహి, స్వమానధారి మరియు సన్మానధారులకు, సదా బాబా యొక్క శ్రీమతాన్ని పాలన చేసే విజయీ పిల్లలకు, సదా బాబా యొక్క అడుగుపై ప్రతి అడుగు వేసే సహజయోగి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు ఈ రోజు వనంలో ఉన్న అడ్వాన్స్ పార్టీ పిల్లలు ఒక్కొక్కరు ఏమి చెప్పారంటే మా తరుపున కూడా అందరికీ, నలువైపులా ఉన్న పిల్లలకు ప్రియస్మృతులు ఇవ్వండి మరియు మేము వారికొరకు ఎదురుచూస్తున్నాం, త్వరత్వరగా తయారవ్వండి అనే సందేశాన్ని కూడా ఇవ్వండి అని అన్నారు. విశేషంగా మీ అందరి ప్రియ మమ్మా, దీదీ మరియు విశ్వకిషోర్ దాదా మరియు మిగిలిన వారందరూ కూడా మీ అందరికీ ప్రియస్మృతులు ఇచ్చారు మరియు ఇప్పుడు విజయీ అయ్యి దు:ఖం మరియు బాధను దూరం చేసి త్వరత్వరగా ముక్తిధామం యొక్క ద్వారాన్ని తెరిచేటందుకు బాబాతో పాటు సంసిద్ధులు కండి అని విశేషంగా మీమధుర మమ్మా చెప్పారు. మరియు ఎవరైతే సాకారంలో బ్రహ్మబాబాను చూడలేదో వారందరికీ కూడా బ్రహ్మబాబా చాలా మనస్పూర్వకంగా ప్రియస్మృతులను ఇస్తున్నారు. ప్రియస్మృతులు మరియు నమస్తే.

### ప్రశ్నలు

1. ఈ సంవత్సరాన్ని ముక్తి సంవత్సరంగా జరుపుకోవాలంటే ఏమి చేయాలి?
2. కర్మణా సేవలో నెంబరు ఏ విధంగా పొందగలము?
3. వినాశనం ఎప్పుడు జరుగుతుంది?

## పరమాత్మ ప్రాప్తులతో సంపన్న ఆత్మ యొక్క గుర్తు – పవిత్ర స్థితి, ఉన్నత స్థితి మరియు ధనవంత స్థితి ...... 2-2-07

ఈరోజు విశ్వపరివర్తకుడైన బాప్‌దాదా తన యొక్క సహయోగి పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. ప్రతి ఒక పిల్లవాని మస్తకంలో మూడు విశేషమైన ప్రాప్తులను పరమాత్మ చూస్తున్నారు. 1.పవిత్రస్థితి, 2. ఉన్నత స్థితి, 3. ధనవంత స్థితి. ఈ జ్ఞానం యొక్క పునాదియే హోలీ అంటే పవిత్రంగా అవ్వటం. కనుక ప్రతి ఒక పిల్లవాడు పవిత్రమే, పవిత్రత అంటే కేవలం బ్రహ్మచర్యమే కాదు కానీ మనసులో, మాటలో, కర్మలో, సంబంధ సంపర్కంలో పవిత్రత ఉండాలి. పరమాత్మ పిల్లలు బ్రాహ్మణాత్మలైన మీరు ఆది, మధ్య, అంత్యం మూడు కాలాలలో పవిత్రంగా ఉంటున్నారు. మొట్టమొదట ఆత్మ పరంధామంలో ఉన్నప్పుడు కూడా పవిత్రంగా ఉండేది, మరలా ఆదిలో దేవతారూపంలో కూడా పవిత్ర ఆత్మగా ఉండేది. పవిత్రాత్మ యొక్క గుర్తు – ప్రవృత్తిలో (కుటుంబంలో) ఉంటూ సంపూర్ణ పవిత్రంగా ఉండాలి. మీ పవిత్రత యొక్క విశేషత స్వప్నంలో కూడా అపవిత్రత అనేది టచ్ అవ్వకూడదు. సత్యయుగంలో ఆత్మ కూడా పవిత్రంగా ఉంటుంది, శరీరం కూడా పవిత్రంగా ఉంటుంది. దేవాత్మరూపంలో ఆత్మ మరియు శరీరం రెండు పవిత్రంగా

Created by Universal Document Converter

ఉంటాయి ఇదే శ్రేష్టపవిత్రత. ఎంత పవిత్రంగా అవుతారో అంత ఉన్నతంగా కూడా అవుతారు. అందరికంటే ఉన్నతోన్నతమైన బ్రాహ్మణాత్మలుగా మరియు ఉన్నతోన్నతమైన బాబాకి పిల్లలుగా అయ్యారు. అనాదిగా పరంధామంలో బాబాతో పాటు ఉన్నతంగా ఉంటారు, మధ్యలో కూడా పూజ్య ఆత్మలుగా అవుతున్నారు. ఎంత సుందరమైన మందిరాలు తయారుచేసారు మరియు ఎంత విధిపూర్వకంగా పూజ జరుగుతుంది! దేవతలైన మీకు విధిపూర్వకంగా మందిరాలలో పూజ జరుగుతుంది, ఇతరులకు కూడా మందిరాలు తయారుచేస్తారు కానీ మీ దేవతారూపానికే విధిపూర్వక పూజ జరుగుతుంది. పవిత్రాత్మలు, ఉన్నతమైన ఆత్మలు మరియు ధనవంతమైన ఆత్మలు. మీరు ప్రపంచంలో అందరికంటే ధనవంతులు అంటారు కానీ శ్రేష్టాత్మలైన మీరు మొత్తం కల్పం ధనవంతులు. ఎన్ని ఖజానాలకు యజమానులు! ఇలా మీ ఖజానాలు స్మృతి వస్తున్నాయా! ఈ అవినాశి ఖజానా ఒక జన్మలోనే పొందుతున్నారు ఇది అనేక జన్మలు ఉంటుంది. ఇక ఏ ఖజానా అనేక జన్మలు ఉండదు కానీ మీ ఖజానా ఆధ్యాత్మికమైనది. శక్తులఖజానా, జ్ఞానఖజానా, గుణాలఖజానా, శ్రేష్టసంకల్ప ఖజానా మరియు వర్తమాన సమయం యొక్క ఖజానా ఈ అన్ని ఖజానాలు జన్మజన్మలకి వస్తాయి. ఒక జన్మలో లభించిన ఖజానాలు వెంట వస్తాయి ఎందుకంటే సర్వఖజానాల దాత అయిన బాబా నుండి మీకు ఆ ఖజానాలు లభించాయి. మా ఖజానాలు అవినాశి అనే సంతోషం మీకు ఉందా? ఈ ఆధ్యాత్మిక ఖజానాలు పొందటం కోసమే సహజయోగిగా అయ్యారు. స్మృతిశక్తి ద్వారా ఖజానాలను జమ చేసుకుంటున్నారు. ఈ సమయంలో కూడా ఈ సర్వఖజానాల సంపన్నతతో నిశ్చింతగా ఉన్నారా! ఏదైనా చింత ఉందా? ఉందా చింత? ఎందుకంటే ఈ ఖజానాలు దొంగలు దొంగిలించలేరు, రాజులు తీసుకోలేరు, నీరు ముంచలేదు అందువలనే నిశ్చింతాచక్రవర్తులు. ఈ ఖజానాలు సదా స్మృతిలో ఉంటున్నాయి కదా! మరియు స్మృతి కూడా సహజమైనదే ఎందుకు? ఎందుకంటే సమజంగా స్మృతి ఉండేవి 1. సంబంధం మరియు 2.ప్రాప్తి. ఎంత ప్రియమైన సంబంధం ఉంటుందో అంత స్వతహాగా స్మృతి ఉంటుంది ఎందుకంటే సంబంధంలో స్నేహం ఉంటుంది మరియు ఎక్కడ స్నేహం ఉంటుందో స్నేహీలను స్మృతి చేయటం కష్టం కాదు కానీ మర్చిపోవటం కష్టం అవుతుంది. బాబాని సర్వసంబంధాల ఆధారంగా చేసుకున్నారు మరి అందరు మిమ్మల్ని మీరు సహజయోగిగా అనుభవం చేసుకుంటున్నారా? లేక కష్టయోగులా? సహజమేనా? అప్పుడప్పుడు సహజంగా, అప్పుడప్పుడు కష్టంగా అనిపిస్తుందా? ఎప్పుడైతే బాబాని సంబంధంతో మరియు స్నేహంతో స్మృతి చేస్తారో స్మృతి కష్టంగా అనిపించదు మరియు ప్రాప్తులను కూడా స్మృతి చేయండి. 1. సర్వప్రాప్తుల యొక్క దాత సర్వప్రాప్తులను ఇచ్చారు. కనుక మిమ్మల్ని మీరు సర్వఖజానాలతో సంపన్నంగా అనుభవం చేసుకుంటున్నారా?

ఖజానాలను జమచేసుకుని సహజవిధి కూడా బాప్‌దాదా వినిపించారు. అవినాశీ ఖజానాలను జమచేసుకునే విధి. బిందువు. ఎలా అయితే వినాశీ ఖజానాలలో కూడా బిందువు పెడుతూ వెళ్తే పెరుగుతుంది కదా! కనుక అవినాశీ ఖజానాలను కూడా పెంచుకునే విధి బిందువు పెట్టాలి. మూడు బిందువులు 1. నేను ఆత్మ బిందువు 2. బాబా కూడా బిందువు. 3 డ్రామాలో ఏది జరిగినా ఫుల్‌స్టాప్ అంటే బిందువు. బిందువు పెట్టడం వస్తుందా? అన్నింటికంటే ఎక్కువ సహజమైనది ఏమిటి? బిందువు పెట్టడం కదా. కనుక ఆత్మ బిందువు, బాబా కూడా బిందువు. ఈ స్మృతి ద్వారా స్వతహాగానే ఖజానాలు జమ అవుతాయి కదా. సెకండులో బిందువును

Created by Universal Document Converter

జ్ఞాపకం చేయడం ద్వారా ఎంత సంతోషంగా ఉంటుంది. ఈ సర్వఖజానాలు మీ బ్రాహ్మణ జీవితం యొక్క అధికారం. ఎందుకంటే పిల్లలుగా అవడం అంటే అధికారులుగా అవడం. మరియు విశేషంగా మూడు అధికారాలు లభించాయి. పరమాత్మను మీ తండ్రిగా చేసుకున్నారు. శిక్షకునిగా కూడా చేసుకున్నారు. సద్గురువుగా కూడా చేసుకున్నారు. ఈ మూడు సంబంధాల ద్వారా పాలన, చదువు ద్వారా సంపాదన, సద్గురువు ద్వారా వరదానం లభిస్తున్నాయి. ఎంత సహజంగా వరదానం లభిస్తుంది. ఎందుకంటే బాబా యొక్క వరదానం పొందడం అనేది పిల్లల యొక్క జన్మ సిద్ధ అధికారం.

బాప్‌దాదా ప్రతిపిల్లవాని యొక్క జమా ఖాతాను పరిశీలిస్తున్నారు. మీరందరూ కూడా మీ ప్రతి సమయం యొక్క జమా ఖాతాను పరిశీలించుకోండి. జమ అయిందా? లేక అవ్వలేదా? అనేదానికి విధి ఏ కర్మచేసినా ఆ కర్మలో స్వయం కూడా సంతుష్టంగా ఉండాలి. ఎవరితో కర్మచేశారో వారు కూడా సంతుష్టం అవ్వాలి. ఇద్దరిలో సంతుష్టత ఉంది అంటే. ఆ కర్మ యొక్క ఖాతా జమ అయినట్లుగా భావించండి. ఒకవేళ స్వయంలో లేక ఎవరితో సంబంధం ఉందో వారితో సంతుష్టత లేకపోతే అది జమ అవ్వదు. బాప్‌దాదా పిల్లలందరికీ సమయం యొక్క సూచన ఇస్తున్నారు. ఈ వర్తమాన సంగమయుగం యొక్క సమయం మొత్తం కల్పంలోనే శ్రేష్ఠాతి శ్రేష్ఠమైన సమయం ఎందుకంటే ఈ సంగమయుగమే శ్రేష్ఠ కర్మల యొక్క బీజం నాటుకునే సమయం. ప్రత్యక్ష ఫలం పొందే సమయం. ఈ సంగమయుగంలో ఒక్కొక్క సెకెను శ్రేష్ఠాతి శ్రేష్ఠమైనది. అందరూ ఒక సెకనులో అశరీరి స్థితిలో స్థితులవగలుగుతున్నారా? బాప్‌దాదా సహజవిధి వినిపించారు. నిరంతరం స్మృతి కోసం ఒక విధి తయారు చేసుకోండి. మొత్తం రోజంతటిలో రెండు మాటలు అందరూ మాట్లాడుతూ ఉంటారు. మరియు అనేక సార్లు మాట్లాడుతూ ఉంటారు. ఆ రెండు మాటలు నేను మరియు నాది. ఎప్పుడైతే నేను అనే మాట మాట్లాడతారో బాబా నేను ఆత్మను అనే పరిచయం ఇచ్చారు కదా! కనుక నేను అనే మాట వచ్చినప్పుడు నేను ఆత్మను అనేది జ్ఞాపకం చేసుకోండి. నేను అనేది ఒకటే ఆలోచించకండి. నేను ఆత్మను తరువాత నేను శ్రేష్ఠాత్మను పరమాత్మ పాలనలో ఉండే ఆత్మను ఇలా ఆలోచించండి. నాది అనే మాట వచ్చినప్పుడు నా వారు ఎవరు అనేది ఆలోచించండి. నా బాబా అంటే పరమాత్మ తండ్రి నావాడు. నేను నాది అనే మాట వచ్చినప్పుడు నేను ఆత్మను మరియు నా బాబా అనే మాటలను కలపండి.

ఎంత బాబాపై నాది అనేది వస్తుందో అంతసహజంగా బాబా స్మృతి ఉంటుంది. ఎందుకంటే నాది అనేది ఎప్పుడూ మర్చిపోరు. మొత్తం రోజంతటిలో నాది అనేది ఎక్కువ వస్తుంది. ఈ విధి ద్వారా సహజంగానే నిరంతర యోగిగా అవుతారు. బాప్‌దాదా ప్రతి ఒక్క పిల్లవాడిని స్వమానం అనే సీట్‌పై కూర్చుండబెట్టారు. స్వమానం యొక్క జాబితా జ్ఞాపకం తెచ్చుకుంటే ఎంత పెద్దదిగా ఉంటుంది. ఎందుకంటే స్వమానంలో స్థితులైతే దేహాభిమానం రాదు. ఉంటే దేహాభిమానం ఉంటుంది లేకపోతే స్వమానం ఉంటుంది. స్వమానం అంటే స్వ అంటే ఆత్మ యొక్క శ్రేష్ఠ స్మృతి యొక్క స్థానం. అందరూ మీ స్వమానంలో స్థితులై ఉన్నారా? ఎంత స్వమానంలో ఉంటారో అంతగా ఇతరులకు గౌరవం స్వతహాగానే ఇవ్వగలరు, స్వమానంలో స్థితులవడం ఎంత సహజం. అందరూ సంతోషంగా ఉంటున్నారా? ఎందుకంటే సంతోషంగా ఉండేవారు. ఇతరులను కూడా సంతోషంగా చేస్తారు. బాప్‌దాదా సదా చెప్తుంటారు రోజంతటిలో సంతోషం ఎప్పుడూ పోగొట్టుకోకండి. సంతోషం

Created by Universal Document Converter

ఎలాంటిదంటే సంతోషంతోనే ఆరోగ్యం, ధనం, సుఖం, అన్నీ వచ్చేస్తాయి. సంతోషం లేకపోతే జీవితం నీరసంగా అనిపిస్తుంది. సంతోషం వంటి ఖజానా మరేది లేదు అని అంటారు. ఎన్ని ఖజానాలున్నా కానీ సంతోషం లేకపోతే ఆ ఖజానాల నుంచి కూడా ఏమీ పొందలేరు. సంతోషం కొరకే చెప్తారు - సంతోషాన్ని మించిన ఆహారం లేదు అని. సంతోషమే ధనం, సంతోషమే ఆరోగ్యం పేరే సంతోషం అంటే సంతోషమే సంతోషం. సంతోషంలో మూడు విషయాలు ఉంటాయి. బాబా అవినాశీ సంతోషం యొక్క ఖజానా ఇచ్చారు. కనుక బాబా ఇచ్చిన ఖజానా పోగొట్టుకోకూడదు. సదా సంతోషంగా ఉంటున్నారా? బాప్‌దాదా హెూం వర్క్ ఇచ్చారు కనుక సంతోషంగా ఉండాలి మరియు సంతోషాన్ని పంచాలి ఎందుకంటే సంతోషం ఎలాంటిదంటే ఎంత పంచుతూ ఉంటారో అంత పెరుగుతుంది. అనుభవం చేసుకుని చూసారా? అనుభవం చేసుకున్నారు కదా? సంతోషం పెంచుతూ ఉంటే పంచేముందే మీ దగ్గర పెరుగుతుంది. సంతోషపరిచేవారు స్వయమే సంతోషంగా ఉంటారు. అందరూ హోమ్‌వర్క్ చేశారా? చేసారా? ఎవరు చేశారో వారు చేతులెత్తండి? సంతోషంగా ఉండాలి. కారణాలు చెప్పకూడదు నివారణలోకి మార్చుకోవాలి. సమాధాన స్వరూపంగా అవ్వాలి. ఈ హెూం వర్క్ ఎవరు చేశారో వారు చేతులెత్తండి? ఇది అయిపోయింది అని ఇప్పుడు ఇదైతే చెప్పరు కదా! బాప్‌దాదా దగ్గరకి కొంతమంది పిల్లలు మేము ఇంత శాతం ఓ కేగా ఉన్నాము. అని ఫలితం పంపించారు. లక్షణం పెట్టుకుంటే లక్షణాలు స్వతహాగానే వస్తాయి. మంచిది. ఇప్పుడేమి చేయాలి?

ఎవరైతే మొదటిసారి వచ్చారో వారు నిలుచోండి- మీ అందరి బ్రాహ్మణ జన్మ యొక్క శుభాకాంక్షలు. మంచిది మిఠాయి అయితే లభిస్తుంది కానీ బాప్‌దాదా దిల్‌కుష్(మనసుని సంతోషం చేసే మిఠాయి) మిఠాయి తినిపిస్తున్నారు. మొదటిసారి మధువనం వచ్చి ఈ దిల్‌కుష్ మిఠాయి జ్ఞాపకం ఉంచుకోవాలి. స్థూల మిఠాయి అయితే నోటిలో వేసుకోగానే అయిపోతుంది కానీ ఈ దిల్‌కుష్ మిఠాయి సదా వెంట ఉంటుంది. భలే మిమ్మల్ని బాప్‌దాదా మరియు మొత్తం పరివారం దేశ విదేశాలల్లోని మీ పరివారం అందరూ చూస్తున్నారు. అమెరికా వాళ్లు కూడా చూస్తున్నారు. ఆఫ్రికావారు కూడా చూస్తున్నారు. రష్యావారు కూడా చూస్తున్నారు. లండన్‌వారు కూడా చూస్తున్నారు. ఐదు ఖండాల వారు చూస్తున్నారు. వారు అక్కడ కూర్చునే మీకు జన్మదిన శుభాకాంక్షలు ఇస్తున్నారు. మంచిది. బాప్‌దాదా నేర్పించిన ఆత్మిక డ్రిల్ జ్ఞాపకం ఉందా. ఇప్పుడు బాప్‌దాదా ప్రతిఒక్క పిల్లవాడు కొత్తవాడైనా, పాతవాడైనా చిన్నవారైనా, పెద్దవారైనా, చిన్నవారు చాలా త్వరగా సమానంగా వుతారు. ఎప్పుడు ఒక్క సెకెండులో మనసును ఒక్కసెకెండులో ఏకాగ్రత చేయాలంటే అక్కడ ఏకాగ్రం అవ్వాలి. ఇప్పుడు ఒక్క సెకనులో మనస్సుకి యజమాని అయ్యి నేను మరియు నా బాబాయే ప్రపంచం ఇక వేరెవ్వరూ లేరు. ఈ ఏకాగ్రస్థితిలో స్థితులవండి.

**నలువైపులా ఉన్నటువంటి తీవ్రపురుషార్థి పిల్లలు, సదా ఉత్సాహ, ఉల్లాసాల రెక్కలతో ఎగిరే కళ యొక్క అనుభవం చేసుకునేఅనుభవీ మూర్తులకు సదా స్వమానం యొక్క సీట్‌పై సెట్ అయి ఉంటే పిల్లలకు, సదా దయా హృదయులుగా అయి విశ్వాత్మలకు మనసా శక్తిద్వారా సుఖము, శాంతి యొక్క బిందువు ఇచ్చే దయాలు, కృపాలు పిల్లలకు సదా బాబా యొక్క స్నేహంలో ఇమిడి ఉండే హృదయ సింహాసనాధికారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

ప్రశ్నలు

1. సర్వ ఖజానాలను జమ చేసుకునే విధి ఏమిటి?
2. జమా ఖాతాను పరిశీలించుకునే విధి ఏమిటి?
3. నేను నాది అనే మాటలను ఏ రూపంలో ఉపయోగించాలి?
4. సంతోషం ఎంత గొప్పది?

## సోమరితనం, నిర్లక్ష్యం మరియు సాకులు చెప్పే నిద్ర నుండి మేల్కొవటమే శివరాత్రి యొక్క సత్యమైన జాగరణ .... 15-2-2007

ఈరోజు బాప్‌దాదా విశేషంగా నలువైపుల ఉన్న అతి గారాభ, అతి ప్రియమైన మరియు పరమాత్మ ప్రేమకి పాత్రులైన పిల్లలను కలుసుకునే టందుకు మరియు విచిత్రుడైన తండ్రి పిల్లల యొక్క జన్మదినాన్ని జరుపుకునేటందుకు వచ్చారు. మీరందరు కూడా ఈరోజు విచిత్ర జన్మదినోత్సవానికి వచ్చారు కదా! ఇటువంటి జన్మదినం కల్పమంతటిలో ఎవరికీ ఉండదు. తండ్రి మరియు పిల్లలు ఒకే రోజున జన్మించటం అనేది ఎప్పుడూ విని కూడా ఉండరు. మీరందరు తండ్రి యొక్క జన్మదినోత్సవాన్ని జరుపుకునేటందుకు వచ్చారా లేక పిల్లల యొక్క జన్మదినోత్సవాన్ని కూడా జరుపుకునేటందుకు వచ్చారా? ఎందుకంటే కల్పమంతటిలో పరమాత్మ తండ్రి మరియు పిల్లల యొక్క ప్రేమ ఎంత అనంతమైనది అంటే జన్మ కూడా వెనువెంటనే తీసుకుంటారు. తండ్రి ఒక్కరే విశ్వపరివర్తనా కార్యాన్ని చేయరు, పిల్లలతో పాటు చేస్తారు. అలౌకికంగా ఇలా వెంట ఉండే ప్రేమ, తోడుగా అయ్యే ప్రేమ ఈ సంగమయుగంలోనే అనుభవం చేసుకుంటారు. తండ్రి మరియు పిల్లల ప్రేమ ఇంత లోతైనది. జన్మ కూడా కలిసే మరియు ఉన్నది కూడా ఎలా? ఒంటరిగా ఉన్నారా లేక కలిసే ఉన్నారా? మేము బాబాతో కంబైండ్‌గా ఉన్నాము అని ప్రతి ఒక్క బిడ్డ ఉత్సాహ ఉల్లాసాలతో చెప్తారు. కలిసే ఉంటున్నారు కదా? ఒంటరిగా ఉండటం లేదు కదా? కలిసి జన్మించారు మరియు కలిసి ఉంటున్నారు ఇక ముందు కూడా ఎలా ఉంటారు? ప్రతిజ్ఞ ఏమిటి? వెంట ఉన్నాము, వెంటే ఉంటాము మరియు మధుర ఇంటికి కూడా వెంటే కలిసి వెళ్తాం. ఇంత ప్రేమ ఇతర ఏ తండ్రి పిల్లలకి అయినా ఉంటుందా? ఏ బిడ్డ అయినా ఎక్కడ ఉన్నా, ఏవిధంగా ఉన్నా కానీ వెంటే ఉన్నారు మరియు వెంటే వెళ్తారు. ఇటువంటి విచిత్రమైన ప్రియాతిప్రియమైన జన్మదినోత్సవాన్ని జరుపుకునేటందుకు వచ్చారు. సన్ముఖంగా జరుపుకుంటున్నా లేక దేశ విదేశాలలో నలువైపుల ఉన్న వారందరు ఒకే సమయంలో వెనువెంట జరుపుకుంటున్నారు.

బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలందరు ఉత్సాహ ఉల్లాసాలతో, మనస్సుతో ఓహో బాబా ఓహో! ఓహో జన్మదినోత్సవం ఓహో!! అని ఎలా పాటలు పాడుకుంటున్నారో అని చూస్తున్నారు. స్విచ్ ఆన్ చేయగానే నలువైపుల ఉన్న ధ్వని, మనస్సు యొక్క ధ్వని, ఉత్సాహ ఉల్లాసాల యొక్క ధ్వని బాప్‌దాదా యొక్క చెవులకి వినిపిస్తూ ఉన్నాయి. బాప్‌దాదా పిల్లలందరి ఉత్సాహాన్ని చూసి పిల్లలకు కూడా తమ దివ్య జన్మ యొక్క కోటాను, కోటానుకోట్ల శుభాకాంక్షలు ఇస్తున్నారు.

Created by Universal Document Converter

## ప్రశ్నలు

1. సర్వ ఖజానాలను జమ చేసుకునే విధి ఏమిటి?
2. జమా ఖాతాను పరిశీలించుకునే విధి ఏమిటి?
3. నేను నాది అనే మాటలను ఏ రూపంలో ఉపయోగించాలి?
4. సంతోషం ఎంత గొప్పది?

## సోమరితనం, నిర్లక్ష్యం మరియు సాకులు చెప్పే నిద్ర నుండి మేల్కొవటమే శివరాత్రి యొక్క సత్యమైన జాగరణ .... 15-2-2007

ఈరోజు బాప్‌దాదా విశేషంగా నలువైపుల ఉన్న అతి గారాభ, అతి ప్రియమైన మరియు పరమాత్మ ప్రేమకి పాత్రులైన పిల్లలను కలుసుకునే టందుకు మరియు విచిత్రుడైన తండ్రి పిల్లల యొక్క జన్మదినాన్ని జరుపుకునేటందుకు వచ్చారు. మీరందరు కూడా ఈరోజు విచిత్ర జన్మదినోత్సవానికి వచ్చారు కదా! ఇటువంటి జన్మదినం కల్పమంతటిలో ఎవరికీ ఉండదు. తండ్రి మరియు పిల్లలు ఒకే రోజున జన్మించటం అనేది ఎప్పుడూ విని కూడా ఉండరు. మీరందరు తండ్రి యొక్క జన్మదినోత్సవాన్ని జరుపుకునేటందుకు వచ్చారా లేక పిల్లల యొక్క జన్మదినోత్సవాన్ని కూడా జరుపుకునేటందుకు వచ్చారా? ఎందుకంటే కల్పమంతటిలో పరమాత్మ తండ్రి మరియు పిల్లల యొక్క ప్రేమ ఎంత అనంతమైనది అంటే జన్మ కూడా వెనువెంటనే తీసుకుంటారు. తండ్రి ఒక్కరే విశ్వపరివర్తనా కార్యాన్ని చేయరు, పిల్లలతో పాటు చేస్తారు. అలౌకికంగా ఇలా వెంట ఉండే ప్రేమ, తోడుగా అయ్యే ప్రేమ ఈ సంగమయుగంలోనే అనుభవం చేసుకుంటారు. తండ్రి మరియు పిల్లల ప్రేమ ఇంత లోతైనది. జన్మ కూడా కలిసే మరియు ఉన్నది కూడా ఎలా? ఒంటరిగా ఉన్నారా లేక కలిసే ఉన్నారా? మేము బాబాతో కంబైండ్‌గా ఉన్నాము అని ప్రతి ఒక్క బిడ్డ ఉత్సాహ ఉల్లాసాలతో చెప్తారు. కలిసే ఉంటున్నారు కదా? ఒంటరిగా ఉండటం లేదు కదా? కలిసి జన్మించారు మరియు కలిసి ఉంటున్నారు ఇక ముందు కూడా ఎలా ఉంటారు? ప్రతిజ్ఞ ఏమిటి? వెంట ఉన్నాము, వెంటే ఉంటాము మరియు మధుర ఇంటికి కూడా వెంటే కలిసి వెళ్తాం. ఇంత ప్రేమ ఇతర ఏ తండ్రి పిల్లలకి అయినా ఉంటుందా? ఏ బిడ్డ అయినా ఎక్కడ ఉన్నా, ఏవిధంగా ఉన్నా కానీ వెంటే ఉన్నారు మరియు వెంటే వెళ్తారు. ఇటువంటి విచిత్రమైన ప్రియాతిప్రియమైన జన్మదిన్సోవాన్ని జరుపుకునేటందుకు వచ్చారు. సన్ముఖంగా జరుపుకుంటున్నా లేక దేశ విదేశాలలో నలువైపుల ఉన్న వారందరు ఒకే సమయంలో వెనువెంట జరుపుకుంటున్నారు.

బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలందరు ఉత్సాహ ఉల్లాసాలతో, మనస్సుతో ఓహో బాబా ఓహో! ఓహో జన్మదిన్సోవం ఓహో!! అని ఎలా పాటలు పాడుకుంటున్నారో అని చూస్తున్నారు. స్విచ్ ఆన్ చేయగానే నలువైపుల ఉన్న ధ్వని, మనస్సు యొక్క ధ్వని, ఉత్సాహ ఉల్లాసాల యొక్క ధ్వని బాప్‌దాదా యొక్క చెవులకి వినిపిస్తూ ఉన్నాయి. బాప్‌దాదా పిల్లలందరి ఉత్సాహాన్ని చూసి పిల్లలకు కూడా తమ దివ్య జన్మ యొక్క కోటాను, కోటానుకోట్ల శుభాకాంక్షలు ఇస్తున్నారు.

Created by Universal Document Converter

వాస్తవానికి ఉత్సవం అంటేనే ఉత్సాహ ఉల్లాసాలతో ఉండటం. కనుక మీరందరు ఉత్సాహంతో ఈ ఉత్సావాన్ని జరుపుకుంటు న్నారు. భక్తులు పేరు కూడా శివరాత్రి అని పెట్టారు. ఈరోజు బాప్‌దాదా భక్తాత్మలకి కూడా శుభాకాంక్షలు ఇస్తున్నారు. మీరు ఈ విచిత్ర జన్మదినోత్స వాన్ని జ్ఞానం మరియు ప్రేమ రూపంలో జరుపుకుంటారు, భక్తాత్మలు భావన మరియు శ్రద్ధ రూపంలో జరుపుకోవటంలో మిమ్మల్నే మంచిగా కాఫీ చేసారు. అలా అనుసరించటంలో మంచి పాత్ర అభినయించారు అని బాప్‌దాదా ఆ పిల్లలకి కూడా శుభాకాంక్షలు ఇస్తున్నారు. చూడండి! ప్రతీ విషయాన్ని కాపీ చేశారు. కాపీ చేయడానికి కూడా తెలివి కావాలి కదా! ముఖ్యంగా ఈరోజు భక్తులు వ్రతం పెట్టుకుంటారు, ఆహారపానీయాల విషయంలో వ్రతం పెట్టుకుంటారు, వృత్తిని శ్రేష్టంగా చేసుకునేటందుకు భావనలో వ్రతం పెట్టుకుంటారు. వారు ప్రతి సంవత్సరం వ్రతం చేయవలసి ఉంటుంది, కానీ మీరు ఏ వ్రతం తీసుకున్నారు? ఒకేసారి వ్రతం తీసుకున్నారు, ఇక సంవత్సర సంవత్సరం తీసుకోవలసిన పనిలేదు. పవిత్రత యొక్క వ్రతాన్ని ఒకేసారి తీసుకున్నారు. అందరు పవిత్రత యొక్క వ్రతాన్ని తీసుకున్నారు, పక్కాగా తీసుకున్నారా? పక్కాగా తీసుకున్నాం అనేవారు చేతులెత్తండి. పక్కాయేనా? కొంచెం కూడా పచ్చిగా లేరు కదా? పక్కాయేనా? మంచిది. వ్రతం తీసుకున్నారు మంచిది, దానికి శుభాకాంక్షలు మరొక ప్రశ్న ఏమిటంటే అపవిత్రతకి ముఖ్య సహయోగులు అయిదుగురు, మరి అయిదింటి యొక్క వ్రతం తీసుకున్నారా? లేక రెండింటి యొక్క లేదా మూడింటి వ్రతం తీసుకున్నారా? ఎందుకంటే అంశమాత్రంగా అయినా అపవిత్రత ఉండే వారిని సంపూర్ణ పవిత్ర ఆత్మ అని అంటారా? బ్రాహ్మణాత్మలైన మీకు పవిత్రత అనేది మీ జన్మ యొక్క ఆస్తి, వ్యక్తిత్వం మరియు రీవి. కనుక పరిశీలించుకోండి – ముఖ్య పవిత్రత పై ధ్యాస ఉంది కానీ మిగిలిన సహయోగుల విషయంలో తేలికగా వదిలివేయలేదు కదా? పెద్దవాటిని సరి చేసుకుని చిన్న వాటిపై ప్రేమ ఉంచుకున్నారా? మిగిలిన నాల్గింటి గురించి బాబా మీకు అవకాశం ఇచ్చారా? పవిత్రత అంటే కేవలం బ్రహ్మచర్యమే కాదు, బ్రహ్మాచారిగా కూడా అవ్వాలి. పవిత్రత యొక్క వ్రతాన్ని పాలన చేశారు. కానీ ఆత్మిక సంభాషణలో కొంతమంది పిల్లలు చెప్తున్నారు – చాలా మధురాతి మధుర విషయాలు చెప్తున్నారు. ఆత్మిక సంభాషణ అందరు చేస్తున్నారు కదా? బాబా ముఖ్యమైన విషయం అయితే బాగానే ఉంది కానీ చిన్న చిన్నవి అప్పుడప్పుడు మనస్సులో వస్తున్నాయి అంటున్నారు. వాచాలోకి రావటం లేదు, మనస్సులోకి వస్తున్నాయి, మనస్సుని అయితే ఎవరూ చూడరు కదా! చిన్న చిన్న పిల్లలతో ప్రేమ ఉంటుంది కదా అలాగే ఈ నాల్గింటితో ప్రేమ ఉంటుంది అంటున్నారు. క్రోధం వచ్చేస్తుంది లేదా మోహం వచ్చేస్తుంది, కావాలనుకోవటం లేదు కానీ వచ్చేస్తున్నాయి. కానీ బాప్‌దాదా అంటున్నారు – ఎవరైనా కానీ మీరు తలుపు తెరిస్తేనే కదా రాగలిగేది అదేవిధంగా బలహీనత యొక్క తలుపు తెరుస్తున్నారు. బలహీనత యొక్క ద్వారాన్ని తెరవటం అంటే వాటిని ఆహ్వానించటం. మరి ద్వారాన్ని ఎందుకు తెరుస్తున్నారు? ఈరోజు తండ్రి యొక్కమరియు మీ యొక్క జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్నారు కానీ జన్మిస్తూనే వ్రతం గురించి ప్రతిజ్ఞ చేశారు. మొట్టమొదటి వరదానం బాప్‌దాదా ఏమి ఇచ్చారో జ్ఞాపకం ఉందా? జన్మదినోత్సవం యొక్క వరదానం జ్ఞాపకం ఉందా? ఏ వరదానం ఇచ్చారు? పవిత్ర భవ! యోగి భవ! వరదానం అందరికీ జ్ఞాపకం ఉంది కదా? గుర్తు ఉందా, మర్చిపోలేదు కదా? పవిత్ర భవ అనే వరదానం కేవలం ఒక్కదాని గురించి కాదు, అయిదింటి గురించి ఇచ్చారు. కనుక ఈరోజు బాప్‌దాదా ఏమి

Created by Universal Document Converter

కోరుకుంటున్నారు? జన్మదినోత్సవాన్ని జరుపుకునేటందుకు వచ్చారు తండ్రి యొక్క జన్మదినోత్సవం కూడా జరుపుకునేటందుకు వచ్చారు కదా! శివరాత్రి జరుపుకునేటందుకు వచ్చారు మరి అయితే జన్మదినోత్సవ కానుక ఏదైనా తీసుకువచ్చారా లేక ఖాళీ చేతులతో వచ్చారా? స్థాపన యొక్క 70 సం॥లు సమాప్తి అవుతున్నాయి, గుర్తు ఉంది కదా! మీరు తర్వాత వచ్చినా కానీ స్థాపన యొక్క 70 సం॥లు పూర్తి అయినవి. మీరు ఇప్పుడే వచ్చినా కానీ స్థాపన యొక్క కర్తవ్యంలో మీరందరు సహయోగులు కదా? సహయోగులే కదా! ఈరోజే మొదటిసారిగా వచ్చినా కానీ, మొదటిసారిగా వచ్చిన వారందరు చేతులెత్తండి? మొదటిసారిగా మధువనానికి వచ్చిన వారు చేతులెత్తండి. బాగా పైకి ఎత్తండి. మంచిది, మీరందరు వచ్చి ఒక సంవత్సరం అయినా లేక రెండు సంవత్సరాలు అయినా కానీ మిమ్మల్ని మీరు ఏమని పిలిపించుకుంటున్నారు? బ్రహ్మాకుమారి లేదా బ్రహ్మాకుమారులు అనేనా లేక పురుషార్థి కుమారీ కుమారులు అనా? ఏమని పిలిపించు కుంటున్నారు? ఏవరైనా కానీ పురుషార్థి కుమారులుగా పిలిపించు కుంటున్నారా? బ్రహ్మాకుమార్ అని సంతకం పెడతారు కదా! అందరు బి.కె. (బ్రహ్మాకుమార్) అని వ్రాస్తారా లేక పి.కె. (పురుషార్థి కుమార్) అని వ్రాస్తారా? ప్రతిజ్ఞ ఏమిటి? వెంటే ఉంటాము, వెంటే వెళ్తాము, కంబైండ్‌గా ఉంటాము అని. మరి అయితే కంబైండ్‌గా ఉండాలంటే సమానత కావాలి కదా!

ఈనాటి 70 సం॥ల ఉత్సవం జరుపుకుంటున్నారు. అవకాశం వచ్చిన ప్రతీ జోన్‌వారు 70 సం॥ల ఉత్సవాన్ని జరుపుకుంటున్నారు. బాప్‌దాదా చూశారు. సన్మాన సమారోహాలు జరుపుకుంటున్నారు. అందరు జరుపు కుంటున్నారు కదా? చిన్న చిన్న బహుమతులు ఇచ్చుకుంటారు. కానీ ఈరోజు జన్మదినోత్సవం ఒకటి మరియు 70 సం॥ల సమాప్తి అవ్వటం మరొకటి. మరి జరుపుకునేటందుకు వచ్చారు కదా! పక్కాయేనా? మరి ఏమి ఇస్తారు? ట్రే ఇస్తారా, శాలువా ఇస్తారా? ఏమి బహుమతి ఇస్తారు? వెండి గ్లాసు ఇస్తారా? తన ఆశాదీపాలైన పిల్లల పట్ల బాప్‌దాదా యొక్క ఈనాటి శుభ ఆశ ఏమిటంటే, చెప్పమంటారా? మొదటి వరుసలోని వారు చెప్పండి, చెప్పమంటారా? చెప్పటం మరియు వినటం అంటే ఏమిటి? చెవితో వినాలి మరియు మనస్సులో నింపుకోవాలి, సరేనా? విని వదిలేయరు కదా! మనస్సులో నింపుకుంటారు కదా! ఈనాటి ఆశ ఏమిటో చెప్పమంటారా, మొదటి వరుసలోని వారు చెప్పండి, చేతులూపండి! టీచర్స్ చేతులూపండి! జెండా ఊపుతున్నారు, మంచిది. డబల్ విదేశీయులూ! చెప్పమంటారా? మీరు కట్టుబడి ఉండవలసి ఉంటుంది. అప్పుడే చెప్పమని చెప్పండి, మామూలుగా చెప్పమని అనడం కాదు. ఈ 70 సంవత్సరాలు బాప్‌దాదా సోమరితనం, నిర్లక్ష్యం మరియు సాకులు చెప్పే ఆటను చూశారు. పోనీ 70సం॥లు కాకపోతే 50,40,30,20 సం॥లు అనుకోండి. కానీ ఇంత సమయం పిల్లల యొక్క ఈ మూడింటి ఆట బాగా చూశారు బాప్‌దాదా.

**1.** ఈరోజు భక్తులు జాగరణ చేస్తారు, నిద్రపోరు. మరి పిల్లలైన మీరు ఏ జాగరణ చేస్తారు? ఘడియ ఘడియకి ఏ నిద్రలో నిద్రపోతున్నారు? సోమరితనం, నిర్లక్ష్యం మరియు సాకులు చెప్పే నిద్రలో విశ్రాంతిగా నిద్రపోతున్నారు. కనుక బాప్‌దాదా ఈ మూడు విషయాల యొక్క జాగరణ చెప్తున్నారు. ఎప్పుడైనా క్రోధం వచ్చింది, అభిమానం వచ్చింది, లోభం వస్తుంది అంటే కారణం ఏమి చెప్తారు? బాప్‌దాదాకి ట్రేడ్‌మార్క్ ఒకటి కనిపిస్తుంది. ఏ విషయం జరిగినా ఏమంటారు? ఇది అయితే ఇలా జరుగుతూనే ఉంటుంది, ఇది ఇలా అవుతూనే ఉంటుంది,

Created by Universal Document Converter

ఇదేమైన కొత్తవిషయమా! అంటారు. ఇది ఏమిటి? సోమరితనం కాదా? వారు ఇలా చేశారు, కనుక ఇలా అయ్యింది అని క్రోధం గురించి ఎక్కువ మంది అంటారు నేను తప్పుచేశాను అని అనరు. ఇలా అయ్యింది అందువలనే అలా అయ్యింది అంటారు. ఇతరులపై దోషం పెట్టడం చాలా సహజం. వీరు చేయకపోతే ఇలా జరగదు అంటారు. అంతే కానీ బాబా యొక్క శ్రీమతానుసారంగా క్రోధాన్ని సమాప్తి చేసుకోలేరా? క్రోధం యొక్క సంతానం ఆవేశం. ఆవేశం కూడా రకరకాలుగా ఉంటుంది. మరి ఈ రోజు నాలిగింటి గురించి వ్రతం తీసుకుంటారా? మొదటి విషయం గురించి మెజారిటీ ధృఢ సంకల్పం చేశారు, అదేవిధంగా నాలిగింటి గురించి చేయగలరా? వీరు ఇలా చేశారు కనుకనే నేడు ఇలా చేయవలసి వచ్చింది అని సాకులు చెప్పకండి. బాబా మాటిమాటికి చెప్తుంటే అది జ్ఞాపకం ఉండదు, వారు చేసింది మాత్రం జ్ఞాపకం వచ్చేస్తుంది, ఇది సాకులు చెప్పే ఆట కాదా? కనుక ఈరోజు బాప్‌దాదా ఈ మూడు విషయాలను బహుమతిగా ఇవ్వమని చెప్తున్నారు. అప్పుడు నాలుగు వికారాల నుంచి కూడా ముక్తులవుతారు. సంస్కారాలను అయితే ఎదుర్కోవలసి ఉంటుంది. అది ఒక పరీక్ష. ఒక జన్మ యొక్క చదువు ద్వారా కల్పమంతటి ప్రాప్తి. అర్థకల్పం రాజ్యభాగ్యం అర్థకల్పం పూజ్యులుగా అవుతారు. ఒక్క జన్మలోనే కల్పమంతటి ప్రాప్తి, ఆ జన్మ కూడా చిన్నది. జన్మ అంతా కూడా కాదు, జన్మలో కొంచెం సమయం ద్వారా కల్పమంతటికి ప్రాప్తి. మరి ధైర్యం ఉందా? తప్పక ధైర్యం పెట్టుకుంటాం అనేవారు చెతులెత్తండి.పురుషార్థం చేస్తాం, ధ్యాస పెట్టుకుంటాం ...ఇలా చేస్తాము, చూస్తాము ము, ము అనకండి. మీరు చిన్నపిల్లలు కాదు. 70సం॥లు పూర్తికావస్తున్నాయి. మూడు, నాలుగు నెలల పిల్లలు ము, మూ అంటుంటారు. మీరు బాబాకి సహయోగులు, విశ్వకళ్యాణకారులు, 70॥సం॥లు పూర్తి అవుతున్నాయి. బాప్‌దాదా చేతులు ఎత్తమని చెప్పడం లేదు, ఎందుకంటే బాప్‌దాదా చూశారు. చేతులు ఎ త్తికూడా అప్పుడప్పుడు సోమరిగా అయిపోతున్నారు. ఏమైపోయినా కానీ పర్వతం లాంటి పరీక్ష వచ్చినా కానీ పర్వతాన్ని కూడా దూదిగా చేసుకుంటాం అనే ధృఢసంకల్పం చేసేవారు ఎవరు? ఎందుకంటే సంకల్పం చాలా బాగా చేస్తున్నారు. దాని గురించి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. కానీ ఏమిటంటే 70 సం॥లు తేలికగా వదిలేశాను. కానీ ప్రస్తుతం సమయంపై ఎటువంటి నమ్మకం లేదు. జ్ఞానం ఆధారంగా పురుషార్థం యొక్క ప్రతీ విషయంలో చాలా కాలం యొక్క లెక్క ఉండాలి. ఇప్పుడిప్పుడే చేసేస్తాం అనకండి, చాలా సమయం యొక్క లెక్క ఉండాలి. ఎందుకంటే ప్రతి ఒక్కరు ఏ ప్రాప్తిని కోరుకుంటారు? రాముడు, సీతగా ఎవరైనా అవుతారా? ఇప్పుడు చేతుల ఎత్తండి. రాముడు, సీతగా అవ్వాలనుకునేవారు చేతులెత్తండి! రాజ్యం లభిస్తుంది. ఎవరో చేతులు ఎత్తుతున్నారు. సీతారాములుగా అవుతారా, లక్ష్మి నారాయణులుగా అవ్వరా? చేతులు ఎత్తుతున్నారా? చూడండి, మీరు చూడండి, ఎత్తుతున్నారా? విదేశీయులు చేతులెత్తారా? డబల్ విదేశీయులలో ఎవరైనా ఎత్తుతున్నారా? ప్రాప్తి అయితే చాలా కాలం కావాలనుకుంటున్నారు. లక్ష్మీనారాయణులుగా అవ్వటం అంటే చాలాకాలం యొక్క రాజ్యభాగ్యం పొందటం. చాలాకాలం యొక్క ప్రాప్తి కావలసినప్పుడు ప్రతి విషయం చాలాకాలం కావాలి కదా! 63 జన్మల చాలాకాలం యొక్క సంస్కారం అయితే ఇది మా భావం లేదా భావన కాదు, 63 జన్మల సంస్కారం అని అంటారు కదా! చాలాకాలం యొక్క లెక్క అయ్యింది కదా! అందువలన బాప్‌దాదా కూడా కోరుకునేది ఏమిటంటే సంకల్పంలో ధృడత లోపంగా ఉంది. అయిపోతుంది .... నడుస్తున్నాం, నడవనివ్వండి,

Created by Universal Document Converter

ఎవరు తయారయ్యారు అంటున్నారు. మరొక మంచి విషయం కూడా అంటున్నారు, ఆ విషయాలను బాప్‌దాదా నోట్ చేసుకున్నారు. తమలో ధైర్యం లేక మహారథీలే అలా చేస్తున్నారు, ఇక మేం చేస్తే ఏమయ్యింది? అంటున్నారు. కానీ బాప్‌దాదా మిమ్మల్ని అడుగుతున్నారు - ఏ సమయంలో మహారథులు పొరపాటు చేశారో ఆ సమయంలోవారు మహారథీయా? మహారథీ అనే పేరుని ఎందుకు పాడుచేస్తారు? ఆ సమయంలో వారు మహారథీ కానే కాదు. మహారథీలే అలా చేస్తున్నారు అని స్వయాన్ని బలహీనం చేసుకోవటం అంటే మిమ్మల్ని మీరు మోసం చేసుకోవటం. ఇతరులను చూడటం సహజం కానీ స్వయాన్ని చూసుకునే టందుకు కొంచెం ధైర్యం కావాలి.

ఈరోజు బాప్‌దాదా లెక్క చూడడానికి వచ్చారు. కానీ లెక్కలఖాతా పుస్తకాన్ని సమాప్తి చేసే బహుమతి తీసుకునేటందుకు వచ్చారు. బలహీనత మరియు సాకులు చెప్పే ఖాతా పుస్తకం చాలా పెద్దది, దానిని సమాప్తి చేయాలి. మేము చేసి చూపిస్తాం, చేయాల్సిందే, వంగవలసిందే, మారవలసిందే అని పరివర్తనా మహోత్సవాన్ని జరుపుకోవలసిందే అని సంకల్పం చేసేవారు చేతులెత్తండి. ధృడంగానా లేక తప్పించుకోవడానికా? తప్పించుకోవడానికి చేసే సంకల్పం కూడా ఉంటుంది మరియు ధృడ సంకల్పం కూడా ఉంటుంది. అయితే మీరందరు ధృడంగా చేశారా? ధృడంగా ఎత్తారా? మధువనం వారు చేయి పెద్దగా ఎత్తండి. కొద్దిగా కాదు. ఇక్కడ మధువనం వారు కూర్చుంటారు. చాలా సమీపంగా కూర్చునే అవకాశం వారికి ఉంది. మధువనం వారు ఎదురుగానే కూర్చున్నారు. మొదటి సీట్స్ మధువనం వారికి లభిస్తాయి, బాప్‌దాదాకి సంతోషం. ముందు కూర్చున్నారు కనుక ముందే ఉండాలి. ఈరోజు బహుమతి పెద్దది అయిపోయింది కదా! బాప్‌దాదాకి కూడా సంతోషంగా ఉంది, ఎందుకంటే మీరు ఒకొక్కరు ఒకరు కాదు, మీ ఒకరి వెనుక మీ రాజధానిలో మీ ఉన్నత కుటుంబం, మీ ఉన్నత ప్రజలు, ద్వాపరయుగం నుండి వచ్చే మీ భక్తులు, సతో, రజో, తమో మూడు రకాలైన భక్తులు ఇలా మీ వెనుక చాలా పెద్ద వరుస ఉంది. మీరు ఏది చేస్తారో మీ వెనుక వారు అదే చేస్తారు. మీరు సాకులు చెప్తుంటే మీ భక్తులు కూడా చాలా సాకులు చెప్తారు. ఇప్పుడు మీ బ్రాహ్మణ పరివారంలో కూడా మిమ్మల్ని చూసి వ్యతిరేక విషయాలను అనుసరించటంలో తెలివైనవారిగా ఉంటారు కదా! కనుక ఇప్పుడు ధృడ సంకల్పం చేయండి - సంస్కారాల ఘర్షణ ఉన్నా, స్వభావాలలో అభిప్రాయబేధం ఉన్నా, బలహీనత ఉన్నా కానీ అంటే ఎవరైనా ఎవరిపై అయినా అసత్య విషయం చెప్తే చాలా కోపం వస్తుంది మాకు అని కొందరు పిల్లలు అంటున్నారు. కానీ మీరు సత్యమైన తండ్రితో పరిశీలన చేయించారు, సత్యమైన బాబా మీ తోడుగా ఉన్నారు కనుక మొత్తం ప్రపంచం అంతా ఒకవైపు ఉన్నారు, మీ వైపు ఒకే బాబా ఉన్నారు అయినా కానీ మీకు విజయం నిశ్చితం అయి ఉంది. ఎవరూ మిమ్మల్ని కదపలేరు. ఎందుకంటే బాబా మీ తోడుగా ఉన్నారు. అసత్యం అని అంటున్నారు. అసత్యాన్ని అసత్యం చేయండి, పెంచుతారు ఎందుకు? ఈరోజు బాబాకి సాకులు చెప్పటం ఇష్టమనిపించటం లేదు. ఇది ఇలా అయ్యింది, అలా అయ్యింది, అది అయ్యింది, ఇది అయ్యింది .... ఈ పాటలు సమాప్తి అవ్వాలి. మంచిగా అయ్యింది, మంచిగా అవుతుంది, మంచిగా ఉంటారు, అందరినీ మంచిగా చేస్తారు. మంచిది, మంచిది, మంచిది అనే పాట పాడండి. ఇష్టమేనా? సరేనా? సాకులన్నింటినీ సమాప్తి చేస్తారా? చేస్తారా? రెండు చేతులు ఎత్తండి! మంచిది, మంచిది, బాగా ఊపండి. చూసేవారు కూడా చేతులూపుతున్నారు, మంచిది. ఎక్కడ నుండి చూస్తున్నా కానీ

Created by Universal Document Converter

చేతులూపండి. మంచిది, దించేయండి. ఇప్పుడు మీ పరివర్తన యొక్క చప్పట్లు కొట్టండి. మంచిది. ఈరోజు, ఈ సమయం, ఈ సంఘటన యొక్క చిత్రాన్ని మీ ఎదురుగా ఉంచుకోండి. ఎప్పుడైనా బలహీనత వచ్చినా కానీ రానివ్వకండి. ద్వారాన్ని మూసేయండి. ద్వారం ఏమిటో తెలుసు కదా! మూసేయండి. రెండు తాళాలు వేసి గట్టిగా మూసేయండి. ఈరోజుల్లో ఒక తాళం పనిచేయదు. ఒకటి స్మృతి అనే తాళం, మరొకటి మనస్సుని సేవలో బిజీగా ఉంటే తాళం సర్వశక్తివంతమైన ఈ రెండు తాళాలను వేసేయండి. గాడ్రేజ్ తాళం కాదు, గాడ్లీ (ఈశ్వరీయ) తాళం వేసేయండి. జాగరణ మరియు వ్రతాన్ని పక్కాగా చేయాలి.

బాప్‌దాదాకి అయితే ప్రతి బిడ్డపై అతిప్రేమ ఉంటుంది. చివరి నెంబరు అయినా కానీ బాప్‌దాదా ఆ బిడ్డపై కూడా అతి ప్రేమ ఉంటుంది. ఎందుకు? ఇటువంటి పిల్లలు ఏ తండ్రి అయినా దొరుకుతారా? బాప్‌దాదా ఒక్కరికే బ్రాహ్మణ పిల్లలు లభిస్తారు. మహాత్ములైనా మహామండలేశ్వరులైనా, ధర్మపిత అయినా ఎవరికి అయినా ఇటువంటి పిల్లలు ఉన్నారా? ప్రతి బిడ్డ నా బాబా అంటారు. చరిత్రలో అటువంటి తండ్రి ఎవరైనా ఉన్నారా? అందువలన బాప్‌దాదాకి ప్రతి బిడ్డ యొక్క గొప్పతనం తెలుసు. ఓహో బాబా ఓహో! అని పిల్లలు పాటలు పాడుకుంటారు, మీకంటే 100 రెట్లు ఎక్కువగా ఓహో పిల్లలూ ఓహో అని బాబా పాడుకుంటారు. సరేనా! ఓహో ఓహో!! కదా. మధువనం వారు ఓహోహో పిల్లలు కదా. వెనుక ఉన్న వారు కూడా ఓహో ఓహో పిల్లలే కదా! మంచిది.

ఇప్పుడు ప్రతి ఒక్కరు ఒక్క నిమిషం ధృడ సంకల్ప స్వరూపంలో కూర్చోండి. సోమరితనం, నిర్లక్ష్యం, సాకులు చెప్పటాన్ని ప్రతి సమయం ధృడ సంకల్పం ద్వారా సమాప్తి చేసుకుని చాలాకాలం యొక్క లెక్కను జమ చేసుకోవాలి. ఏమైనా కానీ ఏదీ చూడకూడదు బాబా యొక్క హృదయ సింహాసనాధికారిగా అవ్వవలసిందే మరియు విశ్వ సింహాసనాదికారిగా అవ్వవలసిందే. ఈ ధృడ సంకల్పం స్వరూపంలో అందరు కూర్చోండి. మంచిది.

**నలువైపుల ఉన్న సదా ఉత్సాహ ఉల్లాసాల యొక్క అనుభవంలో ఉండేవారికి, సదా సఫలతకి తాళంచెవి అయిన ధృడతను కార్యంలో ఉపయోగించే వారికి, సదా బాబాని తోడుగా మరియు ప్రతి కార్యంలో తోడుగా ఉంచుకొనే వారికి, సదా ఒకేపేరుని ప్రసిద్ధం చేసేవారికి మరియు ఏకానమిగా ఉండే వారికి, ఏకాగ్రత స్వరూపంలో సదా ముమ్ముందుకి ఎగురుతూ ఉండేవారికి, బాప్‌దాదా యొక్క అతి ప్రియ, గారాభ విశేష పిల్లలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## బాప్‌దాదా డైమండ్‌హాల్ యొక్క వేదికపై స్వ హస్తాలతో శివజెండా ఎగురవేశారు మరియు సర్వులకి శుభాకాంక్షలు తెలిపారు

అందరు చాలా ప్రేమతో తండ్రి యొక్క జన్మదినోత్సవాన్ని మరియు తమ జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు. దానికి కోటానుకోట్ల, కోటానుకోట్ల, కోటానుకోట్ల శుభాకాంక్షలు మరియు స్వాగతం. చిహ్నరూపంగా ఈ జెండాను ఎగురవేశారు మరియు పూలవర్షం కురిసింది అదేవిధంగా ప్రతి ఆత్మ మనస్సులో బాబా స్మృతి అనే జెండాను ఎగురవేయండి. మీ మనస్సు అయితే ఎగురవేయబడే ఉంది కానీ ఇప్పుడు సర్వుల మనస్సులో బాబా యొక్క అనగా స్మృతి జెండాను ఎగురవేయండి అప్పుడు విశ్వమంతా నందనవనం అయిపోతుంది. [illegible]

Created by Universal Document Converter

అయిపో తుంది.చేయాల్సిందే మరియు జరగవలసిందే, జరగవలసే ఉంది కానీ కేవలం నిమిత్తం అవ్వాలి అంతే ఈ సంకల్పాన్ని హృదయంలో పెట్టుకోండి. మంచిది.

ప్రశ్నలు

1. ఏ మూడు విషయాల యొక్క జాగరణ చేయాలి?
2. అందరు ఏ ధృడ సంకల్పం చేయాలి?
3. బలహీనత అనే ద్వారానికి ఏ తాళం వేయాలి?

## పరమాత్మని సాంగత్యంలో జ్ఞానం అనే పరిమళపొడిని, గుణాలు మరియు శక్తుల యొక్క రంగుని రంగరించుకోవటమే సత్యమైన హోలీ జరుపుకోవటం .... 3-3-2007

ఈరోజు బాప్‌దాదా తన అదృష్టవంత మరియు పవిత్ర పిల్లలతో హోలీ జరుపుకునేటందుకు వచ్చారు. ప్రజలు ఏ ఉత్సవాన్ని అయినా కేవలం జరుపుకుంటారు అంతే కానీ పిల్లలైన మీరు కేవలం జరుపుకోవటమే కాదు, జరుపుకోవటం అంటే తయారవ్వటం. మీరు హోలీ అనగా పవిత్రాత్మలుగా అయిపోయారు. హోలీ ఆత్మలు అనగా మహాన్ పవిత్రాత్మలు. ప్రజలు శరీరాన్ని స్థూల రంగుతో రంగరించుకుంటారు కానీ ఆత్మలైన మీరు ఆత్మని ఏ రంగుతో రంగరించుకున్నారు? అన్నింటికంటే మంచి రంగు ఏది? అవినాశి రంగు ఏది? పరమాత్మని సాంగత్యం యొక్క రంగుని ఆత్మకి అంటించుకున్నారు, దీని ద్వారా ఆత్మ పవిత్రత యొక్క రంగులో రంగరించబడింది అని మీకు తెలుసు. పరమాత్మని ఈ సాంగత్యం ఎంత గొప్పది మరియు ఎంత సహజమైనది. పరమాత్మని సాంగత్యం యొక్క గొప్పతనం ఇప్పుడు అంతిమంలో కూడా సత్సంగం యొక్క గొప్పతనంగా ఉంది. సత్సాంగత్యం అంటేనే పరమాత్మని సాంగత్యం, ఇది అన్నింటికంటే సహజమైనది. ఇలా ఉన్నతోన్నత సాంగత్యంలో ఉండటం కష్టమా ఏమిటి? ఈ సాంగత్యంలో ఉండటం వలన పరమాత్మ ఎలా అయితే ఉన్నతోన్నతమైనవారో అదేవిధంగా పిల్లలైన మీరు కూడా ఉన్నతోన్నత పవిత్ర మహానాత్మలు, పూజ్యాత్మలుగా అయ్యారు. ఈ అవినాశి సాంగత్యం యొక్క రంగు ప్రియమనిపిస్తుంది కదా! పరమాత్మని సాంగత్యం అనే విషయాన్ని వదిలేయండి కానీ పరమాత్మని స్మృతి చేసేటందుకే ప్రజలు ఎంతగా శ్రమిస్తున్నారు! కానీ ఆత్మలైన మీరు బాబాని తెలుసుకున్నారు, నా బాబా అని మనస్సుతో అన్నారు, నా పిల్లలూ అని బాబా అన్నారు అంటే రంగు అంటినట్లే. బాబా ఏ రంగుని అంటించారు? జ్ఞానమనే పరిమళ పొడిని, గుణాలు, శక్తులు అనే రంగుని అంటించారు ఈ రంగు ద్వారా మీరు దేవత అయిపోయారు కానీ కలియుగం అంతిమం వరకు కూడా మీ పవిత్ర చిత్రాలు దేవాత్మల రూపంలో పూజింపబడుతున్నాయి. పవిత్రాత్మలుగా చాలా మంది అవుతారు, మహానాత్మలుగా కూడా చాలా మంది అవుతారు, ధర్మాత్మలుగా కూడా చాలామంది అవుతారు కానీ మీ పవిత్రత దేవాత్మల రూపంలో ఆత్మ కూడా పవిత్రం మరియు ఆత్మతో పాటు శరీరం కూడా పవిత్రం అవుతుంది. ఇంత శ్రేష్ఠ పవిత్రత

Created by Universal Document Converter

అయిపో తుంది.చేయాల్సిందే మరియు జరగవలసిందే, జరగవలసే ఉంది కానీ కేవలం నిమిత్తం అవ్వాలి అంతే ఈ సంకల్పాన్ని హృదయంలో పెట్టుకోండి. మంచిది.

ప్రశ్నలు

1. ఏ మూడు విషయాల యొక్క జాగరణ చేయాలి?
2. అందరు ఏ ధృడ సంకల్పం చేయాలి?
3. బలహీనత అనే ద్వారానికి ఏ తాళం వేయాలి?

## పరమాత్మని సాంగత్యంలో జ్ఞానం అనే పరిమళపొడిని, గుణాలు మరియు శక్తుల యొక్క రంగుని రంగరించుకోవటమే సత్యమైన హోలీ జరుపుకోవటం .... 3-3-2007

ఈరోజు బాప్‌దాదా తన అదృష్టవంత మరియు పవిత్ర పిల్లలతో హోలీ జరుపుకునేటందుకు వచ్చారు. ప్రజలు ఏ ఉత్సవాన్ని అయినా కేవలం జరుపుకుంటారు అంతే కానీ పిల్లలైన మీరు కేవలం జరుపుకోవటమే కాదు, జరుపుకోవటం అంటే తయారవ్వటం. మీరు హోలీ అనగా పవిత్రాత్మలుగా అయిపోయారు. హోలీ ఆత్మలు అనగా మహాన్ పవిత్రాత్మలు. ప్రజలు శరీరాన్ని స్థూల రంగుతో రంగరించుకుంటారు కానీ ఆత్మలైన మీరు ఆత్మని ఏ రంగుతో రంగరించుకున్నారు? అన్నింటికంటే మంచి రంగు ఏది? అవినాశి రంగు ఏది? పరమాత్మని సాంగత్యం యొక్క రంగుని ఆత్మకి అంటించుకున్నారు, దీని ద్వారా ఆత్మ పవిత్రత యొక్క రంగులో రంగరించబడింది అని మీకు తెలుసు. పరమాత్మని ఈ సాంగత్యం ఎంత గొప్పది మరియు ఎంత సహజమైనది. పరమాత్మని సాంగత్యం యొక్క గొప్పతనం ఇప్పుడు అంతిమంలో కూడా సత్సంగం యొక్క గొప్పతనంగా ఉంది. సత్సాంగత్యం అంటేనే పరమాత్మని సాంగత్యం, ఇది అన్నింటికంటే సహజమైనది. ఇలా ఉన్నతోన్నత సాంగత్యంలో ఉండటం కష్టమా ఏమిటి? ఈ సాంగత్యంలో ఉండటం వలన పరమాత్మ ఎలా అయితే ఉన్నతోన్నతమైనవారో అదేవిధంగా పిల్లలైన మీరు కూడా ఉన్నతోన్నత పవిత్ర మహానాత్మలు, పూజ్యాత్మలుగా అయ్యారు. ఈ అవినాశి సాంగత్యం యొక్క రంగు ప్రియమనిపిస్తుంది కదా! పరమాత్మని సాంగత్యం అనే విషయాన్ని వదిలేయండి కానీ పరమాత్మని స్మృతి చేసేటందుకే ప్రజలు ఎంతగా శ్రమిస్తున్నారు! కానీ ఆత్మలైన మీరు బాబాని తెలుసుకున్నారు, నా బాబా అని మనస్సుతో అన్నారు, నా పిల్లలూ అని బాబా అన్నారు అంటే రంగు అంటినట్లే. బాబా ఏ రంగుని అంటించారు? జ్ఞానమనే పరిమళ పొడిని, గుణాలు, శక్తులు అనే రంగుని అంటించారు ఈ రంగు ద్వారా మీరు దేవత అయిపోయారు కానీ కలియుగం అంతిమం వరకు కూడా మీ పవిత్ర చిత్రాలు దేవాత్మల రూపంలో పూజింపబడుతున్నాయి. పవిత్రాత్మలుగా చాలా మంది అవుతారు, మహానాత్మలుగా కూడా చాలా మంది అవుతారు, ధర్మాత్మలుగా కూడా చాలామంది అవుతారు కానీ మీ పవిత్రత దేవాత్మల రూపంలో ఆత్మ కూడా పవిత్రం మరియు ఆత్మతో పాటు శరీరం కూడా పవిత్రం అవుతుంది. ఇంత శ్రేష్ఠ పవిత్రత

Created by Universal Document Converter

తయారైంది ఎలా? కేవలం సాంగత్యం యొక్క రంగు ద్వారా. పరమాత్మ ఎక్కడ ఉంటారు? అని పిల్లలైన మిమ్మల్ని ఎవరైనా అడిగితే ఏమి చెప్తారు? పరంధామంలో ఉండటం అనేది సరే కానీ ఇప్పుడు ఈ సంగమయుగంలో పరమాత్మ మీతో పాటు ఎక్కడ ఉంటారు? మీరు ఏమి సమాధానం చెప్తారు? పవిత్రాత్మలైన మా హృదయ సింహాసనం అంటే పరమాత్మకి ఇష్టం అని ఉప్పొంగుతూ చెప్తారు కదా! అవును కదా? మీ హృదయంలో బాబా ఉంటారు, మరియు బాబా హృదయంలో మీరు ఉంటారు. ఉంటున్నారా? ఉంటున్నాం అనేవారు చేతులెత్తండి. ఉంటున్నారా? మంచిది, చాలా మంచిది. నా హృదయం తప్ప పరమాత్మకి ఇంకేదీ నచ్చదు అని పొంగిపోతూ చెప్తారు కదా ఎందుకంటే కంబైండ్‌గా ఉంటున్నారు కదా! ఉంటున్నారు కదా కంబైండ్‌గా! కొంతమంది పిల్లలు కంబైండ్‌గా ఉన్నాం అని చెప్తూ కూడా బాబా సహచర్యం యొక్క లాభాన్ని పొందటంలేదు. బాబాని మీ సహచరిగా చేసేసుకున్నారు కానీ సహచర్యాన్ని ప్రతి సమయం అనుభవం చేసుకోవటంలో తేడా వచ్చేస్తుంది. ఈ విషయంలో నెంబరువారీగా లాభాన్ని తీసుకోవటం బాప్‌దాదా చూశారు. కారణం ఏమిటో మీ అందరికీ బాగా తెలుసు కదా?

బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు– మనస్సులో రావణుని యొక్క పాత ఆస్తి, పాత సంస్కారాల రూపంలో ఉండిపోతే తేడా వస్తుంది. రావణుని వస్తువులు పరాయివి అయిపోయినవి కదా! పరాయి వస్తువులను ఎప్పుడూ తమ వద ఉంచుకోరు. తొలగించేస్తారు. కానీ పిల్లలు బాబాతో ఆత్మిక సంభాషణ చేస్తూ ఏమంటున్నారంటే బాబా నేను ఏమి చేయను? నా సంస్కారమే అంత అంటున్నారు. నా సంస్కారం అని దేనినైతే అంటున్నారో అది మీ సంస్కారమా? ఇది నా పాత సంస్కారం లేదా నా స్వభావము అనటం సరైనదేనా? సరైనదేనా? సరైనదే అని భావించేవారు చేతులెత్తండి. ఎవరూ ఎత్తటం లేదు. మరి అయితే అలా ఎందుకు అంటున్నారు? పొరపాటుగా అనేస్తున్నారా? మరజీవగా అయిపోయారు కదా, ఇప్పుడు మీ ఇంటి పేరు ఏమిటి? పాత జన్మ యొక్క ఇంటి పేరా మీది? లేక బి.కె. అనే ఇంటిపేరా? ఏమని వ్రాస్తారు? బి.కె.అని వ్రాస్తారా లేక ఫలానా, ఫలానా ..... అని వ్రాస్తారా? మరజీవగా అయిపోయినప్పుడు పాత సంస్కారాలు మీ సంస్కారాలు ఎలా అవుతాయి? ఈ పాత సంస్కారాలు పరాయివి. మీవి కాదు కదా! హోలీలో కాలుస్తారు కదా! హోలీలో కాలుస్తారు మరియు రంగు అంటిస్తారు కూడా, మరి మీరు వేటిని కాలుస్తారు? నా సంస్కారం అనే మాటని బ్రాహ్మణ జీవితం యొక్క నిఘంటువు (డిక్షనరీ) నుండి తీసేయాలి. జీవితం కూడా ఒక నిఘంటువు కదా! పాత సంస్కారాలను నా సంస్కారం అనటం అనేది సంకల్పం అనే విషయాన్ని వదిలేయండి కనీసం కలలో కూడా రాకూడదు, కలలో కూడా ఆవిధంగా ఆలోచించకూడదు. బాబా సంస్కారాలే మీ సంస్కారాలు. బాబా సమానంగా అవ్వటమే మా లక్ష్యం అని అందరూ చెప్తారు కదా! మరి అయితే అందరు ఈ ధృఢ సంకల్పంతో స్వయంతో ప్రతిజ్ఞ చేశారా? పొరపాటున కూడా నాది అనకూడదు. నాది, నాది అని అంటూంటారు కదా! అప్పుడు పాత సంస్కారాలు లాభం పొందుతున్నాయి. నాది అంటే అవి మీ వద్ద కూర్చుండిపోతున్నాయి, బయటికి తొలగటం లేదు.

బాప్‌దాదా పిల్లలందరినీ ఏ రూపంలో చూడాలనుకుంటున్నారు? మీకు తెలుసు మరియు అంగీకరిస్తున్నారు కూడా. బాప్‌దాదా ప్రతీ బిడ్డని భ్రుకటి సింహాసనాధికారిగా, స్వరాజ్యాధికారి రాజా పిల్లలుగా చూడాలను కుంటున్నారు. ఆధీన పిల్లలుగా కాదు, రాజా పిల్లలుగా, కంట్రోలింగ్

Created by Universal Document Converter

పవర్ మరియు రూలింగ్ పవర్ కలిగి ఉన్న వారిగా, మాస్టర్ సర్వశక్తివాన్ స్వరూపంలో చూస్తున్నారు. మీరు మీ యొక్క ఏ రూపాన్ని చూస్తున్నారు? అదే రూపంలో కదా! రాజ్యాధికారులే కదా, ఆధీనులు కాదు కదా! ఆధీన ఆత్మలను మీరందరు అధికారిగా చేసేవారు కదా! ఆత్మలపై దయాహృదయులై వారిని ఆధీనుల నుండి అధికారిగా చేసేవారు కదా! మీరందరు హోలీ జరుపుకునేటందుకు వచ్చారు కదా!

1. అందరు స్నేహమనే విమానం ద్వారా చేరుకున్నారు, బాప్‌దాదాకి సంతోషంగా ఉంది. అందరి వద్ద విమానం ఉంది కదా! ఉందా విమానం? మనస్సు అనే విమానాన్ని బాప్‌దాదా పిల్లలందరికీ జన్మతోనే బహుమతిని ఇచ్చారు. మరి అందరి దగ్గర మనస్సు అనే విమానం ఉందా? చేతులు ఎత్తుతున్నారు, మంచిది. విమానం బాగుందా? పెట్రోలు బాగా ఉందా? రెక్కలు బాగా ఉన్నాయా? బాగానే స్టార్ట్ అవుతుంది కదా! పరిశీలించుకుంటున్నారా? మూడులోకాల్లోకి సెకనులో వెళ్ళిపోగలరు అటువంటి విమానం. ధైర్యం మరియు త్సాహ ఉల్లాసాలు అనే రెండు రెక్కలు బాగుంటే ఒక్క సెకనులో స్టార్ట్ అవుతుంది. స్టార్ట్ చేసేటందుకు తాళంచెవి ఏది? “నా బాబా” అనే మాట. నా బాబా అనగానే మనస్సు ఎక్కడికి వెళ్ళాలంటే అక్కడకి వెళ్ళిపోతుంది. కానీ రెండు రెక్కలు బావుండాలి. ధైర్యాన్ని ఎప్పుడూ వదలకూడదు. ఎందుకు? బాప్‌దాదా యొక్క ప్రతిజ్ఞ లేదా వరదానం ఏమిటి? ధైర్యంతో ఒక్క అడుగు మీది, వేయి అడుగుల సహాయం బాబాది. ఎటువంటి కఠిన సంస్కారం అయినా కానీ ధైర్యాన్ని ఎప్పుడూ వదలకండి, ఎందువలన? సర్వశక్తివంతుడైన బాబా మీ సహాయకారి మరియు కంబైండ్‌గా ఉన్నారు, సదా హాజరై ఉన్నారు. అవ్వాల్సిందే, బాబా నా వాడు, నేను బాబా వాడిని ఇలా ధైర్యంగా సర్వశక్తివంతునితో కంబైండ్‌గా ఉంటూ బాబాకి అధికారాన్ని ఇచ్చేసి ధైర్యాన్ని మర్చిపోకండి అప్పుడు ఏమవుతుంది? ఎలా చేయను అని ఏదైతే సంకల్పం ఉత్పన్నం అవుతుందో ఆ ఎలా అనే మాట ఇలా అనేవిధంగా అయిపోతుంది. ఎలా చేయను? ఏం చేయను అనకండి. ఇలా జరగవలసే ఉంది అనుకోండి. అనుకుంటున్నాము, చేస్తూనే ఉన్నాము, అవ్వాలి, బాబా అయితే సహాయం చేస్తారు .... అంటున్నారు. జరగవలసిందే అనుకోవాలి, నిశ్చయబుద్ధి పిల్లలకు సహాయం అందించేటందుకు బాబా బంధింపబడి ఉన్నారు. కానీ పిల్లలు రూపాన్ని కొంచెం మార్చేస్తున్నారు. బాబాకి హక్కునిచ్చేస్తున్నారు కానీ రూపాన్ని మార్చేస్తున్నారు. బాబా నువ్వు అయితే సహాయం చేస్తావు కదా, నువ్వు బంధింపబడి ఉన్నావు కదా .... ఇలా కదా! కదా! అంటున్నారు. నిశ్చయబుద్ధి గల వారికి విజయం లభించటం నిశ్చితమైపోయింది, ఎందుకంటే బాప్‌దాదా ప్రతి బిడ్డకు జన్మతోనే విజయీ తిలకాన్ని మస్తకంపై పెట్టారు. ధృడతను మీ తీవ్ర పురుషార్థానికి తాళంచెవిగా ఉపయోగించుకోండి. ప్లాన్స్ అయితే చాలా బాగా తయారు చేస్తున్నారు. పిల్లల ఆత్మిక సంభాషణ బాబా వినే సమయంలో పిల్లలు చాలా ధైర్యంతో కూడిన ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. ప్లాన్స్ కూడా చాలా శక్తిశాలిగా తయారు చేస్తున్నారు. కానీ ప్లాన్‌ని ప్రత్యక్ష కర్మలోకి తీసుకువచ్చే సమయంలో స్వచ్ఛమైన బుద్ధితో చేయటం లేదు. కొంచెం చేయటం అయితే చేస్తున్నాం, అవ్వాలి కానీ .... ఇలా స్వయంలో నిశ్చయ సంకల్పాలు కాకుండా వ్యర్థ సంకల్పాలను కలిపేస్తున్నారు.

ఇప్పుడు సమయానుసారంగా స్వచ్ఛమైన బుద్ధితో సంకల్పాన్ని సాకార రూపంలోకి తీసుకురండి. కొంచెం అయినా బలహీన సంకల్పాలను రానివ్వకండి. ఇప్పుడు ఈ ఒక్కసారి

Created by Universal Document Converter

చేయుటం లేదు, అనేక సార్లు చేసినది ఇప్పుడు పునరావృత్తం చేస్తున్నాం అనే స్మృతి ఉంచుకోండి. కల్పకల్పం ఎన్నిసార్లు విజయీ అయ్యారో గుర్తు తెచ్చుకోండి. విజయం అనేది అనేక కల్పాలుగా మీ జన్మ సిద్ధఅధికారం. ఈ అధికారంతో నిశ్చయబుద్ధియై ధృడత అనే తాళంచెవిని ఉపయోగించండి. విజయం అనేది బ్రాహ్మణ ఆత్మలైన మీ దగ్గరకి తప్ప మరెక్కడికి వెళ్తుంది? బ్రాహ్మణులైన మీకు విజయం జన్మసిద్ధ అధికారం మరియు కంఠహారంగా. ఉంది కదా నషా? ఉందా నషా? జరుగుతుందో, లేదో అనకండి, జరగవలసే ఉంది. ఇంత నిశ్చయబుద్ధియే ప్రతి కార్యం చేయండి. విజయం నిశ్చితం. ఇటువంటి నిశ్చయబుద్ధి మీరు. బాప్‌దాదా అంటారా? లేదా? అనుకోకండి. ఒకప్పుడు ఆవిధంగా ఉండేవారు, ఇప్పుడు ఉంటున్నారు మరియు ఇక ముందు కూడా ఉంటారు. ఈవిధమైన పవిత్రాత్మలు కదా! బాప్‌దాదా అయితే జ్ఞానమనే పరిమళపొడితో హోలీ ఆడారు, ఇప్పుడు ఏమి ఆడుకుందాం?

ఇది చేసేస్తాం, అది చేసేస్తాం, ఇలా అయిపోతుంది ..... ఇలా ఎక్కువమంది ఉత్సాహ ఉల్లాసాలతో అనటం బాప్‌దాదా చూశారు. బాప్‌దాదా కూడా చాలా సంతోషిస్తున్నారు. కానీ ఈ ఉత్సాహ ఉల్లాసాలు సదా ప్రత్యక్షంగా ఉండాలి. అప్పుడప్పుడు మాయమైయిపోతున్నాయి, అప్పుడప్పుడు ప్రత్యక్షం అవుతున్నాయి. మాయం కాకూడదు, ప్రత్యక్షంగానే ఉండాలి ఎందుకంటే మీ కొరకు సంగమయుగం అంతా ఉత్సవమే. ప్రజలు ఎక్కువ సమయం ఒత్తిడిలో ఉంటారు కనుక అప్పుడప్పుడు ఉత్సవాలు జరుపుకుంటారు. ఉత్సాహంలో నాట్యం చేస్తే, పాడితే, తింటే మార్పు వస్తుంది అనుకుంటారు. కానీ మీరైతే ప్రతి సెకను నాట్యం చేస్తుంటారు, పాడుతుంటారు. మీరు సదా సంతోషంతో మనస్సులో నాట్యం చేస్తూ ఉంటారు కదా? లేదా? సంతోషంలో నాట్యం చేయటం వచ్చా? వచ్చినవారు చేతులెత్తండి! నాట్యం చేయటం వచ్చు, మంచిది. వస్తే శుభాకాంక్షలు. మరి అయితే సదా నాట్యం చేస్తున్నారా లేక అప్పుడప్పుడు చేస్తున్నారా?

బాప్‌దాదా ఈ సంవత్సరానికి హోమ్‌వర్క్ ఇచ్చారు. రెండు మాటలు ఎప్పుడూ ఆలోచించకూడదు. 1. అప్పుడప్పుడు (సమ్‌టైమ్) 2. ఏదొకటి (సమ్‌థింగ్). ఈ వర్క్ చేశారా? లేక ఇప్పుడు కూడా అప్పుడప్పుడు అంటారా? ఈ రెండు సమాప్తి అయిపోవాలి. 2. సంతోషంలో నాట్యం చేయటంలో అలసట ఉండదు. పడుకుని ఉన్నా, పని చేస్తున్నా, నడుస్తున్నా, కూర్చున్నా సంతోషం యొక్క నాట్యం చేయవచ్చు. బాబా ద్వారా లభించిన ప్రాప్తుల యొక్క పాటలను కూడా పాడుకోవచ్చు. పాడటం కూడా వచ్చు కదా, ఈ పాట అయితే అందరికీ వస్తుంది. నోటితో పాడే పాట అయితే కొందరికి వస్తుంది, కొందరికి రాదు కానీ బాబా ద్వారా లభించిన ప్రాప్తుల మరియు బాబా గుణాల పాట అయితే అందరికీ వచ్చు కదా! కనుక ప్రతీ రోజూ ఉత్సవమే. ప్రతి ఘడియ ఉత్సవమే. సదా నాట్యం చేయటం మరియు పాడటం అంతే, ఇంకే పని ఇవ్వలేదు, ఈ రెండు పనులే. మజాగా ఉండండి. భారాన్ని ఎందుకు పెట్టుకుంటారు? మజా చేయండి, నాట్యం చేయండి మరియు పాడండి అంతే. మంచిది. హోలీ జరుపుకున్నారు కదా! ఇప్పుడు రంగుల హోలీ కూడా జరుపుకుంటారా? మంచిది, భక్తులు మిమ్మల్నే కాపీ చేశారు కదా! మీరు భగవంతునితో హోలీ ఆడుకుంటున్నారు, భక్తులు కూడా ఎవరొక దేవతతో ఆడుకుంటూ ఉంటారు. మంచిది, ఈరోజు చాలామంది పిల్లల ఇ మెయిల్స్ వచ్చాయి, ఉత్తరాలు కూడా వచ్చాయి, ఫోన్‌కాల్స్ కూడా వచ్చాయి, ఉన్న సాధనాలతో శుభాకాంక్షలు పంపారు. మీరు సంకల్పం చేయగానే బాబాకి చేరిపోతుంది.

Created by Universal Document Converter

కానీ నలువైపుల ఉన్న పిల్లలు విశేషంగా స్మృతి చేస్తున్నారు మరియు చేశారు. బాప్‌దాదా కూడా ప్రతి బిడ్డకి పదమాపద ఆశీర్వాదాలు మరియు పదమాపద మనస్ఫూర్వక ప్రియస్మృతులను ప్రతి ఒక్కరి పేరు సహితంగా, విశేషత సహితంగా బదులు ఇస్తున్నారు. సందేశీ వెళ్ళినప్పుడు అందరు తమ తమ వైపుల నుండి స్మృతి ఇస్తారు. స్మృతి ఇవ్వని వారు కూడా బాప్‌దాదా దగ్గరకి చేరుకున్నారు. పరమాత్మ ప్రేమ యొక్క విశేషతయే ఇది. ఈ ఒక్క రోజు ఎంత ప్రియమైనది! గ్రామంలో ఉన్నా, పెద్ద పట్టణాలలో ఉన్నా, గ్రామంలో ఉండేవారికి స్మృతిని పంపే సాధనాలు లేనప్పటికీ వారి స్మృతి బాబా దగ్గరకి చేరుకుంటుంది ఎందుకంటే బాబా దగ్గర అయితే ఆత్మిక సాధనాలు చాలా ఉన్నాయి కదా!

మంచిది, అందరూ కూడా దాదీకి చాలా చాలా స్మృతిని ఇచ్చారు. దాదీ త్వరత్వరగా మధువనానికి చేరుకోవాలి అని అందరి సంకల్పం ఒకటే. బాప్‌దాదా కూడా అదే కోరుకుంటున్నారు. దాదీ మాట్లాడటం లేదు కానీ సంకల్పం ద్వారా మధువనం, బ్రాహ్మణులు, బేహద్ సేవా భాధ్యత అన్నింటి స్మృతి ఉంటుంది. ప్రేమతో మీరందరు చాలా స్మృతి చేస్తున్నారు. బాప్‌దాదా చూశారు, బాప్‌దాదాతో అయితే అందరికీ ప్రేమ ఉంది కానీ దాదీతో కూడా తక్కువగా లేదు. ప్రేమ పూర్వక స్మృతి దాదీని చేరుకుంటుంది. కానీ ఇప్పుడు శక్తిశాలి స్మృతి చేయాలి. శక్తిశాలి మందు ఇస్తారు కదా, మందుల్లో కూడా వాటి పవర్‌లో తేడాలు ఉంటాయి కదా! అదేవిధంగా మీరందరు స్నేహమనే మందుని అయితే పంపారు కానీ ఇప్పుడు అందరు కలిసి శక్తిశాలిగా ఆరోగ్యభవ! అనే ధృడ సంకల్ప కిరణాలను ఎలా పంపాలి అంటే ఆ కిరణాలు తమ పనిని మొదలుపెట్టాలి. కొంచెం సమయం పడుతుంది కానీ బ్రాహ్మణులైన మీ అందరి మనస్ఫూర్వక సహయోగ కిరణాలు తమ పని చేసి చూపిస్తాయి. అక్కడి గది యొక్క వాయుమండలం కూడా మనస్సు యొక్క శక్తిశాలి తరంగాలతో నిండాలి ఏమైంది, ఏమి జరుగుతూ ఉంది అని ఆలోచించకండి. అవుతూ ఉంది, అవ్వవలసిందే అనుకోండి. ఇలా ఉత్సాహ ఉల్లాసాలతో సర్వ బ్రాహ్మణాత్మలు, ఏ సేవాధారి అయినా కానీ వాయుమండలం శక్తిశాలిగా ఉండాలి. మీ అందరి మనస్ఫూర్వక ప్రేమ యొక్క తరంగాలు బాప్‌దాదా దగ్గరకి కూడా చేరుకుంటున్నాయి. సేవకి నిమిత్తమైన సేవాధారులందరు నిశ్చయబుద్ధియై శక్తిశాలి కిరణాల ద్వారా ఆత్మిక శక్తిని సదా ఇస్తూ ఉండాలి, సదా అవే తరంగాలు ఉండాలి. సేవని మనస్సుతో చేస్తున్నారు, భావన చాలా బావుంది కానీ ఇప్పుడు శక్తిశాలి సంకల్పాల ఆశీర్వాదాలను ఇవ్వండి. ఏ వ్యర్థ సంకల్పాన్ని మనస్సులోకి రానివ్వకూడదు. ఏమి జరుగుతుందో అనుకోకూడదు, మంచిగా జరగవలసిందే అనుకోవాలి. మంచిది.

**నలువైపుల ఉన్న అదృష్టవంత మరియు పవిత్ర పిల్లలకు, సదా ధృడ సంకల్పం అనే తాళంచెవిని ఉపయోగించే ధైర్యవంతులైన పిల్లలకు, తమ యొక్క మనస్సుని భిన్న భిన్న రకాల సేవలలో బిజీగా చేసే పిల్లలకు, అడుగులో పదమాలు (కోటానుకోట్లు) జమ చేసుకునే పిల్లలకు, సదా ప్రతి రోజు ఉత్సాహంలో ఉండేవారికి, ప్రతి రోజుని ఉత్సవంగా జరుపుకునేవారికి, సదా అదృష్టవంతు లైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

ప్రశ్నలు

1. ధైర్యాన్ని ఎప్పుడూ వదలకూడదు ఎందువలన?
2. మనం చేయవలసిన నృత్యగానాలు ఏవి?

Created by Universal Document Converter

# శ్రేష్ఠ వృత్తి ద్వారా శక్తిశాలి తరంగాలు మరియు వాయుమండలాన్ని తయారుచేసే తీవ్ర పురుషార్థం చేయండి, ఆశీర్వాదాలు ఇవ్వండి మరియు ఆశీర్వాదాలు తీసుకోండి ... 17-3-2007

ఈరోజు ప్రేమ మరియు శక్తిసాగరుడు అయిన బాప్‌దాదా తన యొక్క స్నేహి, ప్రియమైన మరియు గారాభ పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. పిల్లలందరు కూడా దూరదూరాల నుండి స్నేహం యొక్క ఆకర్షణతో కలయిక జరుపుకునేటందుకు చేరుకున్నారు. సమ్ముఖంలో కూర్చున్నా లేదా దేశ విదేశాలలో ఉన్నా కానీ స్నేహ మిలనాన్ని జరుపుకుంటున్నారు. ఇలా నలువైపుల ఉన్న సర్వ స్నేహి, సహయోగి పిల్లలను చూసి బాబా హర్షిస్తున్నారు. ఇప్పుడు త్వరత్వరగా బాబాని ప్రత్యక్షం చేయాలి అనే సంకల్పం ఎక్కువ మంది పిల్లల మనస్సులో ఉన్నట్లుగా బాబా చూశారు. పిల్లలందరి ఉత్సాహం చాలా బావుంది, కానీ బాబాని ఎప్పుడు ప్రత్యక్షం చేయగలరు అంటే మొదట స్వయం బాబా సమానంగా సంపన్నంగా, సంపూర్ణంగా ప్రత్యక్షం చేసుకున్నప్పుడు అని బాబా చెప్తున్నారు. కానీ ప్రత్యక్షత ఎప్పుడు జరుగుతుంది అని పిల్లలే బాబాని అడుగుతున్నారు. మరలా బాబా పిల్లలని అడుగుతున్నారు - మీరు ఎప్పుడు స్వయాన్ని బాబా సమానంగా ప్రత్యక్షం చేసుకుంటారు? అని. మీరు సంపన్నంగా తయారయ్యే తారీఖుని నిర్ణయించుకున్నారా? విదేశీయులు అయితే ఏ కార్యక్రమానికి అయినా సంవత్సరం ముందు తారీఖు నిర్ణయించుకుంటారు. అదేవిధంగా పరస్పరం మీటింగ్ పెట్టుకుని స్వయం సంపన్నంగా అయ్యే తారీఖు నిర్ణయించారా? నిర్ణయించారా?

ప్రతీ వర్గానికి సంబంధించిన మీటింగ్స్ చాలా పెట్టుకోవటం బాప్‌దాదా చూశారు. డబల్ విదేశీయుల మీటింగ్ గురించి కూడా బాబా విన్నారు. చాలా మంచిగా అనిపించింది. మీటింగ్స్ అన్నీ బాప్‌దాదా వరకు చేరుకుంటాయి. కనుక ఈ విషయం యొక్క తారీఖు ఎప్పుడు నిర్ణయించారు అని బాప్‌దాదా అడుగుతున్నారు. ఈ తారీఖుని డ్రామా నిర్ణయిస్తుందా లేక మీరు నిర్ణయించాలా? ఎవరు నిర్ణయిస్తారు? లక్ష్యం అయితే మీరే పెట్టుకోవాలి కదా! ఆ లక్ష్యం అయితే చాలా మంచిది, చాలా పెద్దది పెట్టుకున్నారు, కానీ ఇప్పుడు ఎటువంటి శ్రేష్ఠ లక్ష్యం పెట్టుకున్నారో దాని ప్రమాణంగా లక్షణాలు ఉండాలి. లక్ష్యం మరియు లక్షణాలలో ఇప్పుడు తేడా కనిపిస్తుంది. లక్ష్యం మరియు లక్షణాలు సమానం అయిపోయినప్పుడు లక్ష్యానికి ప్రత్యక్షంగా చేరుకోగలరు. పిల్లలందరు అమృతవేళ బాబాని కలుసుకునే సమయంలో చాలా మంచి సంకల్పాలు చేస్తున్నారు. బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలందరి యొక్క ఆత్మిక సంభాషణను వింటారు. చాలా సుందర విషయాలు చెప్తారు. పురుషార్థం కూడా చాలా బాగా చేస్తున్నారు కానీ పురుషార్థంలో ఒక విషయం యొక్క తీవ్రత కావాలి. పురుషార్థం ఉంది కానీ తీవ్ర పురుషార్థం కావాలి. తీవ్రత యొక్క దృఢత ఇప్పుడు అదనంగా చేరాలి. పిల్లలందరు నెంబరువారీగా ఉంటారు, అది బాబాకి తెలుసు, నెంబరువారీ అయినా కానీ ప్రతి ఒక్కరు సమయానుసారంగా ఇప్పుడు తీవ్ర పురుషార్థం సదా ఉండాలి. సమయం సంపన్నంగా అయ్యేటందుకు తీవ్రంగా వెళ్తుంది, ఇప్పుడు పిల్లలు బాబా సమానంగా అవ్వాలి. అలా సమానంగా అవ్వవలసిందే అది కూడా నిశ్చితం అయి ఉంది ఇప్పుడు కేవలం తీవ్రత కావాలి అంతే. సదా నేను తీవ్ర పురుషార్థినేనా? అని ప్రతి ఒక్కరు పరిశీలన చేస్కోండి. ఎందుకంటే పురుషార్థంలో పరీక్షలు చాలా వస్తాయి మరియు రావలసిందే కూడా కానీ తీవ్ర

Created by Universal Document Converter

పురుషార్థులు ఆ పరీక్షలలో పాస్ అయిపోయినట్లే పాస్ అవ్వటం అనేది నిశ్చితం అయిపోయి ఉంది. పాస్ అవ్వాలి అని కాదు, పాస్ అయిపోవటం నిశ్చితం. సేవ కూడా అందరు చాలా ఆసక్తిగా చేస్తున్నారు కానీ బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు - 1. ఇప్పుడు సమయప్రమాణంగా ఒకే సమయంలో మనసా - వాచా - కర్మణా అంటే నడవడిక మరియు ముఖం ద్వారా మూడు రకాలుగా కూడా సేవ జరగాలి. మనస్సు ద్వారా అనుభవం చేయించాలి, వాచా ద్వారా జ్ఞాన ఖజానా యొక్క పరిచయాన్ని ఇవ్వాలి మరియు నడవడిక లేదా ముఖం ద్వారా సంపూర్ణ యోగి జీవితం యొక్క ప్రత్యక్ష రూపాన్ని అనుభవం చేయించాలి. ఇలా మూడు సేవలు ఒకే సమయంలో చేయాలి. వేర్వేరుగా కాదు. ఎందుకంటే సమయం తక్కువ మరియు చేయవలసిన సేవ ఎక్కువగా ఉంది. 2. బాప్‌దాదా చూశారు, సేవకి అన్నింటికంటే సహజ సాధనం - వృత్తి ద్వారా తరంగాలను వ్యాపింపచేయటం మరియు తరంగాల ద్వారా వాయుమండలాన్ని తయారు చేయటం. ఎందుకంటే వృత్తి అనేది అన్నింటికంటే వేగవంతమైన సాధనం. విజ్ఞాన సాధనమైన రాకెట్ ఎంత వేగంగా వెళ్తుందో అదేవిధంగా మీ యొక్క ఆత్మిక శుభ భావన లేదా శుభ కామన కలిగిన వృత్తి అనేది దృష్టిని మరియు సృష్టిని మార్చేస్తుంది. ఒకే స్థానంలో ఉంటూ కూడా వృత్తి ద్వారా సేవ చేయవచ్చు. విన్నటువంటి విషయాన్ని మర్చిపోవచ్చు కానీ వాయుమండలం ద్వారా అనుభవం అయిన అనుభూతిని మర్చిపోలేరు. మధువనం అనగా బ్రహ్మాబాబా యొక్క కర్మభూమి, యోగభూమి, చరిత్ర భూమి కనుక ఆ వాయుమండలాన్ని ఇప్పటి వరకు అనుభవం చేసుకుంటున్నారు కదా, ఆ అనుభవాన్ని మర్చిపోలేరు కదా! వాయుమండలం యొక్క అనుభవం మనస్సులో ముద్ర పడిపోతుంది. వాచా ద్వారా పెద్ద పెద్ద కార్యక్రమాలు చేస్తున్నారు కానీ ప్రతీ ఒక్కరికీ మీ శ్రేష్ఠ ఆత్మిక వృత్తి ద్వారా, తరంగాల ద్వారా వాయుమండలాన్ని తయారు చేయాలి. 3. కానీ వృత్తి ఆత్మికంగా లేదా శక్తిశాలిగా ఎప్పుడు అవుతుంది అంటే ఎప్పుడైతే మీ మనస్సులో ఎవరి పట్ల కూడా వ్యతిరేక వృత్తి యొక్క తరంగాలు ఉండకూడదు. మీ మనస్సు యొక్క వృత్తి సదా స్వచ్ఛంగా ఉండాలి ఎందుకంటే ఏ ఆత్మ పట్ల అయినా ఏ రకమైన వ్యర్థ వృత్తి లేదా జ్ఞానానికి విరుద్ధమైన అశుద్ధ వృత్తి అంటే మనస్సులో చెత్త ఉంటే శుభ వృత్తి ద్వారాసేవ చేయలేరు. కనుక నా మనోవృత్తి శుభంగా, ఆత్మికంగా ఉందా? అని స్వయాన్ని పరిశీలన చేస్కోండి. అశుభ వృత్తి (నెగిటివ్)ని కూడా మీ శుభ భావన, శుభకామన ద్వారా అశుద్ధాన్ని కూడా శుద్ధంలోకి పరివర్తన చేసుకోగలుగుతున్నారా? ఎందుకంటే అశుభ వృత్తి ద్వారా మీ మనసే అలజడి అవుతుంది కదా! వ్యర్థ సంకల్పాలు నడుస్తాయి కదా! కనుక నా మనస్సులో ఏ అలజడి లేదు కదా? అని మొదట మిమ్మల్ని మీరు పరిశీలన చేస్కోండి. నెంబరువారీగా ఉంటారు. మంచివారు ఉన్నారు వారితో పాటు అలజడి వారు కూడా ఉన్నారు. వీరు ఇలాంటి వారు అని అర్థం చేసుకోవటం మంచిదే. తప్పుని తప్పుగా, ఒప్పుని ఒప్పుగా అర్థం చేసుకోవాలి కానీ దానిని మనస్సులో ఉంచుకోకూడదు. జ్ఞానవంతులు అవ్వటం, అర్థం చేసుకోవటం మంచిదే. తప్పుని తప్పు అనే అంటారు కదా! కొంతమంది పిల్లలు అంటున్నారు - వీరు ఎలాంటి వారో బాబా నీకు తెలియదు, నువ్వు చూస్తే నీకు తెలుస్తుంది అంటున్నారు. దానికి బాబా ఒప్పుకుంటున్నారు. వారు అలాంటి వారు అని మీరు చెప్పని క్రితమే బాబాకి తెలుసు కానీ ఇటువంటి విషయాలలో మీ మనస్సులో లేదా వృత్తిలో పెట్టుకోవటం ద్వారా స్వయం అలజడి అవుతారు మరియు చెడు విషయాలు మనస్సులో ఉంటే, వ్యర్థ సంకల్పాలు మనస్సులో

Created by Universal Document Converter

ఉంటే విశ్వకళ్యాణకారిగా కాగలరా? మీ అందరి కర్తవ్యం ఏమిటి? మేము లండన్ కళ్యాణకారులం, ఢిల్లీ కళ్యాణకారులం, ఉత్తరప్రదేశ్ కళ్యాణకారులం అని ఎవరైనా అంటారా? పోనీ దేశానికి కాకపోతే ఎక్కడ ఉంటున్నారో ఆ సెంటర్ యొక్క కళ్యాణకారులా? మేము విశ్వకళ్యాణకారులం అని అందరూ అంటారు కదా! మీరందరు ఎవరు? విశ్వకళ్యాణకారులేనా? అవును అనేవారు చేతులెత్తండి. విశ్వ కళ్యాణకారులు, విశ్వ కళ్యాణకారులే కదా! మంచిది. అయితే మీ మనస్సులో ఏ చెడు విషయాలు లేవు కదా? అర్థం చేసుకోవటం అనేది వేరే విషయం. ఇది తప్పు, ఇది ఒప్పు అని అర్థం చేస్కోండి కానీ మనస్సులో మాత్రం ఉంచుకోకండి. మనస్సులో అదే వృత్తిని ఉంచుకోవటం ద్వారా దృష్టి మరియు సృష్టి కూడా మారిపోతాయి.

బాప్‌దాదా మీకు హోమ్‌వర్క్ ఇచ్చారు, ఏమి ఇచ్చారు? 4. అన్నింటికంటే సహజ పురుషార్థం, అది అందరు చేయగలరు, మాతలు కూడా చేయగలరు, వృద్ధులు కూడా చేయగలరు, యువకులు కూడా చేయగలరు, పిల్లలు కూడా చేయగలరు. ఆ విధి ఏమిటంటే కేవలం ఒకే పని చేయండి ఎవరి సంపర్కంలోకి వచ్చినా ఆశీర్వాదాలు ఇవ్వండి మరియు ఆశీర్వాదాలు తీస్కోండి. వారు శాపం ఇచ్చినా కానీ మీరు ఆశీర్వాదాలనే ఇవ్వండి. మీరు కోర్స్‌లో ఇతరులకు ఏమి చెప్తారు? అశుభాన్ని శుభంలోకి మార్చుకోమని చెప్తారు కదా! అదేవిధంగా ఆ సమయంలో మీరు కూడా అదే కోర్స్ చేయండి. మీ ప్రతిజ్ఞ ఏమిటి? ప్రకృతిని కూడా తమో నుండి సతోగుణీగా చేసి తీరతాం అని ప్రతిజ్ఞ కదా! ప్రకృతిని కూడా సతోప్రధానంగా చేస్తాం అనే ప్రతిజ్ఞ మీరందరు కూడా చేశారా? తయారుచేయాలా? చేతులూపండి! ఇతరులను చూసి ఊపకండి, మనస్సుతో ఊపండి. ఎందుకంటే ఇప్పుడు సమయ ప్రమాణంగా వృత్తి ద్వారా వాయుమండలం తయారుచేసే తీవ్ర పురుషార్థం చేయాలి. వృత్తిలో ఒకవేళ కొద్దిగా అయినా చెత్త ఉంటే వృత్తి ద్వారా వాయుమండలాన్ని ఏవిధంగా తయారుచేయగలరు? ప్రకృతి వరకు వెళ్ళగలిగేవి మీ తరంగాలు కానీ మాటలు కాదు. మాట వెళ్ళదు, తరంగాలు వెళ్తాయి. వృత్తి ద్వారా తరంగాలు తయారవుతాయి మరియు తరంగాల ద్వారా వాయుమండలం తయారవుతుంది. మధువనంలో కూడా అందరూ ఒకేవిధంగా ఉండరు కదా! కానీ బ్రహ్మాబాబా మరియు అనన్య (సాటిలేని) పిల్లల యొక్క వృత్తి ద్వారా, వారి తీవ్ర పురుషార్థం ద్వారా వాయుమండలం తయారయ్యింది.

ఈరోజు మీకు దాదీ స్మృతి వస్తున్నారు, దాదీలో ఏ విశేషత చూశారు? ఎలా అదుపు చేసేవారు? ఎప్పుడూ కూడా ఎటువంటి వృత్తి కలిగిన వారి లోపాన్ని దాదీ తన మనస్సులో ఉంచుకున్నారా? అందరికీ ఉల్లాసాన్ని ఇచ్చేవారు. జగదాంబ (మమ్మా) వాయుమండలాన్ని తయారుచేశారు. అన్నీ తెలిసి ఉండి కూడా తన వృత్తిని శుభంగా ఉంచుకునేవారు, ఆ వాయు మండలం యొక్క అనుభవం మీరందరు చేసుకుంటున్నారు. తండ్రిని అనుసరించాలి అనేది సరే కానీ బాప్‌దాదా ఎప్పుడూ చెప్తూంటారు – ప్రతీ ఒక్కరి విశేషతను గుర్తించి ఆ విశేషతను స్వయంలో నింపుకోండి అని. ప్రతి ఒక్కరిలోని విశేషతను గమనించాలి, ఎవరైతే బాప్‌దాదాకి పిల్లలుగా అయ్యారో వారందరిలో అనగా మూడవ నెంబరు వారు అయినా కానీ వారిలో కూడా డ్రామానుసారం ఏదొక విశేషత లేదా బాప్‌దాదా యొక్క వరదానం ఉంటుంది. 99 పొరపాట్లు ఉన్నా కానీ ఒక్క విశేషత తప్పక ఉంటుంది. ఆ విశేషతతోనే నా బాబా అనడానికి హక్కుదారులు అయ్యారు. వారు పరవశులు అయినా కానీ బాప్‌దాదాతో తెగిపోని ప్రేమ ఉంది. అందువలన ఇప్పుడు సమయం

Created by Universal Document Converter

యొక్క సమీపతను అనుసరించి ప్రతి ఒక్క స్థానంలో అనగా గ్రామాల్లోనైనా, పెద్ద జోన్‌లలో అయినా, సెంటర్స్‌నైనా కానీ ప్రతీ స్థానంలో, సహయోగులలో శ్రేష్ఠ వృత్తి యొక్క వాయుమండలం అవసరం. ఎవరైనా మీకు శాపం ఇచ్చినా కానీ తీసుకునేవారు ఎవరు? ఇచ్చేవారు మరియు తీసుకునేవారు ఇద్దరు ఉంటారా లేక ఒకరే ఉంటారా? ఎవరైనా మీకు ఏదైనా చెడు వస్తువు ఇస్తే మీరు ఏం చేస్తారు? మీ దగ్గర ఉంచుకుంటారా? తిరిగి ఇచ్చేస్తారు లేదంటే పడేస్తారు కదా లేక అల్మారాలో దాచుకుని ఉంచుకుంటారా? మీ హృదయం బాప్‌దాదాకి సింహాసనం. కనుక ఒక్క విషయాన్ని మనస్సులో జ్ఞాపకం ఉంచుకోండి, నోట్లో ఉంచుకోవటం కాదు, మనస్సులో ఉంచుకోండి ఆ మాట ఏమిటంటే ఆశీర్వాదాలు ఇవ్వాలి మరియు ఆశీర్వాదాలు తీసుకోవాలి. ఏ అశుద్ధ విషయాన్ని మనస్సులో ఉంచుకోకండి. ఒక చెవితో విన్నారు మరియు రెండవ చెవితో వదిలేయాలి ఇది మీ పనా లేక ఇతరులదా? అలా వదిలినప్పుడే వృత్తి ద్వారా వాయుమండలాన్ని తయారుచేసే సేవ, విశ్వాత్మలకు తీవ్ర గతితో సేవ చేయగలరు. విశ్వపరివర్తన చేస్తున్నారు కదా! కనుక ఏమి గుర్తు పెట్టుకుంటారా? మనస్సుతో గుర్తు పెట్టుకుంటారా? ఆశీర్వాదం అనే మాటను జ్ఞాపకం ఉంచుకోండి అంతే. ఎందుకంటే మీ జడచిత్రాలు ఏమి ఇస్తాయి? ఆశీర్వాదాలు ఇస్తాయి కదా! మందిరానికి వెళ్ళిన వారు ఏమి అడుగుతారు? ఆశీర్వాదం అడుగుతారు కదా. ఆశీర్వాదాలు లభిస్తేనే కదా ఆశీర్వాదాలు అడుగుతారు. మీ జడచిత్రాలు అంతిమ జన్మలో కూడా ఆశీర్వాదాలను ఇస్తున్నాయి, వృత్తి ద్వారా వారి కోరికలను పూర్తి చేస్తున్నాయి అంటే మీరు ఇలా మాటిమాటికి ఆశీర్వాదాలను ఇచ్చేవారిగా అయ్యారు కనుకనే మీ చిత్రాలు ఇప్పటి వరకు ఆశీర్వాదాలు ఇస్తున్నాయి. క్షమా సాగరుని సంతానం అయిన మీరు పరవశ ఆత్మలను క్షమిస్తే మంచిదే కదా! మీరందరు మాస్టర్ క్షమా సాగరులు కదా! అవునా, కాదా? అవును కదా! మొదట నేను అనండి. దీనిలో అర్జున్ అవ్వండి. ఎవరు మీ ఎదురుగా వచ్చినా కానీ వారు ఎంతో కొంత స్నేహాన్ని లేదా సహయోగాన్ని లేదా క్షమని లేదా ధైర్యాన్ని లేదా ఉత్సాహ ఉల్లాసాలను అనుభవం చేసుకుని వెళ్ళాలి. అలా చేయగలరా? చేయగలరా? మొదటి వరుసలోని వారు చెప్పండి, అలా జరుగుతుందా? చేతులెత్తండి. చేయవలసి ఉంటుంది మరి. మొదటి వరుసలోని వారు, టీచర్స్ అందరూ చేస్తారా?

మంచిది, ఇప్పుడు ఇక చివరి మిలనానికి 15 రోజులు గడువు ఉంది. మధువనంలో అయితే బాబా సహాయం ఉంటుంది. మీరందరు ఎంతమంది ఉన్నా, ఎక్కడి వారైనా కానీ ఈ 15 రోజులు ఆశీర్వాదాలను ఇచ్చే మరియు తీసుకునే అభ్యాసం చేయండి. సరేనా? ఇది హోమ్‌వర్క్ సరేనా? చేస్తారా? మధువనం వారు చేస్తారా, మంచిది. మధువనంలోని వారికి సీట్ మంచిగా లభిస్తుంది. మంచి సీట్ అయితే తీసుకున్నారు, మధువనం వారు తెలివైనవారు. మంచి సీట్ సంపాదించారు. ఇప్పుడు నెంబర్‌వన్ సీట్‌ని కూడా సంపాదించాలి. ఎందుకంటే మధువన నివాసీగా అవ్వటం భాగ్యానికి గుర్తు. మిగిలిన మీరందరు ఎక్కడి వారు? లండన్, అమెరికా వారా? ఎవరైనా కానీ ఇప్పుడు అందరు మధువననివాసులు కదా! ఈ సమయంలో అయితే మధువనంలోనే ఉన్నారు కదా! ఎంత మంచిది. ఇప్పుడు అందరూ మధువన నివాసీయులే. 15 రోజుల తర్వాత బాప్‌దాదా ఫలితం చూస్తారు. సరేనా? వెనుక ఉన్నావారు చెప్పండి, సరేనా? పైన గ్యాలరీలో కూడా కూర్చున్నారు. గ్యాలరీలో కూర్చున్నవారు చెప్పండి, సరేనా? మంచిది. ఊపండి, ఇప్పుడు

Created by Universal Document Converter

మీరు విశ్వానికి చాలా అవసరం. మీరు నివారణ మూర్తులుగా అయిపోండి. మీరు నివారణమూర్తులు అవ్వటం ద్వారా ఆత్మలు నిర్వాణంలోకి వెళ్ళగలరు. మీరు నివారణమూర్తులు కాకపోతే ఆత్మలు నిర్వాణంలోకి వెళ్ళలేవు. నిర్వాణధామం యొక్క ద్వారాన్ని తెరవాల్సింది మీరే. బాబాతో పాటుగా ద్వారాన్ని తెరుస్తారు కదా? ద్వారం తెరిచే మహోత్సవాన్ని జరుపుకుంటారు కదా? ఇప్పుడు పరస్పరం ఆలోచించుకుని తారీఖు నిర్ణయించాలి. బాప్‌దాదా మీ మీటింగ్స్ అన్నింటి గురించి వింటారు, స్విచ్ ఆన్ చేయగానే బాబా వినగలరు. అన్ని జోన్‌ల, అన్ని దేశాల విషయాలను వినాలనుకుంటే ఒకే సమయంలో వినగలరు. ఇప్పుడు బేహద్‌లోకి రండి. కొంతమంది పిల్లలు బాగా ఎక్కువ గంభీరంగా ఉంటున్నారు, గంభీరత మంచిదే కానీ ఎక్కువ గంభీరంగా ఉంటే సీరియస్‌గా ఉన్నట్లు కనిపిస్తారు. సీరియస్‌గా ఉంటే ఎవరికీ ఇష్టం ఉండదు కదా కనుక గంభీరంగా అవ్వండి కానీ లోపల గంభీరత, పైకి మాత్రం నవ్వుతూ ఉండాలి. నవ్వుతూ ఉండే ముఖాన్ని అందరూ ఇష్టపడతారు, ఎక్కువగా గంభీరంగా ఉండే వారిని చూసి అందరు భయపడతారు, దూరంగా వెళ్ళిపోతారు, సహయోగులుగా అవ్వరు. బ్రహ్మాబాబా యొక్క చిరునవ్వు, జగదాంబ యొక్క చిరునవ్వు, మీ దాదీ యొక్క చిరునవ్వు మీకు గుర్తు ఉంది కదా! నవ్వుతూ ఉండే దాదీ యొక్క ముఖం డబల్ విదేశీయులకి కూడా ఇష్టం కదా! చేతులూపుతున్నారు. గట్టిగా నవ్వకండి, చిరునవ్వుతో ఉండండి ఎందుకంటే బాప్‌దాదాకి కూడా ఇప్పుడు తీవ్ర పురుషార్థం కావాలి. ఎందుకు? ఎందుకంటే చాలాకాలం యొక్క సంస్కారం అవసరం. ఒకవేళ అంతిమంలో తీవ్ర పురుషార్థం చేస్తే చాలాకాలంగా జమ అవ్వదు మరియు చాలాకాలం యొక్క జమ అవ్వకపోతే 21 జన్మల చాలాకాలం యొక్క అధికారం కూడా తక్కువ అయిపోతుంది. నా బాబా అనే ఏ ఒక్క బిడ్డకీ కూడా అధికారం తక్కువ కావాలని బాబా అనుకోరు. ఎందుకంటే చివరి బిడ్డ అయినా కానీ, వారు చివరి వారు అని బాప్‌దాదాకి తెలిసినా కానీ ఇష్టమే. కఠిన పిల్లలకి కాకుండా మధురాతి మధుర పిల్లలకు ప్రియస్మృతులు అని ఎప్పుడైనా మురళీలో బాబా అన్నారా? మరి బాబా సమానంగా అవ్వాలి కదా! మీ లక్ష్యం ఏమిటి అని అడిగితే చివరి నెంబర్ బిడ్డ కూడా బాబా సమానంగా అవ్వాలి అని అంటారు. దీని గురించి బాబాకి సంతోషంగా ఉంది. లక్ష్యం ఉన్నతంగా పెట్టుకున్నారు కనుక లక్షణాలు కూడా వచ్చేస్తాయి అనుకుంటారు. కనుక చాలాకాలం యొక్క జమను తయారుచేసుకోవాలి, మరలా అంతిమంలో చాలాకాలం గురించి నాకు గుర్తు లేదు అని నిందించకండి. 63 జన్మల చాలాకాలం యొక్క ప్రభావాన్ని ఇప్పటికీ చూస్తున్నారు. అనుకోకపోయినప్పటికీ అయిపోతుంది, ఎందుకు? చాలాకాలం యొక్క ప్రభావం వలన. అందువలన బాప్‌దాదా ప్రతి ఒక్క ప్రియాతి ప్రియమైన బిడ్డకి తీవ్ర పురుషార్థి భవ! అని చెప్తున్నారు. హోమ్‌వర్క్ గుర్తు ఉంచుకోండి, 15 రోజుల తర్వాత ఫలితం అడుగుతాను. 15 రోజులలో సంస్కారం అయిపోతుంది కదా! మరియు ఇక ముందు కూడా ఉంటుంది. ఇక్కడ అయితే వాయుమండలం యొక్క సహయోగం ఉంటుంది కదా! మధువనంలోని వారు తమ తమ విధులలో ఉంటారు, మిగిలిన వారు ఖాళీగా ఉంటారు. అయితే ఏం చేస్తారు? ఏం చేస్తారో దాదీ చెప్పండి. చేసి చూపిస్తారా? చేసి చూపించాలి. మొదట స్వయాన్ని ప్రత్యక్షం చేసుకోండి అప్పుడు బాబా ప్రత్యక్షం అవుతారు. ఎందుకంటే మీ ద్వారానే జరగాలి కదా! కనుక బాబా అడుగుతున్నారు - మీరు ఎప్పుడు మిమ్మల్ని ప్రత్యక్షం చేసుకుంటారు? మీ ద్వారా బాబా ప్రత్యక్షత జరగనే జరుగుతుంది. ఉల్లాసం ఉందా? ఎంత ఉల్లాసం ఉంది? చాలా ఉల్లాసం

Created by Universal Document Converter

ఉందా? ఎవరెవరికి ఎంతెంత ఎక్కువ ఉల్లాసం ఉందో అంతంత పదమా, పదమాపదరెట్లు ముందుగానే శుభాకాంక్షలు బాప్‌దాదా ఇస్తున్నారు. మంచిది. అనేక చోట్ల నుండి పిల్లల ఇ-మెయిల్స్ మరియు ఉత్తర్తాలు వస్తూనే ఉంటాయి. ఉత్తరం వ్రాయని వారు సంకల్పం చేశారు. వారి యొక్క ప్రియస్మృతులు కూడా బాప్‌దాదా దగ్గరకి చేరుకున్నాయి. ఉత్తర్తాలు చాలా మధురాతి మధురంగా వ్రాస్తారు. ఉత్సాహ ఉల్లాసాలతో ఎగిరిపోతున్నట్లు ఉత్తరాలు వ్రాస్తారు. అయినా కానీ మంచిదే, ఎందుకంటే అలా ఉత్తరం వ్రాయటం ద్వారా స్వయాన్ని బంధించుకుంటున్నారు. ఉత్తరంలో ప్రతిజ్ఞ చేస్తారు కదా! ఇలా నలువైపుల ఎవరు ఎక్కడి నుండి చూస్తున్నా లేదా వింటున్నా కానీ వారందరికీ కూడా ఎదురుగా కూర్చున్నవారికంటే ముందుగా ప్రియస్మృతులు ఇస్తున్నారు. ఎందుకంటే బాప్‌దాదాకి తెలుసు, ఒక్కో చోట ఒక్కో టైమ్ అవుతుంది అయినా కానీ అందరు చాలా ఉత్సాహంతో కూర్చున్నారు, స్మృతిలో వింటున్నారు కూడా. మంచిది. అందరు తీవ్ర పురుషార్థం చేసి నెంబర్‌వన్‌గా అవ్వాల్సిందే అని ప్రతిజ్ఞ చేశారా? చేశారా? చేతులెత్తండి! మంచిది, చేశారా? ఇప్పుడు టీచర్స్ ఎత్తుతున్నారు. మొదటి వరుసలో వారు అయితే సరే. మంచిది. 5. బాప్‌దాదా ఇచ్చే మరో ఆజ్ఞ ఏమిటంటే రోజంతటిలో మధ్యమధ్యలో అయిదునిమిషాలు లభించినా కానీ మనస్సు యొక్క వ్యాయామం చేయండి. ఎందుకంటే ఈరోజుల్లో అందరు వ్యాయామం చేస్తున్నారు. కనుక అయిదు నిమిషాలు మనస్సు యొక్క వ్యాయామం చేయండి. పరంధామం నుండి రండి, సూక్ష్మ వతనంలో ఫరిస్తాగా జ్ఞాపకం చేస్కోండి తిరిగి మరలా పూజ్య రూపాన్ని గుర్తు చేస్కోండి, మరలా బ్రాహ్మణ రూపం మరలా దేవాతా రూపం ఇలా గుర్తు చేస్కోండి. మొత్తం ఎన్ని అయ్యాయి? అయిదు. అయిదు నిమిషాలలో ఈ అయిదింటి వ్యాయామం చేయండి. రోజంతటిలో నడుస్తూ తిరుగుతూ కూడా ఈ వ్యాయామం చేయగలరు. దీని కొరకు మైదానం అక్కర్లేదు, పరుగు పెట్టాల్సిన పనిలేదు. కుర్చీ, ఆసనం లేదా యంత్రం అవసరం లేదు. శరీరం యొక్క వ్యాయామం ఎలా అయితే అవసరమో అది చేయండి, దానికి అభ్యంతరం లేదు కానీ మనస్సు యొక్క వ్యాయామం మనస్సుని సదా సంతోషంగా ఉంచుతుంది. ఉత్సాహ ఉల్లాసాలలో ఉంచుతుంది. ఎగిరే కళను అనుభవం చేయిస్తుంది. ఇప్పుడిప్పుడే ఈ వ్యాయామాన్ని అందరు ప్రారంభించండి. పరంధామం నుండి దేవతారూపం వరకు. మంచిది.

తమ వృత్తి ద్వారా ఆత్మిక శక్తిశాలి వాయుమండలాన్ని తయారుచేసే నలువైపుల ఉన్న తీవ్ర పురుషార్థి ఆత్మలకు, సదా తమ స్థానాన్ని మరియు స్థితిని శక్తిశాలి తరంగాలలో అనుభవం చేయించే ధృడ సంకల్పం గల శ్రేష్టాత్మలకు, సదా ఆశీర్వాదాలను ఇచ్చే మరియు తీసుకునే దయాహృదయ ఆత్మలకు, సదా స్వయం ఎగిరేకళను అనుభవం చేసుకునే డబల్‌లైట్ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

### ప్రశ్నలు

1. ఇప్పుడు ఏ మూడు రకాల సేవలు వెనువెంట చేయాలి?
2. సేవకి సహజ సాధనం ఏది?
3. వృత్తి ద్వారా సేవ చేసేటందుకు మన వృత్తిని ఏవిధంగా తయరు చేసుకోవాలి?
4. బాప్‌దాదా ఇచ్చిన హోమ్‌వర్క్ ఏమిటి?
5. అయిదు నిమిషాలలో ఏ అయిదు విషయాల యొక్క వ్యాయామం చేయాలి?

Created by Universal Document Converter

# సుపుత్రులై మీ ముఖం ద్వారా బాబాని చూపించాలి, నిర్మాణం (సేవ)తో పాటు నిర్మల మాట, నిర్మాణస్థితి యొక్క సమానతను ఉంచుకోండి .... 31-3-2007

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లల యొక్క భాగ్యరేఖలను చూసి హర్షిస్తున్నారు. పిల్లలందరి మస్తకంలో కాంతిరేఖ మెరుస్తూ ఉంది. నయనాలలో ఆత్మీయత యొక్క భాగ్యరేఖ కనిపిస్తూ ఉంది. నోటిపై శ్రేష్ఠ మాట యొక్క భాగ్యరేఖ కనిపిస్తూ ఉంది. పెదవులపై ఆత్మిక చిరునవ్వును చూస్తున్నారు. చేతులలో పరమాత్ముని సర్వ ఖజానాల రేఖ కనిపిస్తూ ఉంది. స్మృతితో వేసే ప్రతి అడుగులో పదమాల రేఖ కనిపిస్తూ ఉంది. ప్రతి ఒక్కరి హృదయంలో తండ్రి యొక్క ప్రేమలో లవలీనం అయ్యే రేఖ కనిపిస్తూ ఉంది. ఎందుకంటే ఈ భాగ్యరేఖలను స్వయంగా తండ్రి ప్రతి ఒక్కరికీ శ్రేష్ఠ కర్మ అనే కలంతో గీశారు. ఎంత శ్రేష్ఠ భాగ్యం అంటే అవినాశి భాగ్యం, కేవలం ఈ జన్మకే కాదు కానీ అనేక జన్మల కొరకు అవినాశి భాగ్యరేఖలు ఇవి. తండ్రి అవినాశి మరియు భాగ్యరేఖలు కూడా అవినాశి. ఈ సమయంలో చేసే శ్రేష్ఠ కర్మల ఆధారంగా ఈ రేఖలన్నీ ప్రాప్తిస్తాయి. ఈ సమయంలోని పురుషార్థం అనేక జన్మల ప్రాలబ్ధాన్ని తయారు చేస్తుంది.

బాప్‌దాదా పిల్లలందరి యొక్క అనేక జన్మలకు లభించే ఈ సమయంలోని పురుషార్థం యొక్క ప్రాలబ్ధాన్ని ఇప్పుడే చూడాలనుకుంటు న్నారు. కేవలం భవిష్యత్తు కొరకే కాదు, ఇప్పుడు కూడా ఈ భాగ్యరేఖలన్నీ సదా అనుభవం కావాలి. ఎందుకంటే ఇప్పటి ఈ దివ్య సంస్కారమే మీ యొక్క కొత్త ప్రపంచాన్ని తయారు చేస్తుంది. కనుక పరిశీలించుకోండి, పరిశీలించుకోవటం వస్తుంది కదా! స్వయానికి స్వయమే పరిశీలకులుగా అవ్వండి. సర్వ భాగ్యరేఖలు ఇప్పుడు కూడా అనుభవం అవుతున్నాయా? ఈ ప్రాలబ్ధం అంతిమంలో కనిపిస్తుంది అని అనుకోవటం లేదు కదా? ప్రాప్తించేది ఇప్పుడే అయినప్పుడు అనుభవం కూడా ఇప్పుడే చేసుకోవాలి. భవిష్య ప్రపంచం యొక్క సంస్కారాలు ఇప్పుడు ప్రత్యక్ష జీవితంలో అనుభవం అవ్వాలి. అయితే ఏమి పరిశీలించుకోవాలి? 1. భవిష్య ప్రపంచం యొక్క సంస్కారాల గురించి మహిమ చేస్తారు కదా - భవిష్య ప్రపంచంలో ఒకే రాజ్యం ఉంటుంది, ఆ ప్రపంచం గుర్తు ఉంది కదా! కానీ అవే సంస్కారాలు ఇప్పటి జీవితంలో ప్రత్యక్ష రూపంలో ఉన్నాయా? కనుక పరిశీలించుకోండి - ఇప్పుడు కూడా మనస్సులో, బుద్ధిలో, సంబంధ, సంపర్కాలలో జీవితంలో ఒకే రాజ్యం ఉందా? లేక అప్పుడప్పుడు ఆత్మ రాజ్యంతో పాటు మాయారాజ్యం నడవటం లేదు కదా? భవిష్య ప్రాలబ్ధంలో ఒకే రాజ్యం ఉంటుంది, రెండు రాజ్యాలు ఉండవు. అదేవిధంగా ఇప్పుడు కూడా రెండు రాజ్యాలు లేవు కదా? 2. భవిష్య రాజ్యంలో ఒకే రాజ్యంతో పాటు ఒకే ధర్మం ఉంటుంది, మరి ఇప్పటి ఆ ఒకే ధర్మం ఏమిటి? సంపూర్ణ పవిత్రత యొక్క ధారణయే మీ ధర్మం. కనుక ఇప్పుడు పరిశీలించుకోండి - పవిత్రత సంపూర్ణంగా ఉందా? స్వప్నంలో కూడా అపవిత్రత యొక్క నామరూపాలు ఉండకూడదు. పవిత్రత అనగా సంకల్పం, మాట, కర్మ మరియు సంబంధ సంపర్కాలలో సంపూర్ణ పవిత్రత యొక్క ఒకే ధారణ ఉండాలి. బ్రహ్మాచారులేనా? మిమ్మల్ని మీరు పరిశీలించుకోవటం వస్తుందా? పరిశీలించుకోవటం వచ్చు అనేవారు చేతులెత్తండి! వస్తుంది మరియు చేసుకుంటున్నారు కూడా. చేస్తున్నారు, చేస్తున్నారా? టీచర్స్‌కి వచ్చా? డబల్ విదేశీయులకు వచ్చా? ఎందుకు? ఇప్పటి

Created by Universal Document Converter

పవిత్రత కారణంగానే మీ జడ చిత్రాల నుండి కూడా పవిత్రతను అడుగుతారు. పవిత్రత అనే ఒకే ధర్మం ఇప్పుడు స్థాపన అయితేనే భవిష్యత్తులో కూడా ఒకే ధర్మం నడుస్తుంది.

3. భవిష్యత్తు గురించి ఇంకా ఏమి మహిమ చేస్తారు? ఒకే రాజ్యం, ఒకే ధర్మం మరియు సదా సుఖం, శాంతి, సంపద అన్నీ అఖండంగా ఉంటాయి అంటే అఖండ సుఖం, అఖండ శాంతి, అఖండ సంపద. ఇప్పటి మీ స్వరాజ్యంలో ఇవన్నీ ఏవిధంగా ఉంటాయి? ఏదొక సాధనం లేదా సౌకర్యం ఆధారంగా సుఖం అనుభవం అవ్వటం లేదు కదా? ఎప్పుడూ కూడా, ఏ కారణంగానైనా కానీ దు:ఖం యొక్క అల రాకూడదు. పేరు, గౌరవం, ప్రతిష్ట ఆధారంగా సుఖం అనుభవం అవ్వటం లేదు కదా? ఎందుకు? ఈ పేరుప్రతిష్టలు, గౌరవమర్యాదలు, సాధనాలుసౌకర్యాలు వినాశి మరియు అల్పకాలికమైనవి. వినాశి ఆధారం ద్వారా అవినాశి సుఖం లభించదు. కనుక పరిశీలించుకుంటూ నడవండి. ఇప్పుడు కూడా వింటూ మరియు పరిశీలించు కుంటూ ఉండండి. అప్పుడు ఇప్పటి సంస్కారాలలో మరియు భవిష్య సంస్కారాలలో ఎంత తేడా ఉందో మీకే తెలిసిపోతుంది. మీరందరు కూడా జన్మిస్తూనే బాప్‌దాదాతో ప్రతిజ్ఞ చేశారు. ప్రతిజ్ఞ జ్ఞాపకం ఉందా? గుర్తు ఉందా లేక ప్రతిజ్ఞను మర్చిపోయారా? ఉందా గుర్తు? చేతులెత్తండి. వెనుక ఉన్నవారు కూడా ఎత్తుతున్నారు. ఇక్కడ కూడా ఎత్తుతున్నారు. ప్రతిజ్ఞ పక్కాయేనా లేక కొంచెం కదలుతుందా? ఇప్పటి పరమాత్మ సంస్కారాల ఆధారంగానే కొత్త ప్రపంచం తయారవుతుంది. కనుక ఇప్పుడు కేవలం పురుషార్థం చేయటమే కాదు, ఆ పురుషార్థానికి ప్రాలబ్దాన్ని కూడా ఇప్పుడు అనుభవం చేసుకోవాలి. 4. ఇదేవిధంగా సుఖంతో పాటు శాంతిని కూడా పరిశీలించుకోండి – అశాంతి పరిస్థితులు, అశాంతి వాయుమండలంలో శాంతిసాగరుని పిల్లలైన మీరు సదా కమలపుష్ప సమానంగా అశాంతిని శాంతి వాయుమండలంగా పరివర్తన చేయగలుగుతున్నారా? శాంతి వాయుమండలంలో మీరు శాంతిని అనుభవం చేసుకోవటం గొప్ప విషయం కాదు. మీ ప్రతిజ్ఞ ఏమిటంటే అశాంతిని శాంతిలోకి పరివర్తన చేసేవాళ్ళం. కనుక పరిశీలించుకోండి, పరిశీలించుకుంటున్నారు కదా! పరివర్తకులేనా? పరవశులు కాదు కదా? పరివర్తకులు. పరివర్తకులు ఎప్పుడూ పరవశం అవ్వరు. 5. ఇదేవిధంగా సంపద అనగా అఖండ సంపద. స్వరాజ్యాధికారి యొక్క అఖండ సంపద ఏది? జ్ఞానం, గుణాలు మరియు శక్తులు స్వరాజ్యాధి కారికి సంపదలు. కనుక పరిశీలించుకోండి – జ్ఞానం యొక్క విస్తారమంతటి సారాన్ని స్పష్టంగా తెలుసుకున్నారు కదా! జ్ఞానం అంటే అర్థం – కేవలం ఉపన్యాసం చెప్పటం, కోర్సు చెప్పటం అని కాదు, జ్ఞానం అనగా తెలివి. ప్రతి సంకల్పం, కర్మ, మాట అన్నీ తెలివిగా అనగా జ్ఞాన స్వరూపులై చేస్తున్నారా? సర్వ గుణాలు ప్రత్యక్ష జీవితంలో కనిపిస్తున్నాయా? అన్నీ ఉన్నాయా లేక శక్తినుసరించి ఉన్నాయా? అదేవిధంగా సర్వశక్తులు. మీ టైటిల్ – మాస్టర్ సర్వశక్తివాన్, శక్తివాన్ కాదు, సర్వశక్తివాన్ అయితే మరి సర్వశక్తులతో సంపన్నంగా ఉన్నారా? మరో విషయం ఏమిటంటే సర్వ శక్తులు సమయానికి పని చేస్తున్నాయా? సమయానికి హాజరు అవుతున్నాయా లేక సమయం గడిచిపోయిన తర్వాత జ్ఞాపకం వస్తుందా? కనుక మూడు విషయాలు అనగా ఒకే రాజ్యం, ఒకే ధర్మం మరియు అవినాశి సుఖశాంతులు మరియు సంపద. ఎందుకంటే ఇప్పటి స్వరాజ్య సమయంలో ఈ విషయాలను అనుభవం చేసుకోకపోతే భవిష్యత్తులో చేసుకోలేరు. ఇప్పటి నుండే ఈ సంస్కారాలు ప్రత్యక్షంగా ఉంటేనే అనేక జన్మలు ప్రాలబ్ధ రూపంలో వస్తాయి.

Created by Universal Document Converter

ధారణ చేస్తున్నాం, అయిపోతాం, అంతిమానికి తయారైపోతాం.... అని అనుకోవటం లేదు కదా! బాప్‌దాదా ఇంతకుముందే సైగ చేసారు - ఇప్పటి చాలా కాలం యొక్క అభ్యాసమే చాలా కాలం యొక్క ప్రాప్తికి ఆధారం అని. అంతిమంలో తయారైపోతాం అని అనుకోకండి. అయిపోతాం కాదు, అవ్వాల్సిందే. ఎందుకు? స్వరాజ్యాధికారం యొక్క అభ్యాసం చాలా కాలం నుండి కావాలి. కేవలం ఒక జన్మలోనే అధికారి కాలేకపోతున్నారు, ఆధీనం అయిపోతుంటే అనేక జన్మలు అధికారిగా ఏవిధంగా కాగలరు? అందువలన బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలందరికీ మాటి,మాటికి సైగ చేస్తున్నారు - ఇప్పుడు సమయం తీవ్ర వేగంతో ముందుకు వెళ్తుంది అందువలన పిల్లలందరు ఇప్పుడు కేవలం పురుషార్థిగా అవ్వటం కాదు, తీవ్రపురుషార్థి అయ్యి పురుషార్థం యొక్క ప్రాలబ్ధాన్ని చాలా కాలం నుండి అనుభవం చేసుకోవాలి. తీవ్రపురుషార్థం యొక్క గుర్తులు బాప్‌దాదా ఇంతకుముందు కూడా చెప్పారు. 6. తీవ్రపురుషార్థులు సదా మాస్టర్ దాతగా ఉంటారు, తీసుకునే వారిగా ఉండరు. ఇచ్చేటువంటి దేవతగా ఉంటారు. ఇది ఉంటే నా పురుషార్థం ఉంటుంది, వీరు చేస్తే నేను కూడా చేస్తాను, వీరు మారితే నేను కూడా మారతాను, ఇలా వీరు మారాలి, వీరు చేయాలి అనుకోవటం దాతస్థితి యొక్క గుర్తులు కాదు. ఎవరు చేసినా, చేయకపోయినా బాప్‌దాదా సమానంగా నేను చేస్తాను అనుకోవాలి. సాకారంలో బ్రహ్మాబాబాను కూడా చూసారు కదా పిల్లలు చేస్తే నేను చేస్తాను అని ఎప్పుడూ అనలేదు, నేను చేసి పిల్లలచే చేయించాలి అనుకొనేవారు. తీవ్రపురుషార్థుల రెండవ గుర్తు ఏమిటంటే - సదా కర్మ చేస్తూ కూడా నిర్మానంగా ఉంటారు. నిర్మానము మరియు నిర్మాణం రెండింటి సమానత కావాలి. ఎందుకు? నిర్మానం అయ్యి కార్యం చేయిస్తే సర్వుల నుండి మనస్పూర్వక స్నేహం మరియు ఆశీర్వాదాలు లభిస్తాయి.

బాప్‌దాదా చూసారు - నిర్మాణం అంటే సేవాక్షేత్రంలో అందరు మంచి ఉత్సాహ ఉల్లాసాలతో క్రొత్త, క్రొత్త ప్లాన్స్ తయారుచేస్తున్నారు. దీనికొరకు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలకు శుభాకాంక్షలు ఇస్తున్నారు. బాప్‌దాదా దగ్గరికి నిర్మాణం యొక్క అనగా సేవ యొక్క చాలా మంచి, మంచి ప్లాన్స్ వచ్చాయి. కానీ బాప్‌దాదా ఏమి చూసారంటే - నిర్మాణకార్యంలో అయితే చాలా మంచిగా ఉన్నారు కానీ సేవాకార్యంలో ఉత్సాహ, ఉల్లాసాలు ఎంతగా ఉంటాయో అంతగానే నిర్మానస్థితి యొక్క సమానత ఉండాలి అప్పుడు నిర్మాణం అంటే సేవాకార్యంలో మరింత ఎక్కువ సఫలత ప్రత్యక్ష రూపంలో లభిస్తుంది. బాప్‌దాదా ఇంతకుముందు కూడా చెప్పారు - నిర్మానస్వభావము, నిర్మానమాట మరియు నిర్మానస్థితితో సంబంధ, సంపర్కాలలోకి రావాలి. దేవతల గురించి మహిమ చేస్తారు వారి నోటినుండి వచ్చే మాటలు వజ్రాలు, ముత్యాలు వంటి అమూల్యమైనవి అని కానీ ఇది బ్రాహ్మణుల మహిమ. నిర్మలమాట, నిర్మలస్వభావం ఉండాలి. ఇది ఈ సీజన్ యొక్క అంతిమ మిలనం. కనుక ఫలితం వినిపించాలి కదా! కనుక బాప్‌దాదా చూసిందేమిటంటే - నిర్మల మాట, నిర్మాన స్థితిపై ఇప్పుడు ధ్యాస పెట్టాలి.

బాప్‌దాదా మూడు ఖజానాల యొక్క ఖాతాను జమ చేసుకోమని గతంలో చెప్పారు. మరయితే ఫలితంలో ఏమి చూసారు? అసలు ఆ మూడు ఖాతాలు ఏవి? గుర్తుండి ఉంటాయి కదా? అయినా కానీ మరలా రివైజ్ చేస్తున్నారు-1. మీ పురుషార్థం యొక్క జమాఖాతా. 2.సదా స్వయం సంతుష్టంగా ఉండాలి మరియు ఇతరులను కూడా సంతుష్టం చేయాలి. రకరకాల సంస్కారాల గురించి తెలిసినా కానీ సంతుష్టంగా ఉండాలి మరియు సంతుష్టంగా చేయాలి దీని

Created by Universal Document Converter

ద్వారా ఆశీర్వాదాల యొక్క ఖాతా జమ అవుతుంది. ఒకవేళ ఏ కారణంగా అయినా సంతుష్టం చేయటంలో లోటు ఉండిపోతే పుణ్యఖాతా జమ అవ్వదు. పుణ్యానికి తాళంచెవి - సంతుష్టత. సంతుష్టంగా ఉండటమైనా మరియు చేయటమైనా. 3. సేవలో కూడా సదా నిస్వార్థంగా ఉండాలి, నేను అనే భావన ఉండకూడదు. నేను చేసాను, లేదా నాదిగా ఉండాలి ఇలా నేను మరియు నాది అనేవి సేవలో వస్తే పుణ్యఖాతా జమ అవ్వదు. నాది అనే భావనలో చాలా సూక్ష్మరూపం ఉంటుంది అనుభవీలే కదా? సూక్ష్మరూపంలో నాది అనే భావన యొక్క జాబితా, సాధారణ నాది అనే భావన యొక్క జాబితాకంటే పెద్దది. కనుక ఎక్కడైనా కానీ నేను మరియు నాది అనే స్వార్థం ఉంటే నిస్వార్థంగా లేకపోతే అక్కడ పుణ్యఖాతా తక్కువ జమ అవుతుంది. నాది అనే భావం యొక్క జాబితా మరలా ఎప్పుడైనా చెప్తాను. ఆ జాబితా చాలా పెద్దది మరియు చాలా సూక్ష్మమైనది. బాప్‌దాదా చూసారు - అందరు తమ, తమ శక్తిననుసరించి పురుషార్థం ద్వారా ఖాతాను జమ చేసుకుంటున్నారు కానీ ఆశీర్వాదాల ఖాతా మరియు పుణ్యఖాతాను ఇప్పుడు నింపుకోవలసిన అవసరం ఉంది. అందువలన మూడు ఖాతాలు జమ చేసుకోవటంలో ధ్యాస పెట్టాలి. 7. రకరకాల సంస్కారాలు ఇప్పుడు కూడా కనిపిస్తాయి ఎందుకంటే ఇప్పుడింకా అందరి సంస్కారాలు సంపన్నం కాలేదు కనుక. కానీ ఇతరుల బలహీన స్వభావము, బలహీన సంస్కారాల యొక్క ప్రభావం మనపై పడకూడదు. ఈ బలహీన సంస్కారాలు శక్తివంతమైనవి కావు, నేను మాస్టర్ సర్వశక్తివాన్‌ని, మాస్టర్ సర్వశక్తివాన్‌ని అయిన నా పై ఈ బలహీన సంస్కారాల యొక్క ప్రభావం పడకూడదు అని అనుకోవాలి. రక్షణకి సాధనం - బాప్‌దాదా యొక్క ఛత్రఛాయలో ఉండటం, బాప్‌దాదాతో కంబైండ్‌గా ఉండటం. శ్రీమతమే ఛత్రఛాయ.

ఇప్పుడు ఈ సీజన్ యొక్క అంతిమ మిలనం. సమయానుసారంగా మరలా సీజన్ ప్రారంభం అవుతంది కానీ మిలనం యొక్క క్రొత్త సీజన్ ఏవిధంగా అయితే ప్రారంభం అవుతందో దానిలో ఏమి నవీనత చూపిస్తారు? మీ కోసం ఏదైనా క్రొత్త ప్లాన్ తయారుచేసుకున్నారా? సేవ కోసం క్రొత్త, క్రొత్త ప్లాన్స్ ఆలోచిస్తారు కదా! అదేవిధంగా స్వయం గురించి పాత వాటికంటే నవీనంగా ఏమి ఆలోచించారు? ఒకవేళ ప్లాన్ ఏమీ ఆలోచించకపోతే బాప్‌దాదా మీకు సైగ చేస్తున్నారు - ప్రతి ఒక్కరు స్వయం కొరకు సంకల్పం, మాట, సంబంధ, సంపర్కాలు, కర్మలో నవీనత తీసుకువచ్చే ప్లాన్ తయారు చేసుకోవలసిందే. ఏమి నవీనత తీసుకువచ్చారో బాప్‌దాదా ముందుగా ఫలితం చూస్తారు. ధృఢ సంకల్పంతో పాత సంస్కారాలను పరివర్తన చేసుకున్నారా? అనే ఫలితాన్ని బాప్‌దాదా ముందుగా చూస్తారు. ఏమి ఆలోచిస్తున్నారు? అలా చేస్తారా? చేస్తారా? చేస్తాము అనేవారు చేతులు ఎత్తండి? చేస్తారా? మంచిది. చేస్తారా లేక ఇతరులను చూస్తారా? ఏం చేస్తారు? ఇతరులను చూడకండి, బాప్‌దాదాని చూడండి. మీ పెద్ద దాదీని చూడండి. ఎంత అతీత మరియు ప్రియమైనస్థితియో చూడండి. ఒకవేళ ఎవరినైనా నేను మరియు హద్దులోని నాది అనేభావం నుండి అతీతంగా చూడాలనుకుంటే బాప్‌దాదా యొక్క హృదయసింహాసనాధికారి దాదీని చూడండి. జీవితమంతటిలో హద్దులోని నాది, నేను అనే భావన నుండి అతీతంగా ఉన్నారు. దానికి ఫలితంగా ఎంత పెద్ద వ్యాధి అయినా కానీ దు:ఖము మరియు బాధ నుండి అతీతంగా ఉన్నారు. దాదీ ఏమైనా బాధగా ఉందా? ఏమైనా అనిపిస్తుందా? అని ఎవరు ఎంతగా అడిగినా కానీ ఏమి సమాధానం లభించింది? ఏమీ లేదు అనేవారు. ఎందుకంటే నిస్వార్థత మరియు విశాలహృదయం

Created by Universal Document Converter

సర్వులను ఇముడ్చుకునేవారు. సర్వులకి ప్రియమైనవారు కనుక ప్రత్యక్ష గుర్తులు చూస్తున్నారు. బ్రహ్మాబాబా గురించి చెప్తే ఆయనలో బాబా ఉండేవారు కదా అంటారు కానీ దాదీ మీతో పాటే ప్రభు పాలనలో ఉన్నారు, చదువుకున్నారు, సేవలో మీ వెంటే ఉన్నారు. ఇలా ఒకరు నిస్వార్ధంగా కాగలిగినప్పుడు మీరందరు కాలేరా? కాగలరు కదా? అయ్యేవారు మీరే అని బాప్‌దాదాకి నిశ్చయం ఉంది ఎన్ని సార్లు అయ్యారు? గుర్తుందా? అనేక కల్పాలు బాబా సమానంగా అయ్యారు మరియు ఇప్పుడు కూడా మీరే అవుతారు. ఇదే ఉల్లాసంలో, ఉత్సాహంలో ఎగురుతూ ఉండండి. బాబాకి మీపై నిశ్చయం ఉన్నప్పుడు మీరు కూడా మీ పై సదా నిశ్చయబుద్ధిగా ఉండాలి. తయారవ్వాల్సిందే అనే నిశ్చయబుద్ధిగా అయ్యి ఎగురుతూ వెళ్ళండి. బాబాపై ప్రేమ 100% కంటే ఎక్కువ ఉంది అంటారు కదా! అది నిజమేనా? ఇక్కడ ఎవరైతే కూర్చున్నారో లేదా తమతమ స్థానాలలో ఎవరైతే వింటున్నారో, చూస్తున్నారో వారందరు కూడా మీకు బాబాపై 100% ప్రేమ ఉంది అని భావిస్తున్నారా? ఉన్నవారు చేతులు ఎత్తండి? 100% ఉందా? (అందరు ఎత్తారు) మంచిది. వెనుక ఉన్నవారు చేతులు బాగా ఎత్తండి. చేతులు ఊపండి. దీనిలో అందరు చేతులు ఎత్తారు. అయితే ప్రేమకు గుర్తు – సమానంగా అవ్వటం. ఎవరితో ప్రేమ ఉంటుందో వారి వలె మాట్లాడటం, నడవటం, సంబంధ, సంపర్కాలు నిలుపుకోవటమే ప్రేమకు గుర్తు. తర్వాత సీజన్‌లో అందరి ముఖాలలో బాప్‌దాదా యొక్క ముఖం కనిపించాలి. ప్రతి ఒక్కరి సంబంధ, సంపర్కాలలో బాబా సమాన సంస్కారాలు కనిపించాలి. స్వయాన్ని పరివర్తన చేసుకోవటమే స్నేహానికి బదులు ఇవ్వటం. మీ అందరి ఒకే సంకల్పం యొక్క వృత్తి, యోగశక్తి దాదీ ఆరోగ్యాన్ని పరివర్తన చేసింది కదా! శాంతిశక్తి ద్వారా ఏకీమతంగా ఒకే వృత్తి అనే విధి ప్రత్యక్షఫలాన్ని చూపించింది. దీని కొరకు అందరికీ శుభాకాంక్షలు. చప్పట్లు కొట్టండి ఫర్వాలేదు. ధృడసంకల్పం– సంఘటనాశక్తి– స్మృతి శక్తి ద్వారా ఒక విషయాన్ని ప్రత్యక్షరుజువుగా చూసారు. అదేవిధంగా ఇక ముందు స్వ పరివర్తన కొరకు మిమ్మల్ని మీరు చూసుకోవాలి, మిమ్మల్ని మీరు మార్చుకోవాలి. ఒకవేళ వంగవలసివస్తే వంగాలే కానీ పరివర్తన నుండి స్వయం తొలగిపోకూడదు. ఇలా ధృడ సంకల్పం చేసి ప్రతి ఒక్కరికీ ఉదాహరణ అవ్వాలి. ఎందుకంటే అందరు సుపుత్రులు కదా! ప్రత్యక్ష ఉదాహరణ ఇవ్వటమే సుపుత్రుల పని.

15 రోజుల కొరకు బాప్‌దాదా హోమ్‌వర్క్ ఇచ్చారు, ఒక విషయం గురించి హోమ్‌వర్క్ ఇచ్చారు గుర్తుందా? సంకల్పంలో లేదా స్వప్నంలో కూడా దు:ఖం తీసుకోకుండా, దు:ఖం ఇవ్వకుండా ఉన్నవారు చేతులు ఎత్తండి? లేచి నిల్చోండి. కొందరు పాస్ మార్కులు పొందారు. కొన్ని మార్కులు కాదు, పాస్ మార్కులు తీసుకున్నవారు నిల్చోండి! మొదటి వరసలో వారు తీసుకోలేదా? మొదటి లైన్‌లో వారు ఎందుకు నిల్చోవటంలేదు? చేస్తే నిల్చోండి. దు:ఖం ఇవ్వకపోతే నిల్చోండి. స్వప్నంలో, సంకల్పంలో కూడా ఇవ్వకూడదు. వీరి కోసం చప్పట్లు కొట్టండి. డబల్ విదేశీయులు కూడా చేతులు ఎత్తారు. మంచిది. మంచిది. ఇదేవిధంగా అమరంగా ఉంటారు కదా! అమరభవ! అనే వరదానాన్ని గుర్తుంచుకోండి.

ఇప్పుడు బాప్‌దాదా చెప్పిన వ్యాయామం గుర్తు ఉంది కదా? రోజంతటిలో 5–5 నిమిషాలు అనేకసార్లు వ్యాయామం చేయాలి. చేశారా? వ్యాయామం చేసిన వారు చేతులెత్తండి. కొద్దిమందే చేతులెత్తారు. ఎందుకు? కొద్ది సమయమే చేశారా? ఎక్కువ సమయం చేయలేదా? అయితే

Created by Universal Document Converter

ఇప్పుడేమి చేస్తారు? తక్కువలో తక్కువగా చెప్పనా, తక్కువలో తక్కువ కనీసం 8 సార్లు అయినా రోజంతటిలో చేయగలరా? చేయగలరా? చేతులెత్తండి. చేస్తారా? చేస్తారా? మరలా సీజన్ మొదలైనప్పుడు బాప్‌దాదా ఫలితాన్ని అడుగుతారు. ఆ తర్వాత ఒక విషయం చెప్తాను, ఇప్పుడు చెప్పను. తర్వాత చెప్తాను. మధువనం వారు చేస్తారు కదా? మొదటి నెంబరు. ఈ సంవత్సరం లేదా ఈ సీజన్ నుండి మరలా సీజన్ వరకు చేయవలసిన హోమ్‌వర్క్ ఏమిటంటే తక్కువలో తక్కువ 8 సార్లు అయినా ఈ వ్యాయామాన్ని తప్పక చేయాలి. తప్పక చేయాలి, చూస్తాం అనకండి, చేయాల్సిందే. ఒకసారి మిస్ అయినా కానీ తర్వాత గంటలో అనేకసార్లు చేసి దానిని పూర్తి చేయాలి, ఆ తర్వాత నిద్రపోవాలి. నిద్రపోవాల్సింది తర్వాత. 8 సార్లు పూర్తి చేసి ఆ తర్వాత నిద్రపోవాలి. సరేనా టీచర్స్? విసనకర్రలు పట్టుకున్నారు, వేడిగా ఉందా? చాలామంచిది, టీచర్స్ యొక్క వాయుమండలం అంతటా స్వతహాగానే వ్యాపిస్తుంది. ఈరోజు బాప్‌దాదా అందరినీ చూడాలనుకుంటున్నారు, ఇప్పుడిప్పుడే చూడాలనుకుంటున్నారు కనుక ఇప్పుడు ఒక్క సెకనులో కంట్రోలింగ్ పవర్ మరియు రూలింగ్ పవర్ యొక్క సంస్కారాన్ని ప్రత్యక్షంలోకి తీసుకువచ్చి స్వరాజ్య సింహాసనంపై కూర్చోండి. రెండు మూడు నిముషాల కొరకు ఒక్క సెకనులో రాజ్యాధికారి స్థితిలో స్థితులైపోకండి. మంచిది.

నలువైపుల ఉన్న పిల్లల యొక్క ప్రియస్మృతుల ఉత్తరాలు మరియు వెనువెంట విజ్ఞాన సాధనాల ద్వారా పంపిన ప్రియస్మృతులు బాప్‌దాదాకి చేరుకున్నాయి. చాలామంది పిల్లలు తమ మనస్సు యొక్క సమాచారాన్ని కూడా వ్రాస్తున్నారు మరియు ఆత్మిక సంభాషణలో కూడా చెప్తున్నారు. బాప్‌దాదా అటువంటి పిల్లలందరికీ బదులు ఇస్తున్నారు – సత్యమైన మనస్సుకి యజమాని రాజీ. మనస్సుకి బాగా ప్రియమైన అటువంటి విశేష ఆత్మల కొరకు మనస్ఫూర్వక ఆశీర్వాదాలు. నలువైపుల ఉన్న వారు సమాచారం అంతా ఇస్తున్నారు వారందరికీ, అందరు చాలా మంచి ఉత్సాహ ఉల్లాసాలతో ప్లాన్స్ ఎవరైతే తయారుచేశారో వారందరికి బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు మరియు ముందుకు వెళ్తూ ఉండండి అని వరదానం ఇస్తున్నారు.

**నలువైపుల ఉన్న బాప్‌దాదా యొక్క కోట్లలో కొద్దిమంది, ఆ కొద్దిమందిలో కొద్దిమంది అయిన శ్రేష్ఠ భాగ్యవాన్ పిల్లలకు బాప్‌దాదా యొక్క విశేష ప్రియస్మృతులు. పిల్లలందరి ధైర్యం మరియు ఉత్సాహ ఉల్లాసాలకు శుభాకాంక్షలను ఇస్తున్నారు. ఇక ముందు తీవ్రపురుషార్థిగా అయ్యే, సమానత ఉంచుకునేటందుకు కోటానుకోట్ల, కోటానుకోట్ల రెట్లు ఆశీర్వాదాలను కూడా ఇస్తున్నారు. అందరి భాగ్యసితార సదా మెరుస్తూ ఉండాలి మరియు ఇతరుల భాగ్యాన్ని తయారుచేస్తూ ఉండాలి అని ఆశీర్వదిస్తున్నారు. నలువైపుల ఉన్న పిల్లలు తమ తమ స్థానాలలో వింటున్నారు మరియు చూస్తున్నారు కూడా ఆవిధంగా దూరంగా కూర్చున్న పిల్లలందరిని బాప్‌దాదా చూసి సంతోషిస్తున్నారు. చూస్తూ ఉండండి మరియు మధువనం యొక్క శోభను సదా పెంచండి. పిల్లలందరికీ మనస్ఫూర్వక ఆశీర్వాదాలతో పాటు నమస్తే.**

ప్రశ్నలు

**1.** స్వరాజ్యంలో ఒకే రాజ్యం అంటే ఏమిటి?

**2.** స్వరాజ్యంలో ఒకే ధర్మం ఏమిటి?

Created by Universal Document Converter

3. స్వరాజ్యంలో అఖండ సుఖం అంటే ఏమిటి?
4. స్వరాజ్యంలో అఖండ శాంతి అంటే ఏమిటి?
5. స్వరాజ్యాధికారి యొక్క సంపద ఏది?
6. తీవ్రపురుషార్థుల గుర్తులు ఏమిటి?
7. ఇతరుల బలహీన సంస్కారాల ప్రభావం మనపై పడకుండా ఉండాలంటే ఏం చేయాలి?

## సంగమయుగం యొక్క జీవన్ముక్తిస్థితిని అనుభవం చేసుకునేటందుకు అన్ని బరువులు లేదా బంధనాలను బాబాకి ఇచ్చేసి డబల్‌లైట్ అవ్వండి .... 15-10-07

ఈరోజు విశ్వరచయిత బాప్‌దాదా తన యొక్క మొదటి రచన అయిన అతి ప్రియమైన మరియు అదృష్టవంతులైన పిల్లలతో కలయిక జరుపుకుంటున్నారు. కొంతమంది పిల్లలు ఎదురుగా ఉన్నారు, నయనాలతో చూస్తున్నారు; మరికొంతమంది పిల్లలు హృదయంలో ఇమిడి ఉన్నారు. బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క మస్తకంలో మెరుస్తున్న మూడు భాగ్య సితారలను చూస్తున్నారు. మొదటి భాగ్యం - బాప్‌దాదా యొక్క శ్రేష్టపాలన, రెండవది - శిక్షకుని ద్వారా చదువు, మూడవది - సద్గురువు ద్వారా సర్వ వరదానాల యొక్క మెరుస్తున్న సితార. మీరందరు కూడా మీ మస్తకంలో మెరుస్తున్న సితారను అనుభవం చేసుకుంటున్నారు కదా! సర్వ సంబంధాలు బాబాతోనే అయినప్పటికీ జీవితంలో ఈ మూడు సంబంధాలు అవసరం మరియు ఈ మూడు సంబంధాలు ప్రియమైన, గారాభ పిల్లలైన మీ అందరికీ సహజంగా లభించాయి. లభించాయి కదా, నషా ఉంది కదా. ఓహో బాబా! ఓహో!!, ఓహో శిక్షకుడు! ఓహో!!, ఓహో సద్గురువు ఓహో!! అని మనస్సులో పాడుకుంటూ ఉంటున్నారు కదా, ప్రపంచంలోని వారైతే లౌకిక గురువు ద్వారా అంటే మహాత్మగా పిలవబడే వారి నుండి ఒక వరదానం పొందడానికి కూడా ఎంతో ప్రయత్నం చేస్తారు మరియు బాబా మిమ్మల్ని జన్మతోనే అన్ని వరదానాలతో సంపన్నం చేసారు. భగవంతుడు ఈవిధంగా మా పై బలిహారం అవుతారు అని కలలోనైనా ఆలోచించారా! భక్తులు భగవంతుని పాటలు పాడతారు కానీ భగవంతుడు ఎవరి పాటలు పాడతారు? అదృష్టవంత పిల్లలైన మీ యొక్క పాటలు పాడతారు.

ఇప్పుడు కూడా మీరందరు రకరకాల దేశాల నుండి ఏ విమానంలో వచ్చారు? స్థూల విమానాలలో వచ్చారా లేక పరమాత్మ ప్రేమ అనే విమానంలో అన్ని వైపుల నుండి చేరుకున్నారు. పరమాత్మని విమానం ఎంతో సహజంగా తీసుకువస్తుంది, ఏ కష్టం ఉండదు. అందరు పరమాత్మ ప్రేమ అనే విమానంలో వచ్చారు; శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. మొదటిసారి వచ్చిన వారైనా, చాలాకాలం నుండి వస్తున్నా కానీ బాప్‌దాదాకి ప్రతి ఒక్కరి యొక్క విశేషత తెలుసు. బాప్‌దాదాకి ఏ బిడ్డ అయినా కానీ అంటే చిన్న బిడ్డ అయినా, పెద్దవారైనా, మహావీరులైనా, పురుషార్థులైనా కానీ ప్రతి ఒక్కరు గారాభమైనవారే ఎందువలన? మీరు బాబాని వెతికారు కానీ బాబా దొరకలేదు, కానీ బాప్‌దాదా మీ ఒకొక్కరిని చాలా ప్రేమతో, దయతో, స్నేహంతో మూలమూలల నుండి వెతికారు. అంటే ప్రేమ ఉంది కనుకే వెతికారు కదా! ఎందుకంటే నా

Created by Universal Document Converter

3. స్వరాజ్యంలో అఖండ సుఖం అంటే ఏమిటి?
4. స్వరాజ్యంలో అఖండ శాంతి అంటే ఏమిటి?
5. స్వరాజ్యాధికారి యొక్క సంపద ఏది?
6. తీవ్రపురుషార్థుల గుర్తులు ఏమిటి?
7. ఇతరుల బలహీన సంస్కారాల ప్రభావం మనపై పడకుండా ఉండాలంటే ఏం చేయాలి?

## సంగమయుగం యొక్క జీవన్ముక్తిస్థితిని అనుభవం చేసుకునేటందుకు అన్ని బరువులు లేదా బంధనాలను బాబాకి ఇచ్చేసి డబల్‌లైట్ అవ్వండి .... 15-10-07

ఈరోజు విశ్వరచయిత బాప్‌దాదా తన యొక్క మొదటి రచన అయిన అతి ప్రియమైన మరియు అదృష్టవంతులైన పిల్లలతో కలయిక జరుపుకుంటున్నారు. కొంతమంది పిల్లలు ఎదురుగా ఉన్నారు, నయనాలతో చూస్తున్నారు; మరికొంతమంది పిల్లలు హృదయంలో ఇమిడి ఉన్నారు. బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క మస్తకంలో మెరుస్తున్న మూడు భాగ్య సితారలను చూస్తున్నారు. మొదటి భాగ్యం - బాప్‌దాదా యొక్క శ్రేష్టపాలన, రెండవది - శిక్షకుని ద్వారా చదువు, మూడవది - సద్గురువు ద్వారా సర్వ వరదానాల యొక్క మెరుస్తున్న సితార. మీరందరు కూడా మీ మస్తకంలో మెరుస్తున్న సితారను అనుభవం చేసుకుంటున్నారు కదా! సర్వ సంబంధాలు బాబాతోనే అయినప్పటికీ జీవితంలో ఈ మూడు సంబంధాలు అవసరం మరియు ఈ మూడు సంబంధాలు ప్రియమైన, గారాభ పిల్లలైన మీ అందరికీ సహజంగా లభించాయి. లభించాయి కదా, నషా ఉంది కదా. ఓహో బాబా! ఓహో!!, ఓహో శిక్షకుడు! ఓహో!!, ఓహో సద్గురువు ఓహో!! అని మనస్సులో పాడుకుంటూ ఉంటున్నారు కదా, ప్రపంచంలోని వారైతే లౌకిక గురువు ద్వారా అంటే మహాత్మగా పిలవబడే వారి నుండి ఒక వరదానం పొందడానికి కూడా ఎంతో ప్రయత్నం చేస్తారు మరియు బాబా మిమ్మల్ని జన్మతోనే అన్ని వరదానాలతో సంపన్నం చేసారు. భగవంతుడు ఈవిధంగా మా పై బలిహారం అవుతారు అని కలలోనైనా ఆలోచించారా! భక్తులు భగవంతుని పాటలు పాడతారు కానీ భగవంతుడు ఎవరి పాటలు పాడతారు? అదృష్టవంత పిల్లలైన మీ యొక్క పాటలు పాడతారు.

ఇప్పుడు కూడా మీరందరు రకరకాల దేశాల నుండి ఏ విమానంలో వచ్చారు? స్థూల విమానాలలో వచ్చారా లేక పరమాత్మ ప్రేమ అనే విమానంలో అన్ని వైపుల నుండి చేరుకున్నారు. పరమాత్మని విమానం ఎంతో సహజంగా తీసుకువస్తుంది, ఏ కష్టం ఉండదు. అందరు పరమాత్మ ప్రేమ అనే విమానంలో వచ్చారు; శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. మొదటిసారి వచ్చిన వారైనా, చాలాకాలం నుండి వస్తున్నా కానీ బాప్‌దాదాకి ప్రతి ఒక్కరి యొక్క విశేషత తెలుసు. బాప్‌దాదాకి ఏ బిడ్డ అయినా కానీ అంటే చిన్న బిడ్డ అయినా, పెద్దవారైనా, మహావీరులైనా, పురుషార్థులైనా కానీ ప్రతి ఒక్కరు గారాభమైనవారే ఎందువలన? మీరు బాబాని వెతికారు కానీ బాబా దొరకలేదు, కానీ బాప్‌దాదా మీ ఒకొక్కరిని చాలా ప్రేమతో, దయతో, స్నేహంతో మూలమూలల నుండి వెతికారు. అంటే ప్రేమ ఉంది కనుకే వెతికారు కదా! ఎందుకంటే నా

Created by Universal Document Converter

యొక్క ప్రతి బిడ్డ ఏ విశేషత లేకుండా ఉండదు అని బాబాకి తెలుసు. ఏదో విశేషతయే మిమ్మల్ని తీసుకువచ్చింది. గుప్తరూపంలో వచ్చిన బాబాని గ్రహించారు, నా బాబా అన్నారు, అంటే కనీసం ఈ విశేషత అయినా ఉంది కదా! అందరూ నా బాబా అంటారు కదా! నా బాబా కాదు, నీ బాబా అనేవారు ఎవరైనా ఉన్నారా? ఉన్నారా ఎవరైనా? అందరూ నా బాబా అనే అంటారు అంటే విశేషమైన వారు కదా! పెద్ద పెద్ద వైజ్ఞానికులు, పెద్ద పెద్ద విశేష వ్యక్తులు తెలుసుకోలేకపోయారు కానీ మీరందరు తెలుసుకున్నారు, మీ వారిగా చేసుకున్నారు కదా! బాబా కూడా తన వారిగా చేసుకున్నారు. ఈ సంతోషంలో పాలింపబడుతూ ఎగురుతూ ఉన్నారు కదా! ఎగురుతున్నారు, నడవటం లేదు, ఎగురుతున్నారు ఎందుకంటే నడిచేవారు బాబా వెంట ఇంటికి వెళ్ళలేరు. ఎందుకంటే బాబా ఎగిరేవారు కనుక నడిచేవారు వెంట ఎలా వెళ్ళగలరు!

అందువలన బాబా పిల్లలందరికీ ఏ వరదానం ఇస్తున్నారు? ఫరిస్తా స్వరూప భవ! ఫరిస్తా ఎగురుతుంది కానీ నడవదు. మీరందరు కూడా ఎగిరేకళ గలవారే కదా? అవునా? ఎగిరేకళలో ఉన్నవారు చేతులెత్తండి? లేక అప్పుడప్పుడు నడిచేకళ, అప్పుడప్పుడు ఎగిరేకళ ఉంటుందా? లేదు కదా? సదా ఎగిరేవారు, డబల్‌లైట్ కదా? ఎందుకు? ఆలోచించండి, బాబా మీ అందరి నుండి గ్యారంటీ తీసుకున్నారు, ఒకవేళ మనస్సులో కానీ, బుద్ధిలో కానీ ఏ రకమైన బరువు ఉన్నా బాబాకి ఇచ్చేయండి, బాబా తీసుకునేటందుకే వచ్చారు. బాబాకి బరువు ఇచ్చేసారా లేదా కొద్దికొద్దిగా జాగ్రత్త చేసి ఉంచు కుంటున్నారా? తీసుకునేవారు తీసుకుంటున్నప్పుడు ఇచ్చేవారు ఆలోచించ వలసిన అవసరం ఏముంది? 63 జన్మల నుండి బరువునెత్తే అలవాటు అయిపోయింది అందువలన కొంతమంది పిల్లలు అనుకోవటం లేదు కానీ అలవాటు కారణంగా బలహీనం అయిపోతున్నాము అని అంటున్నారు. ఇప్పుడైతే బలహీనంగా లేరు కదా! బలహీనంగా ఉన్నారా లేదా గట్టిగా ఉన్నారా? ఎప్పుడు బలహీనంగా కాకూడదు. గట్టిగా ఉండాలి. శక్తులు గట్టిగా ఉన్నారా లేదా బలహీనంగా ఉన్నారా? గట్టిగా ఉన్నారు కదా? ముందు కూర్చున్నారు అంటే ఏమిటి? గట్టిగా ఉన్నట్లే కదా! బరువు పెట్టుకోవటం ఇష్టమనిపిస్తుందా? బరువుపై మనస్సు తగుల్కుంటుందా? వదిలేయండి, వదిలేస్తే వదిలిపోతాయి, వదలకపోతే వదలవు. బరువు వదిలివేయడానికి సాధనం – ధృడసంకల్పం. కొంతమంది పిల్లలు ధృఢసంకల్పం అయితే చేస్తున్నాము కానీ, కానీ.... అని అంటున్నారు, దానికి కారణం ఏమిటి? ధృడసంకల్పం చేస్తున్నారు కానీ చేసిన ధృడసంకల్పాన్ని రివైజ్ చేయటంలేదు. మాటిమాటికి మనస్సులో రివైజ్ చేసుకోండి మరియు బరువు అంటే ఏమిటి, డబల్‌లైట్ స్థితి యొక్క అనుభవం ఏమిటి! అని అనుభవం చేసుకోండి. ఇప్పుడు అనుభూతి కోర్స్‌పై మరింత ధ్యాస పెట్టండి. చెప్తున్నారు మరియు ఆలోచిస్తున్నారు కానీ బరువు అంటే ఏమిటి మరియు డబల్‌లైట్ స్థితి అంటే ఏమిటి? అనేది మనస్సుతో అనుభవం చేసుకోండి మరియు రెండింటి తేడాను ఎదురుగా ఉంచుకోండి ఎందుకంటే ఇప్పటి సమయం యొక్క సమీపత అనుసారంగా బాప్‌దాదా ప్రతి ఒక బిడ్డలో ఏమి చూడాలనుకుంటున్నారు? ఏది చెప్తున్నారో అది చేసి చూపించాలి. ఏది ఆలోచిస్తున్నారో అది స్వరూపంలోకి తీసుకురావాలి. ఎందుకంటే ముక్తి మరియు జీవన్ముక్తి అనేవి బాబా యొక్క వారసత్వం లేదా జన్మసిద్ధ అధికారం. రండి, వచ్చి ముక్తి జీవన్ముక్తి యొక్క వారసత్వాన్ని పొందండి అని అందరినీ ఆహ్వానిస్తారు కదా! కనుక మిమ్మల్ని మీరు అడగండి – ముక్తిని ముక్తిధామంలో అనుభవం చేసుకోవాలా లేదా జీవన్ముక్తిని సత్యయుగంలో

Created by Universal Document Converter

అనుభవం చేసుకోవాలా లేక ఇప్పుడు సంగమయుగంలో ముక్తి, జీవన్ముక్తి యొక్క సంస్కారాన్ని తయారు చేసుకోవాలా? ఎందుకంటే మీరు చెప్తున్నారు కదా, ఇప్పుడు మేము ఈశ్వరీయ సంస్కారాలతో దైవీ ప్రపంచాన్ని తయారు చేస్తున్నాము అని. మీ సంస్కారాలతో క్రొత్త ప్రపంచాన్ని తయారు చేస్తున్నారు అంటే ఇప్పుడు ఈ సంగమయుగంలోనే ముక్తి, జీవన్ముక్తి యొక్క సంస్కారాలు ప్రత్యక్షం అవ్వాలి కదా! కనుక పరిశీలించుకోండి - మనస్సు మరియు బుద్ధి సర్వబంధనాల నుండి ముక్తి అయ్యాయా? ఎందుకంటే బ్రాహ్మణజీవితంలో వెనుకటి జీవితంలోని అనేక విషయాల యొక్క బంధనాల నుండి ముక్తి అయ్యారు కానీ అన్ని బందనాల నుండి ముక్తి కానీ అన్ని బంధనాల నుండి ముక్తి అయ్యారా లేదా ఇప్పుడు కూడా కొన్ని, కొన్ని బంధనాలు బంధిస్తున్నాయా? ముక్తి, జీవన్ముక్తిని అనుభవం చేసుకోవటమే ఈ బ్రాహ్మణజీవితం యొక్క శ్రేష్టత, ఎందుకంటే సత్యయుగంలో జీవన్ముక్తి, జీవనబంధన రెండింటి జ్ఞానం ఉండదు. కానీ ఇప్పుడు జీవనబంధన అంటే ఏమిటి, జీవన్ముక్తి అంటే ఏమిటి అనేది అనుభవం చేసుకోవచ్చు ఎందుకంటే మీ అందరి ప్రతిజ్ఞ, అందరూ చాలాసార్లు ప్రతిజ్ఞ చేసారు, ఏమి ప్రతిజ్ఞ చేసారో జ్ఞాపకం కదా? ఎవరినైనా మీ ఈ బ్రాహ్మణజీవితం యొక్క లక్ష్యం ఏమిటి? అని అడిగితే ఏమి జవాబు చెప్తారు? బాబా సమానంగా అవ్వాలి అని అంటారు. పక్కాయే కదా? బాబా సమానంగా అవ్వాలి కదా? కొద్దికొద్దిగా అవ్వాలా? సమానంగా అవ్వాలి కదా? అవ్వాలా సమానంగా? కొద్దిగా తయారైతే చాలా? అప్పుడు దానిని సమానం అని అనరు కదా! అయితే బాబా ముక్తుడా లేదా బంధనుడా? 1. ఒకవేళ ఏవిధమైన బంధన అంటే దేహం యొక్క బంధన, దేహసంబంధాల యొక్క బంధన, తల్లి, తండ్రి, బంధువు, సఖుడు ఈ సంబంధాలే కాదు, దేహంతో పాటు కర్మేంద్రియాలతో కూడా ఏదైతే సంబందం ఉందో, ఆ కర్మేంద్రియాల సంబంధం యొక్క బంధన, అలవాటు యొక్క బంధన, స్వభావం యొక్క బంధన, పాత సంస్కారాల బంధన ఇలా ఏది ఉన్నా కానీ బాబా సమానంగా ఎలా అయినట్లు? బాబా సమానంగా అవ్వాలి అని రోజూ ప్రతిజ్ఞ చేస్తున్నారు. చేతులు ఎత్తిస్తే కూడా అందరు ఏమి చెప్తారు? లక్ష్మీనారాయణులు అవ్వాలి అంటారు. బాప్‌దాదా అయితే సంతోషిస్తున్నారు, ప్రతిజ్ఞలైతే చాలా మంచిమంచివి చేస్తున్నారు కానీ ప్రతిజ్ఞ యొక్క లాభం పొందటంలేదు. ప్రతిజ్ఞ మరియు లాభం రెండింటి సమానత తెలుసుకోవటం లేదు. ప్రతిజ్ఞల యొక్క ఫైల్ అయితే బాప్‌దాదా దగ్గర చాలా, చాలా, చాలా పెద్దది ఉంది. అందరి ఫైల్స్ ఉన్నాయి. ప్రతిజ్ఞల యొక్క ఫైల్‌తో పాటు వాటి లాభం యొక్క ఫైల్ ఈ రెండింటి సమానత ఉంటే ఎంత బావుంటుంది!

సెంటర్స్ యొక్క టీచర్స్ కూర్చున్నారు కదా! సెంటర్ నివాసీయులు కూడా కూర్చున్నారు కదా? సమానంగా అయ్యేవారు కదా! సేవాకేంద్ర నివాసీయులు, నిమిత్తమైన పిల్లలు సమానంగా ఉండాలి కదా! అలా ఉన్నారా? ఉన్నారు కూడా కానీ అప్పుడప్పుడు కొద్దికొద్దిగా తుంటరివారు అయిపోతున్నారా? బాప్‌దాదా అయితే పిల్లలందరి యొక్క మొత్తం రోజంతటి పరిస్థితి మరియు నడవడిక చూస్తూ ఉంటారు. వతనంలో ఉన్నప్పుడు మీ దాదీ కూడా చూసేవారు, దాదీ కూడా ఏమన్నారో తెలుసా? బాబా ఇలా కూడా ఉంటుందా? అన్నారు. ఇలా జరుగుతుంటే, ఇలా చేస్తుంటే నీవు చూస్తూ ఉంటావా? అన్నారు. మీ దాదీ ఏం చూసారో విన్నారు కదా! ఇప్పుడు బాప్‌దాదా తన యొక్క ఒక్కొక్క బిడ్డ ముక్తి, జీవన్ముక్తి యొక్క వారసత్వానికి అధికారిగా అవ్వటం

Created by Universal Document Converter

చూడాలనుకుంటున్నారు ఎందుకంటే వారసత్వం ఇప్పుడే లభిస్తుంది. సత్యయుగంలో అయితే సహజ జీవితం ఉంటుంది. ఇప్పటి అభ్యాసమే అక్కడ సహజ జీవితం ఉంటుంది కానీ ఈ సంగమయుగంలోనే వారసత్వానికి అధికారిగా అవ్వాలి. అందువలనే బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు, ప్రతి ఒక్కరు స్వయాన్ని పరిశీలించుకోండి, ఒకవేళ ఏదైనా బంధన ఉంటే దానికి కారణం ఏమిటి అనేది ఆలోచించండి. కారణం ఆలోచించండి మరియు కారణంతో పాటు నివారణ కూడా ఆలోచించండి. బాప్‌దాదా నివారణను అనేకసార్లు రకరకాల రూపాలతో చెప్పారు. సర్వశక్తుల వరదానాన్ని ఇచ్చారు, సర్వగుణాల ఖజానాను ఇచ్చారు, ఖజానాను ఉపయోగిస్తే ఖజానా పెరుగుతుంది. అందరి దగ్గర ఖజానా అయితే ఉన్నట్లుగా బాప్‌దాదా చూసారు. ప్రతి ఒక్కరి స్టాక్ కూడా చూస్తున్నారు. బుద్ధియే స్టాక్‌రూమ్. స్టాక్ అందరికీ ఉంది కానీ ఖజానాలను సమయానికి ఉపయోగించటంలేదు. అవును, ఇది చేయకూడదు, ఇది చేయాలి అని కేవలం పాయింట్ రూపంలోనే ఆలోచిస్తున్నారు. పాయింట్ రూపంలో ఉపయోగిస్తున్నారు, ఆలోచిస్తున్నారు కానీ పాయింట్‌గా (బిందువుగా) అయ్యి పాయింట్‌ని ఉపయోగించటంలేదు. అందువలన ఆ పాయింట్ పాయింట్‌గా ఉండిపోతుంది, పాయింట్‌గా అయ్యి ఉపయోగిస్తే నివారణ జరుగుతుంది. ఇది చేయకూడదు అని అంటున్నారు మరలా మర్చిపోతున్నారు కూడా! చెప్తున్నారు మరియు మర్చిపోతున్నారు కూడా. చెప్పిన ఈ విధి ఎంత సహజమైనది! సంగమ యుగంలో కేవలం బిందువుతోనే అద్భుతం, కేవలం బిందువుని ఉపయోగించండి, మరే గుర్తులూ అవసరం లేదు. మూడు బిందువులను ఉపయోగించండి. ఆత్మ బిందువు, బాబా బిందువు మరియు డ్రామా బిందువు. ఈ మూడు బిందువులను ఉపయోగిస్తే బాబా సమానంగా అవ్వటం ఏమీ కష్టం కాదు. పెట్టాలనుకునేది బిందువే కానీ పెట్టేటప్పుడు చేయి కదులుతుంది అప్పుడు అది ప్రశ్నార్థకం అయినా అయిపోతుంది లేదా ఆశ్చర్యార్థకం అయినా అయిపోతుంది. వ్రాసేటప్పుడు అయితే చేయి కదులుతుంది కానీ ఇక్కడ బుద్ధి కదులుతుంది. లేకపోతే మూడు బిందువులను జ్ఞాపకం ఉంచుకోవటంలో కష్టం ఏమి ఉంది? ఉందా కష్టం? బాప్‌దాదా మరొక సహజయుక్తి కూడా చెప్పారు, అది ఏమిటి? "ఆశీర్వాదాలు ఇవ్వండి మరియు ఆశీర్వాదాలు తీసుకోండి". మంచిది, యోగం శక్తిశాలిగా కుదరటం లేదు, ధారణ తక్కువగా ఉంటుంది, ఉపన్యాసం చెప్పే ధైర్యం లేదు అయినా కానీ ఆశీర్వాదాలు ఇవ్వండి మరియు ఆశీర్వాదాలు తీసుకోండి. ఈ ఒక విషయం చేయండి మిగిలిన అన్ని విషయాలు వదిలేయండి. ఆశీర్వాదాలు ఇవ్వాలి మరియు ఆశీర్వాదాలు తీసుకోవాలి. 2. ఏది ఏమైనా, ఎవరు ఏమి ఇచ్చినా కానీ నేను ఆశీర్వాదాలు ఇవ్వాలి మరియు ఆశీర్వాదాలు తీసుకోవాలి. ఈ ఒక్క విషయాన్ని పక్కా చేసుకోండి దీనిలో అన్ని విషయాలు వచ్చేస్తాయి. ఆశీర్వాదాలు ఇస్తూ మరియు తీసుకుంటూ ఉంటే దీనిలో గుణాలు మరియు శక్తులు రావా? స్వతహాగానే వచ్చేస్తాయి కదా! ఒకే లక్ష్యం పెట్టుకోండి, చేసి చూడండి, ఒకరోజు అభ్యాసం చేసి చూడండి, ఆ తర్వాత వారం రోజులు అభ్యాసం చేసి చూడండి, మిగిలిన అన్ని విషయాలు బుద్ధిలో ఉండకపోయినా కానీ ఒక్క విషయం అయితే ఉంటుంది కదా! ఏమైపోయినా కానీ ఆశీర్వాదాలు ఇవ్వాలి మరియు తీసుకోవాలి. ఇది చేయగలరా, లేదా? చేయగలరా? మీరు వెళ్ళిన తర్వాత ఈ విషయాన్ని ప్రయత్నించి చూడండి. దీని ద్వారా అందరూ స్వతహాగానే యోగయుక్తులు అయిపోతారు. ఎందుకంటే వ్యర్థకర్మ చేయలేదు అంటే యోగయుక్తులు అయిపోయినట్లే కదా!

Created by Universal Document Converter

కానీ ఆశీర్వాదాలు ఇవ్వాలి మరియు ఆశీర్వాదాలు తీసుకోవాలి అని లక్ష్యం పెట్టుకోండి. ఎవరు ఏమి ఇచ్చినా, శాపం కూడా లభిస్తుంది, క్రోధం యొక్క విషయాలు కూడా వస్తాయి ఎందుకంటే ప్రతిజ్ఞ చేసారు కదా, మీరు ప్రతిజ్ఞ చేసినప్పుడు మాయ కూడా వింటుంది కనుక అది కూడా తన పని తను చేస్తుంది కదా! మాయాజీత్‌గా అయిపోయినప్పుడు ఏమీ చేయదు కానీ ఇప్పుడు మాయాజీత్‌గా అవుతూ ఉన్నారు కనుక అది తన పని తను చేస్తుంది కానీ నేను ఆశీర్వాదాలు ఇవ్వాలి మరియు ఆశీర్వాదాలు తీసుకోవాలి అనుకోండి. ఇది జరుగుతుందా? జరుగుతుందా? అవుతుంది అనేవారు చేతులు ఎత్తండి! మంచిది, శక్తులు చేతులు ఎత్తండి? అలాగే అవుతుంది. అన్ని వైపుల టీచర్స్ వచ్చారు కదా! మీరు మీ మీ దేశాలకు వెళ్ళిన తర్వాత మొదట అందరిచే ఒక వారం రోజులు ఈ హోమ్‌వర్క్ చేయించండి మరియు ఫలితం పంపించండి. క్లాస్‌కి వచ్చేవారి సంఖ్య ఎంత, ఎంతమంది ఓ.కెగా ఉన్నారు, ఎంతమంది కొంచెం బలహీనంగా ఉన్నారు మరియు ఎంతమంది ఫక్కాగా ఉన్నారు ఇలా క్లుప్తంగా ఓ.కె మధ్యలో లైన్ పెట్టి సమాచారాన్ని పంపాలి. ఇంతమంది ఓ.కె మరియు ఇంతమంది ఓ.కె మధ్యలో గీత అంటే కొంచెం బలహీనంగా ఉన్నారు అని వ్రాసి పంపండి. డబల్‌విదేశీయులు వచ్చారు, డబల్‌పని చేస్తారు కదా! ఒక వారం రోజుల ఫలితాన్ని పంపించాలి ఆ తర్వాత బాప్‌దాదా చూస్తారు. సహజమే కదా, కష్టం కాదు కదా! మాయ వస్తుంది, మీరు అంటారు, బాబా నాకు ఇంతకుముందు ఎప్పుడు రాలేదు, ఇప్పుడు వచ్చేసింది అని; అది వస్తుంది కానీ ధృడనిశ్చయం పెట్టుకున్నవారికి విజయం నిశ్చితం. ధృడతకు ఫలం - సఫలత. సఫలత రాకపోవడానికి కారణం - ధృడత యొక్క లోపం. ధృడతకు సఫలత లభించవలసిందే.

డబల్ విదేశీయులు మొదటి నెంబర్ పొందాలి. డబల్‌విదేశీయులు అంటే డబల్ కదా కనుక అద్భుతం చేసి చూపించాలి. విదేశాల నుండి ఎంతమంది వచ్చారు? (90 దేశాల నుండి, 300 సెంటర్స్ వారు వచ్చారు) 90 దేశాల వారు అద్భుతం చేస్తారు కదా? 90 దేశాల విదేశీయులు మరియు 10 మంది భారతదేశీయులను కలిపితే 100 అయిపోతుంది కదా! మరయితే చేస్తారా? వచ్చిన వారందరూ కూడా ఏది ఏమైనా కానీ చేసి చూపించాలి. ఇంత ధృడంగా ఉన్నారా లేక చూస్తాము, ప్రయత్నిస్తాము... అని అనేవారు ఎవరైనా ఉన్నారా? ప్రయత్నిస్తాము అనేవారు చేతులెత్తండి! ఎవరూ లేరు. అయితే శుభాకాంక్షలు, చప్పట్లు కొట్టండి. దాదీలు ఎక్కడ ఉన్నారు? పక్కాయేనా! మంచిది. ఎందుకంటే మామూలుగా కూడా డబల్‌విదేశీయులు ఏది ఆలోచిస్తారో అది చేసే సంస్కారం ఉంటుంది దానిని ఈ కార్యంలో ఉపయోగించాలి. విశేషంగా సహనశక్తి యొక్క వరదానం తీసుకుని వెళ్ళండి. బాప్‌దాదా సమయానుసారం పిల్లల యొక్క ఒక దృశ్యాన్ని చూసారు, పిల్లల దృశ్యాలు బాబా చూస్తూ ఉంటారు కదా అయితే ఏమి చూసి ఉంటారు! పిల్లలు చాలా బాగా సహించారు దానికి బాప్‌దాదా ఓహో, ఓహో అంటున్నారు. చాలా మంచిది, చాలా మంచిది అంటూ చూస్తున్నారు కానీ తర్వాత ఏం చేశారు? సహించారు, పాస్ అయిపోయారు కానీ ఆ తర్వాత ఇముడ్చుకునేశక్తి తక్కువగా ఉన్న కారణంగా ఇముడ్చుకోలేకపోయారు కదా, అక్కడక్కడ వర్ణన చేశారు. ఇముడ్చుకునే శక్తి లేదు, సహించే శక్తి ఉంది, పాత్రను బాగా అభినయించారు కానీ ఇముడ్చుకునేశక్తి లోపంగా ఉన్న కారణంగా ఇలా జరిగింది, అలా జరిగింది అని వర్ణించారు అంటే పోగొట్టుకున్నట్లే కదా! కనుక ఇలా చేయకూడదు. బాప్‌దాదా పిల్లల యొక్క చాలా దృశ్యాలు

Created by Universal Document Converter

చూస్తూ ఉంటారు. మొదట చప్పట్లు మ్రోగిస్తారు ఆ తర్వాత శాంతి అయిపోతారు అలా చేయకూడదు. సహనశక్తి, ఇముడ్చుకునేశక్తి ఇలా అన్ని శక్తులకు పరస్పరం సంబంధం ఉంటుంది. అందువలనే బాబాని సర్వశక్తివంతుడు అని అన్నారు కానీ శక్తివంతుడు అని అనలేదు. మీ అందరి బిరుదు కూడా మాస్టర్ సర్వశక్తివంతులా, శక్తివంతులా? సర్వశక్తులకు పరస్పరం సంబంధం ఉంది అందువలన ఈ ధ్యాస పెట్టుకోండి. మంచిది. డబల్‌విదేశీయులు తమ, తమ స్థానాలలో వృద్ధి చేశారు దానికి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. దయాహృదయులయ్యే పాత్రను ప్రత్యక్షంలో బాగా అభినయిస్తున్నారు. బాప్‌దాదా దగ్గరికి సమాచారం వస్తూ ఉంటుంది. బాప్‌దాదా ఇప్పుడు కూడా విన్నారు, ఆఫ్రికా మరియు రష్యా రెండు వైపుల ఏవైతే స్థానాలు మిగిలి పోయాయో వాటికి మంచిగా సందేశం ఇస్తున్నారు మరియు భారతదేశంలో కూడా ప్రతి వర్గం వారు మంచి ధైర్యంతో, ఉల్లాసంతో తమ తమ వర్గాల వైపు నుండి దయాహృదయులై ఆత్మలకు సందేశం ఇచ్చేటువంటి, పరిచయం ఇచ్చేటువంటి మరియు సంబంధం జోడించేటువంటి కార్యాన్ని చాలా మంచి ఉత్సాహ, ఉల్లాసాలతో చేస్తున్నారు. దీనికి కూడా బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. చప్పట్లు కొట్టండి కానీ ఎలా అయితే దీనికి చప్పట్లు కొట్టారో అలాగే బాప్‌దాదా ఇప్పుడు 6 నెలలు ఇస్తున్నాను ఎందుకంటే ఇప్పుడు సీజన్ ప్రారంభం కానున్నది కదా, కనుక 6 నెలలు అంటే ఎక్కువ సమయమే ఇస్తున్నాను. సేవ ఎలా అయితే ఉత్సాహ, ఉల్లాసాలతో చేస్తున్నారో అదేవిధంగా స్వయం పట్ల కూడా సేవ అంటే స్వసేవ మరియు విశ్వసేవ చేయాలి. స్వసేవ అంటే స్వయాన్ని పరిశీలించుకోవాలి మరియు బాబా సమానంగా తయారుచేసుకోవాలి. ఏ లోపం లేదా బలహీనతను అయినా కానీ బాబాకి ఇచ్చేయండి, మీ వద్ద ఎందుకు ఉంచుకున్నారు, అది బాబాకి ఇష్టమని పించడం లేదు. బలహీనత ఎందుకు ఉంచుకుంటున్నారు? ఇచ్చేయండి. ఇచ్చే సమయంలో చిన్న పిల్లలుగా అయిపోండి. ఎలా అయితే చిన్నపిల్లలు ఏదైనా వస్తువుని జాగ్రత్త చేయలేకపోతే లేదా ఏదైనా వస్తువు ఇష్టమని పించకపోతే ఏం చేస్తారు? ఇది మీరు తీసేసుకోండి అని అమ్మానాన్నలకు ఇచ్చేస్తారు కదా! అలాగే ఏ రకమైన బరువు లేదా బంధన ఇష్టమనిపించకపోతే, ఎందుకంటే బాప్‌దాదా చూస్తున్నారు, ఒకవైపు ఇది మంచిది కాదు, సరి అయినది కాదు అని అనుకుంటున్నారు, ఏమి చేయము, ఎలా చేయము, ఇది మంచిది కాదు అంటున్నారు మరలా మరోవైపు వాటిని జాగ్రత్త చేసి ఉంచుకుంటున్నారు అంటే దీనిని ఏమంటారు? మంచిది అంటారా? మంచిది కాదు కదా! మీరు ఎలా అవ్వాలి? చాలా మంచిగా కావాలి కదా! కేవలం మంచిగా కూడా కాదు, చాలా మంచిగా అవ్వాలి. కనుక ఇలాంటి విషయం ఏదైనా ఉంటే బాబాకి ఇచ్చేయండి మరియు ఒకవేళ అది మరలా వచ్చేస్తే తాకట్టు వస్తువుగా భావించి తిరిగి ఇచ్చేయండి. తాకట్టు వస్తువుని నాది అనుకోరు కదా! ఎందుకంటే అది మీరు బాబాకి ఇచ్చేసారు అంటే బాబా వస్తువు అయిపోయింది, బాబా వస్తువైనా లేదా ఇతరుల వస్తువు ఏదైనా మీ దగ్గరికి పొరపాటుగా వస్తే దానిని అలమారాలో పెట్టుకుంటారా? పెట్టుకుంటారా? తీసేస్తారు కదా! ఎలా అయినా దానిని తీసేస్తారు, ఉంచుకోరు కదా! జాగ్రత్త చేయరు కదా! కనుక బాబాకి ఇచ్చేయండి. బాబా తీసుకోవడానికే వచ్చారు. ఇవ్వడానికి మీ దగ్గర మరేమీ కూడా లేవు, ఇవయితే ఇవ్వగలరు కదా! ఇవి జిల్లేడు పూలు, వీటిని ఇచ్చేయండి. వీటిని జాగ్రత్త చేసి ఉంచు కోవటం ఇష్టమనిపిస్తుందా? ఇప్పుడు ఎలా అయితే ఉత్సాహంతో సేవ చేస్తున్నారో, రష్యా యొక్క సమాచారం కూడా విన్నారు మరియు ఆఫ్రికా యొక్క సమాచారం

Created by Universal Document Converter

కూడా విన్నారు, ఇతరుల సమాచారం కూడా వింటూ ఉంటారు, అందరు చేస్తున్నారు. అలాగే ఇప్పుడు విశేషంగా స్వయం కొరకు 6 నెలల సమయాన్ని ఇస్తున్నాను. ఇప్పుడైతే చూశారు కదా, 3. బాప్‌దాదా చాలా సమయం నుండి రెండు మాటలు మాటిమాటికి రివైజ్ చేయించారు, ఆ రెండు మాటలు ఏవి? అకస్మాత్తు మరియు ఎవరెడీ (సదా తయారుగా ఉండాలి). జ్ఞాపకం ఉన్నాయి కదా! ఉన్నాయా? చాలా మంచిది. మీ చంద్రమణి దాదీ అకస్మాత్తుగా వెళ్ళిపోయారు కదా, జ్ఞాపకం ఉందా? ఆమె శరీరం వదిలేసి ఇప్పుడు ఎంత సమయం అయ్యింది (10 సంవత్సరాలు అయ్యింది) ఆ తర్వాత ఎంతమంది అకస్మాత్తుగా వెళ్ళిపోయారు? మీ దాదీ ఎలా వెళ్ళిపోయారు? అకస్మాత్తుగా వెళ్ళిపోయారు కదా! దాదీపై ప్రేమ ఉంది కదా కనుక దాదీ జ్ఞాపకం వచ్చినప్పుడు అకస్మాత్తు అనే పాఠాన్ని జ్ఞాపకం చేసుకోండి. 4.దాదీ తన లక్ష్యాన్ని పూర్తి చేసుకుని వెళ్ళిపోయారు, మామూలుగా వెళ్ళిపోలేదు. ఆమెకు కర్మాతీతం అనే సర్టిఫికెట్ లభించింది, కర్మేంద్రియాలు కూడా ఆకర్షణ యొక్క బంధనలో బంధించలేదు, సాక్షి అయ్యి కర్మేంద్రి యాలను శీతలం చేసుకున్నారు. ఏ ఆకర్షణ ఆకర్షించలేదు, కర్మేంద్రియాలు ఆకర్షించలేదు, ఏ ఆత్మపై మోహం ఆకర్షించలేదు. నిర్మోహి మరియు నష్టోమోహ అయ్యారు. కొంతమంది వెళ్ళిపోతూ, వెళ్ళిపోతూ ఫలానా, ఫలానా వారు అని కలవరిస్తూంటారు కానీ దాదీ నష్టోమోహ స్మృతిస్వరూపంలో వెళ్ళిపోయారు, కర్మేంద్రియజీత్ అయ్యి వెళ్ళారు. ఏ కర్మేంద్రియం తన వైపుకి, దు:ఖం యొక్క అలలోకి ఆకర్షించలేదు. దాదీ అనగానే దాదీ జ్ఞాపకం వస్తారు కదా, రావాలి కూడా ఎందుకంటే మొదటి నెంబర్ కదా! మొదటి నెంబర్ కనుకే విజయం పొందారు కదా! కానీ ఎప్పుడైనా దాదీ జ్ఞాపకం వచ్చినప్పుడు కేవలం చిత్రం చూడటం కాదు కానీ నేను కూడా ఎవరెడీయేనా? అకస్మాత్తు అనే పాఠం నాకు కూడా జ్ఞాపకం ఉందా? ఇప్పుడిప్పుడే నేను కూడా అకస్మాత్తుగా వెళ్ళిపోవలసి వస్తే నష్టోమోహగా, ప్రకృతిజీత్‌గా అయ్యానా? అనేది చూసుకోండి. దాదీ యొక్క ఈ బహుమతి అందరూ మీ దగ్గర ఉంచుకోండి. మంచిది.

నలువైపుల నుండి వచ్చిన ఉత్తరాలు, సందేశాలు, ఈ మెయిల్స్ అన్నీ బాప్‌దాదా దగ్గరికి చేరుకున్నాయి. అందరూ స్వయంగా రాలేకపోయినా కానీ తమ ప్రేమను ఉత్తరాల ద్వారా, ఈ మెయిల్స్ ద్వారా పంపించారు. బాప్‌దాదా ప్రతి ఒక్కరి మనస్పూర్వక ప్రేమ సందేశాన్ని, బహుమతిని స్వీకరించారు. ప్రతి ఒక్కరిని బాప్‌దాదా తన నయనాలలో ఇముడ్చుకుని, ప్రేమకు జవాబుని ప్రియస్మృతుల రూపంలో ఇస్తున్నారు. మంచిది, ఈ పరమాత్మ ప్రేమ పురుషార్థంలో చాలా సహయోగం చేస్తుంది. ప్రతి ఒక బిడ్డ ప్రియమే, ప్రియంగానే ఉంటారు మరియు ప్రేమ యొక్క ఊయలలో ఊగుతూ బాప్‌దాదా వెంట మీ ఇంటికి వెళ్తారు. ఆ సమయం కూడా వస్తుంది. అందరూ వెంట వచ్చేవారే కదా, వెంట వెళ్ళేవారే కదా! వెనుక, వెనుక రాకూడదు, అలా వస్తే మజా ఉండదు. చేతిలో చేయి వేసి, బాబా వెంట కలిసి వెళ్ళాలి. చేయి అంటే శ్రీమతం అంటే బుద్ధిలో శ్రీమతం ఉంటుంది, ఆత్మ, పరమాత్మ కలిసి ఉంటారు మరియు ఇంటికి వెళ్తారు. అందరూ వెళ్ళేవారే కదా, ఉండిపోకూడదు. ఇప్పుడు కూడా వెంటే ఉన్నారు, ఏ మూల ఉన్నా కానీ బాబా తోడు ఉన్నారు, వెంట ఉంటారు, వెంట వెళ్తారు మరియు బ్రహ్మాబాబాతో పాటు రాజ్యం చేస్తారు. ఇది పక్కా ప్రతిజ్ఞయే కదా, మధ్యలో ఆగిపోకూడదు. కల్తీ వస్తువులు ఏమైనా వెంట ఉంటే ఉండిపోతారు. కల్తీ వస్తువులు రావణునివి కదా! రావణుని ఏ సంస్కారం ఉండిపోయినా

Created by Universal Document Converter

కానీ ధర్మరాజుపురిలో పట్టుబడిపోతారు. మిగిలిన వారు బాబా వెంట వెళ్ళిపోతారు. ఏమైనా మిగిలి ఉంటే ధర్మరాజుపురిలో ఆగవలసి ఉంటుంది. ఆగటం బావుంటుందా? బావుండదు కదా? బాబాకి కూడా బాగా అనిపించదు. కలిసే ఉంటాం అనేది ప్రతిజ్ఞ కనుక సదా కలిసే ఉండాలి. వెనుక ఉన్నవారి ప్రతిజ్ఞ పక్కాయే కదా! పక్కా ప్రతిజ్ఞ, మంచిది, సరే. ఎవరు ఎక్కడి నుండి వచ్చినా కానీ బాబా తోడుని ఎప్పుడూ వదలకూడదు. ప్రతి సమయం బాబా మరియు మీరు అలా అయితే ఎంత మజా వస్తుంది! బాబా మరియు మీరు అంటే ఆనందమే కదా! టీచర్స్ చెప్పండి దీనిలో మజా ఉంది కదా? లేక అప్పుడప్పుడు వేరు అయిపోయినా కానీ మంచిదేనా, బాబా తోడు వదిలేస్తారా? వదిలేయకూడదు. పక్కాయేనా? ఒక్క సెకండు కూడా వదలకూడదు. దానినే సత్యమైన ప్రేమ అని అంటారు. సరేనా? పక్కా, పక్కా, పక్కా! మీకు ఫోటో తీస్తున్నారు, వతనంలో తీస్తున్నారు. ఈ కెమెరాలో కాదు, వతనం నుండి తీస్తున్నారు. చాలా మంచిది.

**నలువైపుల ఉన్న బాప్‌దాదా యొక్క మనస్సుకి ఇష్టమైన పిల్లలకు, మనోభిరాముడు కదా, కనుక మనోభిరాముని యొక్క మనస్సుకి ప్రియమైన పిల్లలకు, ప్రేమ యొక్క అనుభవాలలో సదా తేలియాడుతూ ఉండే పిల్లలకు, ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు, స్వప్నంలో కూడా మరెవ్వరూ లేరు అనేటటువంటి బాప్‌దాదా యొక్క అతి ప్రియ మరియు దేహాభిమానానికి అతీతమైన, గారాభ పదమాపద భాగ్యశాలి పిల్లలకు మనస్పూర్వక ప్రియస్మృతులు మరియు పదమాపద రెట్లు ఆశీర్వాదాలు, వెనువెంట బాలకుల నుండి యజమానులు అయిన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

ప్రశ్నలు

1. బాబా సమానంగా అవ్వాలంటే ఎన్ని బంధనాల నుండి ముక్తులవ్వాలి?
2. సహజంగా యోగయుక్తులు అయ్యేటందుకు యుక్తి ఏమిటి?
3. వర్తమాన సమయంలో బాప్‌దాదా ఏ రెండు మాటలను మాటిమాటికి చెప్తున్నారు?
4. దేహాన్ని వదిలే సమయంలో ప్రకాశమణి దాదీ యొక్క స్థితి ఏవిధంగా ఉంది మరియు దాదీ చిత్రం చూడగానే మనకి ఏ స్మృతి రావాలి?

## శ్రేష్ఠస్వమానం యొక్క నషాలో ఉంటూ అసంభవాన్ని సంభవం చేస్తూ నిశ్చింతా చక్రవర్తిగా ఉండండి .... 31-10-07

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క శ్రేష్ఠస్వమానధారి విశేష పిల్లలను చూస్తున్నారు. ప్రతి బిడ్డ యొక్క స్వమానం ఎంత గొప్పది అంటే అటువంటి స్వమానం విశ్వంలో ఏ ఆత్మకి ఉండదు. మీరందరు విశ్వాత్మలందరికీ పూర్వీకులు కూడా మరియు పూజ్యులు కూడా! వృక్షం యొక్క వేర్లలో ఆధారమూర్తులైన మీరే ఉన్నారు. విశ్వమంతటికీ పూర్వీకులు మొదటి రచన మీరే. బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క విశేషతను చూసి సంతోషిస్తున్నారు. చిన్న పిల్లలైనా, వృద్ధ మాతలైనా, కుటుంబంలో ఉండేవారైనా ప్రతి ఒక్కరి విశేషతలు వేర్వేరు. ఈరోజుల్లో ఎంత వృద్ధ

Created by Universal Document Converter

కానీ ధర్మరాజుపురిలో పట్టుబడిపోతారు. మిగిలిన వారు బాబా వెంట వెళ్ళిపోతారు. ఏమైనా మిగిలి ఉంటే ధర్మరాజుపురిలో ఆగవలసి ఉంటుంది. ఆగటం బావుంటుందా? బావుండదు కదా? బాబాకి కూడా బాగా అనిపించదు. కలిసే ఉంటాం అనేది ప్రతిజ్ఞ కనుక సదా కలిసే ఉండాలి. వెనుక ఉన్నవారి ప్రతిజ్ఞ పక్కాయే కదా! పక్కా ప్రతిజ్ఞ, మంచిది, సరే. ఎవరు ఎక్కడి నుండి వచ్చినా కానీ బాబా తోడుని ఎప్పుడూ వదలకూడదు. ప్రతి సమయం బాబా మరియు మీరు అలా అయితే ఎంత మజా వస్తుంది! బాబా మరియు మీరు అంటే ఆనందమే కదా! టీచర్స్ చెప్పండి దీనిలో మజా ఉంది కదా? లేక అప్పుడప్పుడు వేరు అయిపోయినా కానీ మంచిదేనా, బాబా తోడు వదిలేస్తారా? వదిలేయకూడదు. పక్కాయేనా? ఒక్క సెకండు కూడా వదలకూడదు. దానినే సత్యమైన ప్రేమ అని అంటారు. సరేనా? పక్కా, పక్కా, పక్కా! మీకు ఫోటో తీస్తున్నారు, వతనంలో తీస్తున్నారు. ఈ కెమెరాలో కాదు, వతనం నుండి తీస్తున్నారు. చాలా మంచిది.

**నలువైపుల ఉన్న బాప్‌దాదా యొక్క మనస్సుకి ఇష్టమైన పిల్లలకు, మనోభిరాముడు కదా, కనుక మనోభిరాముని యొక్క మనస్సుకి ప్రియమైన పిల్లలకు, ప్రేమ యొక్క అనుభవాలలో సదా తేలియాడుతూ ఉండే పిల్లలకు, ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు, స్వప్నంలో కూడా మరెవ్వరూ లేరు అనేటటువంటి బాప్‌దాదా యొక్క అతి ప్రియ మరియు దేహాభిమానానికి అతీతమైన, గారాభ పదమాపద భాగ్యశాలి పిల్లలకు మనస్పూర్వక ప్రియస్మృతులు మరియు పదమాపద రెట్లు ఆశీర్వాదాలు, వెనువెంట బాలకుల నుండి యజమానులు అయిన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

ప్రశ్నలు

1. బాబా సమానంగా అవ్వాలంటే ఎన్ని బంధనాల నుండి ముక్తులవ్వాలి?
2. సహజంగా యోగయుక్తులు అయ్యేటందుకు యుక్తి ఏమిటి?
3. వర్తమాన సమయంలో బాప్‌దాదా ఏ రెండు మాటలను మాటిమాటికి చెప్తున్నారు?
4. దేహాన్ని వదిలే సమయంలో ప్రకాశమణి దాదీ యొక్క స్థితి ఏవిధంగా ఉంది మరియు దాదీ చిత్రం చూడగానే మనకి ఏ స్మృతి రావాలి?

## శ్రేష్ఠస్వమానం యొక్క నషాలో ఉంటూ అసంభవాన్ని సంభవం చేస్తూ నిశ్చింతా చక్రవర్తిగా ఉండండి .... 31-10-07

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క శ్రేష్ఠస్వమానధారి విశేష పిల్లలను చూస్తున్నారు. ప్రతి బిడ్డ యొక్క స్వమానం ఎంత గొప్పది అంటే అటువంటి స్వమానం విశ్వంలో ఏ ఆత్మకి ఉండదు. మీరందరు విశ్వాత్మలందరికీ పూర్వీకులు కూడా మరియు పూజ్యులు కూడా! వృక్షం యొక్క వేర్లలో ఆధారమూర్తులైన మీరే ఉన్నారు. విశ్వమంతటికీ పూర్వీకులు మొదటి రచన మీరే. బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క విశేషతను చూసి సంతోషిస్తున్నారు. చిన్న పిల్లలైనా, వృద్ధ మాతలైనా, కుటుంబంలో ఉండేవారైనా ప్రతి ఒక్కరి విశేషతలు వేర్వేరు. ఈరోజుల్లో ఎంత వృద్ధ

Created by Universal Document Converter

వైజ్ఞానికులైనా, ప్రాపంచిక లెక్కతో విశేషమైనవారు అయినా, ప్రకృతిజీత్‌గా అయినా, చంద్రుని వరకు కూడా చేరుకున్నా కానీ ఇంత చిన్న జ్యోతిస్వరూపమైన ఆత్మను తెలుసుకోలేకపోయారు కానీ ఇక్కడ చిన్న పిల్లవానికి కూడా నేను ఆత్మను, జ్యోతిర్బిందువును అని తెలుసు. నేను ఆత్మను అని నిశ్చయంతో చెప్తారు. మాతలు నిశ్చయంతో మేము పరమాత్మను పొందాము అని చెప్తారు. పొందారు కదా! ఎంత పెద్ద మహాత్ములైనా కానీ వారు ఏమంటారు? పరమాత్మను పొందటం చాలా కష్టం అంటారు. కుటుంబంలో ఉండేవారు శపథం చేస్తారు – మేము కుటుంబంలో ఉంటూ, కలిసి ఉంటూ పవిత్రంగా ఉంటున్నాము ఎందుకంటే మా మధ్యలో బాబా ఉన్నారు అని. అందువలనే ఇద్దరూ కలిసి ఉంటూ కూడా సహజంగా పవిత్రంగా ఉండగలుగుతున్నాం ఎందుకంటే పవిత్రత అనేది స్వధర్మం. పరధర్మం కష్టంగా అనిపిస్తుంది, స్వధర్మం సహజంగా అనిపిస్తుంది. కానీ ప్రజలేమంటారు? అగ్గి మరియు దూది రెండు కలిసి ఉండలేవు, చాలా కష్టం అని అంటారు కానీ మీరందరు ఏమంటారు? చాలా సహజం అంటారు. మొట్టమొదట్లో మీ అందరి పాట ఒకటి ఉండేది కదా – ఎంత పెద్ద శేఠ్ అయినా, స్వామి అయినా కానీ భగవంతుడిని తెలుసుకోలేదు, చిన్న బిందువైన ఆత్మను కూడా తెలుసుకోలేదు కానీ పిల్లలైన మీరందరు తెలుసుకున్నారు మరియు పొందారు. అసంభవం సంభవం అవుతుంది అని నిశ్చయం మరియు నషాతో చెప్తున్నారు, బాప్‌దాదా కూడా ప్రతి బిడ్డను విజయీరత్నంగా చూసి హర్షిస్తున్నారు ఎందుకంటే ధైర్యం ఉన్న పిల్లలకు బాబా సహాయం చేస్తారు. అందువలనే ప్రపంచం వారికి అసంభవం అయిన విషయాలు మీకు సహజం మరియు సంభవం అయ్యాయి. మేము స్వయం పరమాత్మకి పిల్లలం అనే నషా ఉంటుందా! ఈ నషా కారణంగా, నిశ్చయం కారణంగా, పరమాత్మకు పిల్లలుగా అయిన కారణంగా మాయ నుండి కూడా రక్షించబడ్డారు. పిల్లలుగా అవ్వటం అంటే సహజంగా రక్షించబడటం. పిల్లలు కనుకనే అన్ని విఘ్నాల నుండి, సమస్యల నుండి రక్షించబడ్డారు.

మీ యొక్క ఇంత శ్రేష్టస్వమానం గురించి తెలుసు కదా! మీకు ఎందుకు సహజం? ఎందుకంటే మీరు శాంతిశక్తి ద్వారా పరివర్తనాశక్తిని కార్యంలో ఉపయోగిస్తున్నారు. అశుభాన్ని శుభంలోకి పరివర్తన చేసుకుంటున్నారు. మాయ ఎంతగా సమస్య రూపంలో వచ్చినా కానీ మీరు పరివర్తనాశక్తి ద్వారా, శాంతిశక్తి ద్వారా సమస్యను సమాధాన స్వరూపంలో చేసుకుంటున్నారు. కారణాన్ని నివారణరూపంలోకి మార్చుకుంటున్నారు. ఇంత శక్తి ఉంది కదా! కోర్స్ కూడా చెప్తున్నారు కదా! అశుభాన్ని శుభంలోకి మార్చుకునే విధి నేర్పిస్తున్నారు. ఈ పరివర్తనాశక్తి బాబా ద్వారా వారసత్వ రూపంలో లభించింది. ఒక శక్తియే కాదు, సర్వశక్తులు పరమాత్మ నుండి వారసత్వంగా లభించాయి. అందువలనే బాప్‌దాదా ప్రతి రోజూ చెప్తూ ఉంటారు, ప్రతి రోజు మురళి వింటున్నారు కదా! ప్రతి రోజూ బాబా ఇదే చెప్తూ ఉంటారు – బాబాని జ్ఞాపకం చేయండి మరియు వారసత్వాన్ని జ్ఞాపకం చేయండి అని. బాబా స్మృతి కూడా ఎందుకు సహజంగా వస్తుంది? ఎప్పుడైతే వారసత్వం యొక్క ప్రాప్తి జ్ఞాపకం చేసుకుంటారో అప్పుడు ప్రాప్తి కారణంగా బాబా స్మృతి కూడా సహజంగా వస్తుంది.

1. పొందవలసినదంతా పొందాము అని ప్రతి బిడ్డకు ఆత్మిక సంతోషం ఉంటుంది మరియు మనస్సులో ఇదే పాట పాడుకుంటున్నారు, అందరి మనస్సులో ఈ పాట స్వతహాగా మ్రోగుతుంది కదా! నషా ఉంది కదా! ఎంతగా ఈ నషాలో ఉంటారో, నషాకు గుర్తు నిశ్చింతగా ఉంటారు. ఒకవేళ సంకల్పంలో అయినా, మాటలో అయినా లేదా సంబంధ, సంపర్కంలో అయినా ఎంత

Created by Universal Document Converter

ఉంటే నషా లేనట్లే. బాప్‌దాదా నిశ్చింతాచక్రవర్తిగా చేసారు. నిశ్చింతాచక్రవర్తులేనా చెప్పండి? నిశ్చింతాచక్రవర్తులు ఎవరో చేతులెత్తండి? నిశ్చింతగా ఉన్నారా లేదా అప్పుడప్పుడు చింత వస్తుందా? మంచిది, తండ్రి నిశ్చింతగా ఉన్నప్పుడు ఇక పిల్లలకు చింత ఏమిటి! మీ చింతలన్నీ లేదా ఏవిధమైన బరువు ఉన్నా అది బాప్‌దాదాకి ఇచ్చేయండి అని బాప్‌దాదా అయితే చెప్పేశారు. బాబా సాగరుడు కదా! కనుక మీ భారాలన్నీ ఇముడ్చు కుంటారు. అప్పుడప్పుడు బాప్‌దాదా పిల్లల యొక్క ఒక పాట విని నవ్వు కుంటున్నారు. ఆ పాట ఏమిటో తెలుసా? ఏం చేయము, ఎలా చేయము .... అప్పుడప్పుడు ఈ పాట పాడుతున్నారు కదా! బాప్‌దాదా అయితే వింటూ ఉంటారు. కానీ బాప్‌దాదా పిల్లలందరికీ చెప్తున్నారు - ఓ మధురమైన పిల్లలూ, గారాభమైన పిల్లలూ! సాక్షి స్థితి అనే సీట్‌పై సెట్ అవ్వండి మరియు సీట్‌పై సెట్ అయ్యి ఆటను చూడండి, అప్పుడు చూడండి ఓహో చాలా ఆనందం వస్తుంది. త్రికాలదర్శిస్థితిలో స్థితులవ్వండి. సీట్ దిగి క్రిందికి వచ్చేస్తున్నారు అందువలనే అప్‌సెట్ అయిపోతున్నారు. సెట్ అయ్యి ఉంటే అప్‌సెట్ అవ్వరు. 2. మూడు విషయాలు పిల్లలను అలజడి చేస్తున్నాయి. ఏ మూడు విషయాలు? చంచల మనస్సు, భ్రమించే బుద్ధి మరియు పాత సంస్కారాలు. బాప్‌దాదాకి పిల్లల యొక్క ఒక విషయం విని నవ్వు వస్తుంది. ఆ విషయం ఏమిటో తెలుసా? బాబా ఏం చేయను, నా పాత సంస్కారం అని అంటున్నారు, బాప్‌దాదా నవ్వుకుంటున్నారు. నా సంస్కారం అంటున్నారు అంటే నాదిగా చేసుకున్నారు కదా? మరయితే నాది అనే దానిపై అధికారం ఉంటుంది. కనుక పాత సంస్కారాలను నావి అనుకుంటే నావి అనేవి తమ స్థానాన్ని తీసుకుంటాయి కదా! నా సంస్కారం అని బ్రాహ్మణాత్మ అనవచ్చా? నాది, నాది అన్నారు కనుకనే అవి తమ స్థానాన్ని తీసుకున్నాయి. బ్రాహ్మణులైన మీరు నాది అనకూడదు. ఇవి వెనుకటి జీవితం యొక్క సంస్కారాలు. శూద్రజీవితం యొక్క సంస్కారాలు. బ్రాహ్మణ జీవితానివి కాదు. నాది, నాది అన్నారు కనుక అవి కూడా నా అధికారం అంటూ కూర్చుని ఉండిపోయాయి. బ్రాహ్మణజీవితం యొక్క శ్రేష్ఠసంస్కారాలు తెలుసు కదా! మీరు వేటినైతే పాత సంస్కారాలు అంటున్నారో అవి పాతవి కాదు, అనాది, ఆది సంస్కారాలే శ్రేష్ఠాత్మలైన మీ యొక్క పాత సంస్కారాలు. ఇవి ద్వాపరయుగం యొక్క మధ్య సంస్కారాలు. బాబా యొక్క సహాయంతో మధ్య సంస్కారాలను సమాప్తి చేసుకోవాలి, కష్టమేమీలేదు. కానీ ఏమౌతుంది? కంబైండ్ అంటే సమయానికి సహయోగిగా అవ్వటం అని అర్ధం. ఇలా కంబైండ్‌గా ఉంటున్నారు కానీ ఆ కంబైండ్‌ని తెలుసుకుని సమయానికి సహయోగం తీసుకోవటం లేని కారణంగా మధ్య సంస్కారాలు మహాన్‌గా అయిపోతున్నాయి.

బాప్‌దాదాకి తెలుసు, పిల్లలందరు బాబా యొక్క ప్రేమకు పాత్రులు మరియు అధికారులు. ప్రేమ ఉన్న కారణంగానే అందరు ఇక్కడికి వచ్చారని కూడా బాబాకి తెలుసు. విదేశం నుండి వచ్చినా, దేశం నుండి వచ్చినా అందరు పరమాత్మ ప్రేమ యొక్క ఆకర్షణతో మీ ఇంటికి చేరుకున్నారు. బాప్‌దాదాకి కూడా తెలుసు, ప్రేమలో చాలామంది పాస్ అయిపోయారు. ప్రేమ అనే విమానంలో విదేశం నుండి ఇక్కడికి చేరుకున్నారు. చెప్పండి, అందరు ప్రేమ యొక్క బంధనలో బంధించబడే ఇక్కడికి చేరుకున్నారు కదా! పరమాత్మ యొక్క ఈ ప్రేమ మనస్సుకి విశ్రాంతినిచ్చేది. మంచిది, ఎవరైతే మొదటిసారి వచ్చారో వారు చేతులెత్తండి! చేతులు ఊపండి, మంచిది. స్వాగతం. బాప్‌దాదా హోమ్‌వర్క్ ఇచ్చారు కదా, హోమ్‌వర్క్ జ్ఞాపకం ఉందా? బాప్‌దాదా దగ్గరికి చాలా

Created by Universal Document Converter

చోట్ల నుండి ఫలితం వచ్చింది. కానీ ఇప్పుడేమి చేయాలి? అందరి ఫలితం రాలేదు. కొంతమందిది కొంత శాతంలోనే వచ్చింది. బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు? బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు - అందరూ పూజ్యనీయ ఆత్మలు. పూజ్యనీయ ఆత్మల యొక్క విశేష లక్షణం - ఆశీర్వాదాలు ఇవ్వటమే. మీ అందరికీ తెలుసు, పూజ్యనీయ ఆత్మలైన మీరు ఆశీర్వాదాలు ఇవ్వాలి, ఆశీర్వాదాలు ఇవ్వటం అంటే ఆశీర్వాదాలు తీసుకోవటమే అని అర్థం. ఎవరైతే ఆశీర్వాదాలు ఇస్తారో, ఎవరికి ఇస్తారో వారి మనస్సు నుండి మాటిమాటికి ఆశీర్వాదాలు ఇచ్చేవారికి ఆశీర్వాదాలు వస్తూ ఉంటాయి. 3. పూజ్యాత్మలైన మీ నిజ సంస్కారం - ఆశీర్వాదాలు ఇవ్వటం. ఆశీర్వాదాలు ఇవ్వటమే అనాది సంస్కారం. మీ జడచిత్రాలే ఆశీర్వాదాలు ఇస్తున్నప్పుడు చైతన్య పూజ్య ఆత్మలైన మీకు ఆశీర్వాదాలు ఇవ్వటం అనేది స్వతహా సంస్కారంగా ఉండాలి. దీనిని నా సంస్కారం అనండి. ద్వాపరయుగం యొక్క మధ్య సంస్కారాలు స్వతహా సంస్కారాలుగా అయిపోయాయి. వాస్తవానికి ఆశీర్వాదాలు ఇచ్చే ఈ సంస్కారం స్వతహా సంస్కారం. ఎప్పుడైనా, ఎవరికైనా ఆశీర్వాదం ఇస్తే ఆ ఆత్మ ఎంత సంతోషపడుతుంది, ఆ సంతోషం యొక్క వాయుమండలం ఎంత సుఖదాయిగా ఉంటుంది! ఎవరైతే ఈ హోమ్‌వర్క్ చేసారో, వారు వచ్చినా, రాకపోయినా కానీ అందరూ బాప్‌దాదా ఎదురుగా ఉన్నారు, వారందరికీ బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. మీరందరూ చేసారు మరియు దీనిని మీ స్వతహా సంస్కారంగా చేసుకుంటూ ఇక ముందు కూడా చేస్తూ, చేయిస్తూ ఉండాలి. మరియు ఎవరైతే ఎంతో కొంత చేసారో వారు లేదా చేయని వారు అందరూ స్వయాన్ని సదా నేను పూజ్యాత్మను, నేను బాబా యొక్క శ్రీమతంపై నడిచే విశేషాత్మను .... అనే స్మృతిని మాటిమాటికి మీ స్మృతి మరియు స్వరూపంలోకి తీసుకురావాలి ఎందుకంటే ప్రతి ఒక్కరిని మీరు ఎలా తయారయ్యేవారు? అని అడిగితే అందరు మేము లక్ష్మి,నారాయణులుగా అవుతాము అని చెప్తారు. రాముడు, సీతగా అవ్వటంలో ఎవరూ చేతులు ఎత్తరు. 16 కళాసంపన్నంగా అయ్యే లక్ష్యం ఉంది, 16 కళాసంపన్నులు అంటే పరమపూజ్యులు, పూజ్యాత్మల యొక్క కర్తవ్యమే ఆశీర్వాదాలు ఇవ్వటం. నడుస్తూ, తిరుగుతూ ఈ సంస్కారాన్ని సహజంగా మరియు సదాకాలికంగా తయారు చేసుకోండి. పూజ్యులు మరియు 16 కళా సంపన్నులు ఇదే లక్ష్యం కదా!

బాప్‌దాదా సంతోషిస్తున్నారు, ఎవరైతే హోమ్‌వర్క్ చేసారో వారికి మస్తకంలో విజయీ తిలకం బాబా ద్వారా పెట్టబడింది. వెనువెంట సేవాసమాచారం కూడా బాప్‌దాదా దగ్గరికి అన్ని వైపుల నుండి, అన్ని వర్గాల నుండి, సెంటర్స్ నుండి చాలా మంచి ఫలితంతో చేరుకుంది. హోమ్‌వర్క్ చేసినందుకు ఒక శుభాకాంక్షలు మరియు వెనువెంట సేవకు కూడా శుభాకాంక్షలు. కోటాను కోటానుకోట్లరెట్లు శుభాకాంక్షలు. బాబా చూసారు, గ్రామ గ్రామంలో సందేశం ఇచ్చే సేవ చాలా మంచి పద్ధతితో చాలా ప్రాంతాలలో చేసారు, దయాహృదయులై ఉత్సాహ, ఉల్లాసాలతో చేసారు కనుక ఫలితం కూడా మంచిగా కనిపించింది. శ్రమతో కాకుండా బాబాపై ప్రేమతో అంటే సందేశం ఇవ్వాలనే ప్రేమతో, ప్రేమలో లీనమై ప్రేమతో ఎవరైతే సేవ చేసారో ఆ సేవాధారులందరికీ బాబా యొక్క కోటానుకోట్ల రెట్లు ప్రేమ స్వతహాగానే ప్రాప్తించింది మరియు ప్రాప్తిస్తుంది. అందరు తమ ప్రియమైన దాదీని చాలా స్నేహంతో జ్ఞాపకం చేస్తూ, దాదీకి ప్రేమ యొక్క బదులు ఇస్తున్నారు, ప్రేమ యొక్క ఈ సువాసన బాప్‌దాదా దగ్గరికి చాలా బాగా చేరుకుంది మరియు ఇప్పుడు కూడా మధువనంలో ఏవైతే కార్యాలు జరుగుతున్నాయో, విదేశీయుల యొక్క

Created by Universal Document Converter

లేదా భారతవాసీయుల యొక్క కార్యాలన్నీ కూడా పరస్పర సహయోగం, గౌరవం ఆధారంగా చాలా బాగా సఫలం అయ్యాయి మరియు ఇక ముందు జరగనున్న కార్యాలు కూడా సఫలం అవుతాయి. ఎందుకంటే సఫలత మీ కంఠహారం. మీరు బాబా యొక్క కంఠహారం కూడా. బాబా కూడా స్మృతి ఇప్పించారు – మీరు ఎప్పుడూ కూడా ఓడిపోకూడదు ఎందుకంటే మీరు బాబాకి కంఠహారం. కంఠహారాలు ఎప్పుడూ ఓడిపోరు. హారంగా అవ్వాలా లేదా ఓడిపోవాలా? ఓడిపోకూడదు కదా! హారంగా అవ్వటమే బావుంటుంది కదా! అయితే ఎప్పుడూ ఓడిపోకూడదు. ఓడిపోయేవారు చాలా కోట్ల ఆత్మలు ఉన్నారు కానీ మీరు హారమై మెడ చుట్టూ ఉన్నవారు. ఇలా ఉన్నారు కదా! **4. బాబాపై ప్రేమ విషయంలో మాయ ఎన్ని తుఫానులను ఎదురుగా తీసుకువచ్చినా కానీ మాస్టర్ సర్వశక్తివాన్ ఆత్మల ముందు తుఫాను కూడా కానుకగా అయిపోతుంది. ఇలా సంకల్పం చేయండి, ఈ వరదానం సదా జ్ఞాపకం ఉంచుకోండి. ఎంత ఉన్నతమైన పర్వతం అయినా పర్వతం దూది వలె అయిపోతుంది.** ఇప్పుడు సమయం యొక్క సమీపతననుసరించి ప్రతి సమయం వరదానాలను అనుభవంలోకి తీసుకురండి. అనుభవం యొక్క అధికారిగా అవ్వండి. ఎప్పుడు కావాలంటే అప్పుడు అశరీరిగా అయ్యే టువంటి, ఫరిస్తా స్వరూపంగా అయ్యేటువంటి వ్యాయామం చేస్తూ ఉండండి. ఇప్పుడిప్పుడే బ్రాహ్మణులు, ఇప్పుడిప్పుడే ఫరిస్తా, ఇప్పుడిప్పుడే అశరీరి ఇలా నడుస్తూ, తిరుగుతూ, కార్యవ్యవహారాలు చేస్తూ కూడా ఒక నిమిషం, రెండు నిమిషాలు తీసి ఈ అభ్యాసం చేయండి. మరలా ఏ సంకల్పం చేసానో ఆ స్వరూపాన్ని అనుభవంచేసుకున్నానా? అని పరిశీలన చేసుకోండి.

**ఈవిధంగా నలువైపుల ఉన్న సదా శ్రేష్టస్వమానధారులకు, సదా స్వయాన్ని పరమ పూజ్యులుగా మరియు పూర్వీకులుగా అనుభవం చేసుకునేవారికి,** సదా స్వయాన్ని ప్రతి సబ్జక్టులో అనుభవీ స్వరూపంగా తయారుచేసుకునేవారికి, **సదా బాబా యొక్క హృదయసింహాసనాధికారులకు, భృకిటి సింహాసనాధికారులకు,** సదా శ్రేష్టస్థితి యొక్క అనుభవాలలో స్థితులయ్యేవారికి, **నలువైపుల ఉన్న పిల్లలందరికీ ప్రియస్మృతులు మరియు నమస్తే.**

ప్రశ్నలు

1. నషాకు గుర్తు ఏమిటి?
2. ఏ మూడు విషయాలు పిల్లలను అలజడి చేస్తున్నాయి?
3. పూజ్యనీయ ఆత్మల లక్షణాలు ఏమిటి?
4. బాబాపై ప్రేమ విషయంలో సమస్యలు వస్తే ఏమి చేయాలి?

Created by Universal Document Converter

# సత్యత మరియు పవిత్రత యొక్క శక్తిని స్వరూపంలోకి తీసుకువస్తూ బాలక్ (పిల్లవాడు) మరియు మాలిక్ (యజమాని) స్థితి యొక్క సమానత ఉంచుకోండి ...30-11-07

ఈరోజు సత్యమైన తండ్రి, సత్యమైన శిక్షకుడు, సద్గురువు తన యొక్క సత్యస్వరూప, శక్తిస్వరూప పిల్లలను చూస్తున్నారు ఎందుకంటే సత్యతాశక్తి సర్వశ్రేష్ఠమైనది. ఈ సత్యతాశక్తికి ఆధారం సంపూర్ణపవిత్రత. మనస్సులో, వాచాలో, కర్మలో, సంబంధ,సంపర్కంలో, స్వప్నంలో కూడా అపవిత్రత యొక్క గుర్తులు ఉండకూడదు. పవిత్రత యొక్క ప్రత్యక్ష స్వరూపం ఏమి కనిపిస్తుంది? ఆవిధమైన 1. పవిత్ర ఆత్మ యొక్క నడవడిక మరియు ముఖంలో దివ్యత స్పష్టంగా కనిపిస్తుంది. వారి నయనాలలో ఆత్మిక మెరుపు, ముఖంలో సదా హర్షితముఖత మరియు నడవడికలో ప్రతి అడుగులో బాబా సమానంగా కర్మయోగిగా ఉంటారు. సత్యమైన బాబా ద్వారా ఈవిధమైన సత్యవాదిగా ఈ సమయంలో మీరందరు తయారవుతున్నారు. ప్రపంచంలో కొంతమంది తమనితాము సత్యవాదిగా చెప్పుకుంటారు, సత్యం కూడా మాట్లాడతారు కానీ సంపూర్ణపవిత్రతయే సత్యమైన సత్యతాశక్తి. ఈ సమయంలో ఈ సంగమ యుగంలో మీరందరు ఆవిధంగా అవుతున్నారు. ఈ సంగమయుగం యొక్క శ్రేష్ఠప్రాప్తి - సత్యతాశక్తి, పవిత్రతాశక్తి. దీని ప్రాప్తిగా సత్యయుగంలో మీరందరు బ్రాహ్మణుల నుండి దేవతలుగా అయ్యి ఆత్మ మరియు శరీరం రెండింటితో పవిత్రంగా అవుతున్నారు. మొత్తం సృష్టిచక్రంలో ఎవరూ ఆత్మ మరియు శరీరంతో పవిత్రంగా అవ్వటంలేదు. ఆత్మ పవిత్రంగా ఉంటుంది కానీ పవిత్రమైన శరీరం లభించదు. ఈవిధమైన సంపూర్ణపవిత్రత ఈ సమయంలో మీరందరు ధారణ చేస్తున్నారు. నిశ్చయంతో చెప్తున్నారు, ఏ నిశ్చయంతో చెప్తున్నారో జ్ఞాపకం ఉందా? జ్ఞాపకం చేసుకోండి. అందరు మనస్సుతో, అనుభవంతో పవిత్రత మా జన్మసిద్ధ అధికారం అని చెప్తున్నారు. జన్మసిద్ధ అధికారం సహజంగా లభిస్తుంది ఎందుకంటే పవిత్రత మరియు సత్యతను పొందడానికి మీరందరు మొదట మీ సత్యస్వరూపమైన ఆత్మను తెలుసుకున్నారు మరియు మీ సత్యమైన తండ్రిని, శిక్షకుడిని, సద్గురువుని గ్రహించారు. గ్రహించారు మరియు పొందారు. ఎప్పటి వరకు మీ సత్యస్వరూపాన్ని మరియు సత్యమైన తండ్రిని తెలుసుకోరో అంతవరకు సంపూర్ణపవిత్రత మరియు సత్యతాశక్తి రాదు.

మీరందరు సత్యత మరియు పవిత్రత శక్తి యొక్క అనుభవీలే కదా! అనుభవీలేనా? అనుభవీలేనా? ప్రజలు ప్రయత్నిస్తున్నారు కానీ యదార్ధరూపంలో తమ యొక్క స్వరూపాన్ని మరియు సత్యబాబా యొక్క యదార్ధస్వరూపాన్ని తెలుసుకోలేదు. మరియు మీరందరు ఈ సమయం యొక్క అనుభవం ద్వారా పవిత్రతను ఎంత సహజంగా మీదిగా చేసుకున్నారంటే ఈ సమయం యొక్క ప్రాప్తి యొక్క ప్రాలబ్ధంగా దేవతలకు పవిత్రత స్వతహాగా మరియు సంస్కారంగా ఉంటుంది. ఈవిధమైన స్వతహా సంస్కారం యొక్క అనుభవం మీరే పొందుతారు. కనుక పరిశీలన చేసుకోండి, పవిత్రత మరియు సత్యతాశక్తి స్వతహా సంస్కారరూపంలో తయారయ్యిందా? అని. మీరు ఏమి అనుకుంటున్నారు? ఎవరైతే పవిత్రత మా యొక్క జన్మసిద్ధ అధికారం అనుకుంటున్నారో వారు చేతులు ఎత్తండి! జన్మసిద్ధ అధికారమేనా లేదా శ్రమ చేయవలసి వస్తుందా? శ్రమ చేయవలసిన అవసరం లేదు కదా! సహజమే కదా! ఎందుకంటే జన్మసిద్ధ అధికారం సహజంగా లభిస్తుంది.

Created by Universal Document Converter

శ్రమ చేయక్కర్లేదు. ప్రపంచం వారు అసంభవం అంటారు కానీ మీరు అసంభవాన్ని సంభవం మరియు సహజం చేసుకున్నారు.

ఎవరైతే క్రొత్త,క్రొత్త పిల్లలు మరియు మొదటిసారి వచ్చారో వారు చేతులెత్తండి! ఎవరైతే క్రొత్త,క్రొత్త పిల్లలు మరియు మొదటిసారి వచ్చారో వారికి శుభాకాంక్షలు ఎందుకంటే భలే ఆలశ్యంగా వచ్చారు కానీ చాలా ఆలశ్యంగా రాలేదు. మరియు 2. క్రొత్త పిల్లలకు బాబా ఇచ్చే వరదానం ఏమిటంటే చివరి వచ్చినా కూడా తీవ్రపురుషార్థం చేసి మొదటి డివిజన్‌లోకి వస్తారు. మొదటి నెంబర్‌లోకి రారు కానీ మొదటితరగతిలోకి వస్తారు. క్రొత్త పిల్లలకు ఇంత ధైర్యం ఉందా! ఎవరైతే మొదటి తరగతిలోకి వస్తారో వారు చేతులు ఎత్తండి! టి.విలో మీ చేతులు కనపడుతున్నాయి మరి చూసుకోండి. మంచిది, ధైర్యవంతులు. ధైర్యానికి శుభాకాంక్షలు. మరియు ధైర్యం ఉన్న వారికి బాబా యొక్క సహాయం అయితే ఉంటుంది కానీ బ్రాహ్మణపరివారం అందరి యొక్క శుభభావన, శుభకామన మీ అందరి వెంట ఉంటుంది అందువలన ఎవరైతే క్రొత్తగా మొదటిసారి వచ్చారో వారందరికీ బాప్‌దాదా మరియు పరివారం నుండి రెండురెట్లు కోటానుకోట్ల శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. మొదటిసారి వచ్చినవారందరికీ కూడా సంతోషంగా ఉంది కదా! విడిపోయిన ఆత్మలు తిరిగి మరలా మీ పరివారంలోకి చేరుకున్నారు. బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు మరియు మీరందరు కూడా సంతోషిస్తున్నారు. బాప్‌దాదా వతనంలో దాదీతో పాటు ఒక ఫలితం చూసారు. ఏమి ఫలితం చూసారు? మీరందరు తెలుసు కుంటున్నారు, అంగీకరిస్తున్నారు మేము పిల్లల నుండి యజమానులం అని. అవును కదా! యజమానులు మరియు పిల్లలు కూడా! అందరు కదా? చేతులు ఎత్తండి! ఆలోచించి ఎత్తండి! లెక్కపెడతారు కదా! మంచిది, చేతులు దించేయండి. బాప్‌దాదా చూసారు, పిల్లవానిస్థితి యొక్క నషా మరియు నిశ్చయం ఇదైతే సహజంగా ఉంటుంది ఎందుకంటే బ్రహ్మాకుమారీ మరియు బ్రహ్మాకుమారులు అనుకుంటున్నారు అంటే పిల్లలుగా అయినప్పుడే బ్రహ్మాకుమారీ, బ్రహ్మాకుమారులు అంటారు. మరియు 3. మొత్తం రోజంతా నా బాబా, నా బాబా అని ఇదే స్మృతి చేస్తున్నారు మరలా మర్చిపోతున్నారు కూడా కానీ మధ్యమధ్యలో మరలా జ్ఞాపకం వస్తుంది. మరియు సేవలో కూడా బాబా, బాబా అనే మాట స్వతహాగా నోటి నుండి వస్తుంది. ఒకవేళ బాబా అనే మాట రాకపోతే జ్ఞానం యొక్క ప్రభావం పడనే పడదు. ఏ సేవ చేస్తున్నా, ఉపన్యాసం చెప్తున్నా, కోర్స్ చెప్తున్నా, రకరకాల టాపిక్‌పై ఉపన్యాసం చెప్తున్నా సత్యమైన సేవ యొక్క ప్రత్యక్షస్వరూపం లేదా ప్రత్యక్షప్రమాణం ఇదే – వినేవారు కూడా నేను కూడా బాబా వాడిని అని అనుభవం చేసుకోవాలి. వారి నోటి నుండి కూడా బాబా, బాబా అనే మాట రావాలి. ఏదో ఒక శక్తి అని కూడా కాదు, బావుంది అని కూడా కాదు. కానీ నా బాబా అని వారు కూడా అనుభవం చేసుకోవాలి దీనినే సేవ యొక్క ప్రత్యక్షఫలం అంటారు. పిల్లవానిస్థితి యొక్క నషా మరియు నిశ్చయం మంచిగా ఉంటుంది కానీ యజమానిస్థితి యొక్క నషా మరియు నిశ్చయం నెంబర్‌వారీగా ఉంటుంది. పిల్లవానిస్థితి నుండి యజమానిస్థితి యొక్క నషా ప్రత్యక్షనడవడికలో మరియు ముఖం ద్వారా అప్పుడప్పుడు కనిపిస్తుంది మరియు అప్పుడప్పుడు తక్కువగా కనిపిస్తుంది. వాస్తవానికి మీరు డబల్‌యజమానులు ఒకటి – బాబా యొక్క ఖజానాలకు యజమానులు. ఖజానాలకు యజమానులు కదా? మరియు బాబా అందరికీ ఒకేవిధంగా ఖజానాలను ఇచ్చారు. కొంతమందికి లక్ష, కొంతమందికి పదు

Created by Universal Document Converter

ఈవిధంగా ఇవ్వలేదు. అందరికీ అన్ని ఖజానాలు బేహద్‌గా ఇచ్చారు ఎందుకంటే బాబా దగ్గర బేహద్ ఖజానాలు ఉన్నాయి. తక్కువ లేవు. కనుక బాప్‌దాదా అందరికీ అన్ని ఖజానాలు ఒకేవిధంగా, ఒకేలెక్కతో ఇచ్చారు. మరియు రెండు – స్వరాజ్యానికి యజమానులు. అందువలనే బాప్‌దాదా నిశ్చయంతో చెప్తున్నారు, నా ఒక్కొక్క బిడ్డ రాజాబిడ్డ అని. రాజా పిల్లలే కదా? ప్రజలు కాదు కదా? రాజయోగులా లేదా ప్రజాయోగులా? రాజయోగులు కదా! స్వరాజ్యానికి యజమానులు. కానీ బాప్‌దాదా దాదీతో కలిసి ఫలితంలో ఏమి చూసారంటే ఎంతగా పిల్లవానిస్థితి యొక్క నషా ఉంటుందో అంతగా యజమానిస్థితి యొక్క నషా తక్కువగా ఉంటుంది. ఎందుకు? స్వరాజ్యానికి యజమానులం అనే నషా సదా ఉంటే మధ్యమధ్యలో సమస్యలు లేదా విఘ్నాలు ఏవైతే వస్తున్నాయో అవి రావు.
4. సమస్యలు లేదా విఘ్నాలు రావడానికి విశేష ఆధారం – మనస్సు. మనస్సే అలజడిలోకి వస్తుంది. అందువలనే బాప్‌దాదా యొక్క మహామంత్రం కూడా మన్మనాభవ, తనుమనాభవ, ధనమనాభవ కాదు. మన్మనాభవ. ఒకవేళ స్వరాజ్యానికి యజమానులుగా ఉంటే మనస్సు మీకు యజమాని కాదు. మనస్సు మీ కర్మచారి కానీ రాజు కాదు. రాజు అంటే అధికారి. ఆధీనం అయ్యేవారిని రాజు అనరు. ఫలితంలో ఏమి చూసారు? నేను మనస్సుకి యజమాని అయిన రాజ్యాధికారి యజమానిని అనే స్మృతి మరియు ఈ ఆత్మికస్థితి తక్కువగా ఉంటుంది. ఇది మొదటి పాఠం. మీరందరు మొదటి పాఠం చేసారా? నేను ఆత్మను అనేది మొదటి పాఠం, పరమాత్మ పాఠం రెండవది. కానీ మొదటి పాఠం – నేను యజమాని రాజును, ఈ కర్మేంద్రియాలకు అధికారి ఆత్మను. శక్తిశాలి ఆత్మను. సర్వశక్తులు ఆత్మ యొక్క నిజగుణాలు. బాప్‌దాదా చూసారు, నేను ఎవరు, ఏవిధంగా ఉంటాను అనేది స్మృతిలోకి తీసుకురావటం, ఉండటం, ముఖం ద్వారా అనుభవం చేయించడం, సమస్యలకు అతీతం అవ్వటం దీనిలో ఇప్పుడు చాలా ధ్యాస పెట్టుకోవాలి.
5. కేవలం నేను ఆత్మను అని కాదు, కానీ ఏవిధమైన ఆత్మను అనేది స్మృతిలో ఉంచుకుంటే మాస్టర్‌సర్వశక్తివాన్ ఆత్మ ముందుకు సమస్య లేదా విఘ్నం యొక్క ఏ శక్తి రాలేదు. ఇప్పుడింకా ఫలితంలో ఏదోక సమస్య లేదా విఘ్నం కనిపిస్తుంది. తెలుసు కానీ నడవడిక మరియు ముఖంలో నిశ్చయం యొక్క ప్రత్యక్షస్వరూపం యొక్క నషా ఇంకా ప్రత్యక్షం అవ్వాలి. దీనికొరకు ఈ యజమానిస్థితి యొక్క నషాను మాటిమాటికి పరిశీలన చేసుకోండి. పరిశీలన చేసుకోవటం అనేది సెకను యొక్క విషయం. 6. ఏ కర్మ చేస్తున్నా, కర్మను ప్రారంభిస్తున్నా పరిశీలించుకోండి – యజమాని స్థితి యొక్క అధికారంతో కర్మ చేయించగల నియంత్రణాశక్తి మరియు పరిపాలనాశక్తి గల ఆత్మనేనా? లేక కర్మ సాధారణంగా ప్రారంభమైందా? స్మృతి స్వరూపంతో కర్మను ప్రారంభించటం మరియు సాధారణ స్థితితో కర్మను ప్రారంభించటంలో చాలా తేడా ఉంది. హద్దులోని పదవి గల వారు తమ పదవి యొక్క సీట్‌లో కూర్చుని కార్యాన్ని ప్రారంభిస్తారు. అదేవిధంగా మీ యజమాని స్థితి యొక్క స్వరాజ్యాధికారి అనే ఆసనంపై ఆసీనులైన తర్వాత ప్రతి కార్యం చేయండి. యజమానిస్థితి యొక్క పరిశీలనను మరింత పెంచుకోవాలి. మరియు దీనికి గుర్తు అంటే యజమాని స్థితికి గుర్తు ఏమిటంటే సదా ప్రతి కార్యంలో తేలికతనం మరియు సంతోషం అనుభూతి అవుతుంది మరియు సఫలత యొక్క ఫలితం సహజంగా అనుభవం అవుతుంది. ఇప్పుడు అక్కడక్కడా ఇప్పటి వరకు కూడా అధికారికి బదులు ఆధీనం అయిపోతున్నారు. ఆధీనతకు గుర్తు ఏమి కనిపిస్తుంది? నా సంస్కారమే అని మాటిమాటికి అంటారు. చేయాలని

Created by Universal Document Converter

అనుకోవటం లేదు కానీ ఇది నా సంస్కారం అని అంటారు. బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు - ఇది నా స్వభావం లేదా సంస్కారం అని అంటున్నారు, ఈ బలహీన సంస్కారాలు మీవా? మీవా? ఇవి రావణుని యొక్క మధ్యకాల సంస్కారాలు, రావణుడు ఇచ్చినవి. వాటిని నావి అనటం పొరపాటు. మీ సంస్కారం ఏది అంటే బాబా సంస్కారమే మీ సంస్కారం. నావి, నావి అని అనుకుంటూ నావి అని అంటున్నారు అందువలనే అవి అధికారి అయిపోయాయి, మీరు అధీనం అయిపోతున్నారు. బాబా సమానంగా అవ్వాలి కనుక నా సంస్కారం అనేది లేదు. బాబా సంస్కారమే నా సంస్కారం. బాబా సంస్కారాలు ఏవి? విశ్వ కళ్యాణకారి, శుభభావన, శుభ కామనధారి. కనుక ఆ సమయంలో బాబా సంస్కారాలను ఎదురుగా తెచ్చుకోండి. లక్ష్యం అయితే బాబా సమానంగా అవ్వాలని కానీ లక్షణాలు రావణునివి ఉండిపోయాయి. అవి కలిసిపోతున్నాయి, బాబా యొక్క మంచి సంస్కారాలు కొన్ని మరియు పాత సంస్కారాలు కొన్ని కలిసిపోతున్నాయి. ఇలా రెండూ కలిసి ఉండటం వలన గొడవ జరుగుతుంది. సంస్కారం అనేది ఎలా తయారవుతుంది? అది అయితే అందరికీ తెలుసు కదా! మనస్సు, బుద్ధి యొక్క సంకల్పం మరియు కర్మ ఆధారంగా సంస్కారం తయారవుతుంది. మొదట మనస్సు సంకల్పం చేస్తుంది, బుద్ధి దానికి సహా యోగం ఇస్తుంది అప్పుడు అదే మంచి లేదా చెడు సంస్కారం అయిపోతుంది. బాప్‌దాదా దాదీతో పాటు కలిసి ఫలితంలో ఏమి చూశారంటే బాబా బిడ్డగా అయిన నషా కంటే యజమాని సంస్కారం యొక్క నషా ఎంత సహజంగా ఉండాలో అది తక్కువగా ఉంది. వాటిని సమాధాన పరుచుకోవడానికి తిరిగి యుద్ధం చేయటం ప్రారంభిస్తున్నారు. అవ్వడానికి బ్రాహ్మణులు కానీ మధ్యమధ్యలో క్షత్రియులు అయిపోతున్నారు. కనుక క్షత్రియులుగా కాకూడదు. బ్రాహ్మణుల నుండి దేవతగా అవ్వాలి. క్షత్రియులుగా అయ్యేవారు చాలామంది రానున్నారు. వారు వెనుక వచ్చేవారు కానీ మీరు అధికారి ఆత్మలు. అయితే ఫలితం విన్నారా? అందువలన మాటిమాటికి నేనెవరు? అనేది స్మృతిలోకి తెచ్చుకోండి. అలాగే ఉన్నాను అని అనుకోవటం కాదు, స్మృతి స్వరూపంలోకి తీసుకురండి. సరేనా! మంచిది. ఫలితం కూడా చెప్పాను. 7. ఇప్పుడు సమస్య, విఘ్నం, అలజడి, వ్యర్థ సంకల్పాలు, వ్యర్థ కర్మ, వ్యర్థ సంబంధం, వ్యర్థ స్మృతి అనే పేర్లను సమాప్తి చేయండి మరియు చేయించండి. సరేనా, చేస్తారా? చేస్తారా? దృఢ సంకల్పం అనే చేయి ఎత్తండి. మామూలుగా చేతులెత్తటం అనేది సాధారణం అయిపోయింది, అందువలన చేతులు ఎత్తించటం లేదు. మనస్సులో దృఢ సంకల్పం అనే చేయి ఎత్తండి. మనస్సులో ఎత్తండి, శరీరం యొక్క చేయి కాదు. అవి అయితే చాలా చూశాను. అందరూ కలిసి మనస్సుతో దృఢ సంకల్పం అనే చేతిని ఎత్తితేనే విశ్వం యొక్క మూలమూలల్లో అందరు సుఖదాత, శాంతి దాత అయిన మా తండ్రి వచ్చేశారు అని సంతోషంతో చేతులెత్తుతారు.

బాబాని ప్రత్యక్షం చేసే భాద్యత తీసుకున్నారు కదా! తీసుకున్నారా? పక్కాయేనా? టీచర్స్ తీసుకున్నారా? మంచిది. పాండవులు తీసుకున్నారా, పక్కా? మంచిది, తారీఖు నిర్ణయించారా? తారీఖు నిర్ణయం కాలేదా? ఎంత సమయం కావాలి? ఒక సంవత్సరం కావాలా, రెండు సంవత్సరాలు కావాలా? ఎన్ని సంవత్సరాలు కావాలి? బాప్‌దాదా అన్నారు - ప్రతి ఒక్కరు స్వయం యొక్క పురుషార్థం యొక్క శక్తిని అనుసరించి సహజంగా నడిచే లేదా ఎగిరే విధితో బాబా సమానంగా సంపన్నంగా అయ్యే తారీఖుని ఎవరికి వారు నిర్ణయించుకోండి. బాప్‌దాదా

Created by Universal Document Converter

అయితే ఇప్పుడే చేయండి అని చెప్తారు, కానీ మీ పురుషార్థం యొక్క శక్తిననుసరించి మీ తారీఖుని మీరు నిర్ణయించుకోండి. మరియు సమయాన్ని అనుసరించి పరిశీలించుకుంటూ కూడా ఉండండి – సమయాన్ని అనుసరించి మనస్సు యొక్క స్థితి, వాచా స్థితి, సంబంధ సంపర్కాల స్థితిలో ఉన్నతి జరుగుతుందా? ఎందుకంటే తారీఖు నిర్ణయించుకోవటం ద్వారా స్వతహాగానే ధ్యాస వెళ్తుంది.

అన్ని వైపుల నుండి, నలువైపుల నుండి సందేశాలు కూడా వచ్చాయి. ఈ మెయిల్స్ కూడా వచ్చాయి. ఈ మెయిల్ కంటే ముందుగా మీ సంకల్పం బాప్‌దాదా దగ్గరకి చేరిపోతుంది. ఈ మెయిల్ కంటే మనస్సు యొక్క సంకల్పం వేగవంతమైనది. అది ముందుగానే చేరిపోతుంది. ఎవరైతే ప్రియస్మృతులు పంపారో మరియు తమ స్థితి యొక్క, సేవ యొక్క సమాచారం పంపారో వాటన్నింటినీ బాప్‌దాదా స్వీకరించారు. అందరూ కూడా చాలా ఉత్సాహ ఉల్లాసాలతో ప్రియస్మృతులు పంపారు. దేశీయులు అయినా, విదేశీయులు అయినా కానీ వారందరికీ కూడా బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు మనస్పూర్వక ఆశీర్వాదాల సహిత ప్రేమను మరియు శక్తిని ఇస్తున్నారు. మంచిది.అన్నీ విన్నారు. వినటం సహజంగా అనిపిస్తుంది కదా! అదేవిధంగా దీని నుండి కూడా అతీతమైన శాంతిస్థితి కూడా ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎంత సమయం కావాలంటే అంత సమయం అనుభవం చేసుకోవాలి. మొదట విశేషంగా మనస్సుకి యజమానులు అవ్వాలి అందువలనే మనస్సుని జయించినవారు ప్రపంచాన్నే జయించగలరు అని చెప్తారు. ఇప్పుడు విన్నారు మరియు చూశారు. ఇప్పుడు ఆత్మ రాజు అయ్యి మనస్సు, బుద్ధి, సంస్కారాలను తన ఆధీనంలో ఉంచుకో గలుగుతుందా? మనస్సు, బుద్ధి, సంస్కారం మూడింటికీ యజమాని అయ్యి శాంతిగా ఉండమని ఆజ్ఞాపించండి. అనుభవం చేస్కోమని ఆజ్ఞాపించటం ద్వారా, అధికారిగా అవ్వటం ద్వారా మూడూ అదుపులో ఉంటున్నాయా? ఇప్పుడిప్పుడే అధికారి స్థితిలో స్థితులు అయిపోండి. మంచిది.

నలువైపుల ఉన్న సదా స్వమానధారి, సత్యతాశక్తి స్వరూపులకు, పవిత్రతా సిద్ధి స్వరూపులకు, సదా అచంచల, స్థిరమైన స్థితి యొక్క అనుభవీలకు, స్వ పరివరక్తులు మరియు విశ్వ పరివర్తకులకు, సదా అధికారి స్థితి ద్వారా సర్వాత్మలకు బాబా ద్వారా అధికారం ఇప్పించే వారికి, నలువైపుల ఉన్న బాప్‌దాదా యొక్క అదృష్టవంతమైన మరియు ప్రియమైన ఆత్మలకు పరమాత్మ యొక్క ప్రియస్మృతులు, మనస్పూర్వక ఆశీర్వాదాలను స్వీకరించండి మరియు బాప్‌దాదా యొక్క మధురాతి మధుర పిల్లలకు నమస్తే.

## ప్రశ్నలు

1. పవిత్ర ఆత్మ యొక్క గుర్తులు ఏవి?
2. కొత్త పిల్లలకు బాబా ఇచ్చే వరదానం ఏమిటి?
3. మనం చేసిన సేవ సత్యమైనది అని రుజువు ఏమిటి?
4. సమస్యకు సృష్టికర్త ఎవరు?
5. సమస్యను సమాప్తి చేసుకునేటందుకు ఏ స్మృతి అవసరం?
6. ప్రతి కర్మను ఏవిధంగా ప్రారంభించాలి?
7. వర్తమాన సమయంలో వేటి యొక్క నామరూపాలు సమాప్తి చేయాలి?

Created by Universal Document Converter

## సమయం యొక్క గొప్పతనాన్ని తెలుసుకుని, కర్మలగుహ్యగతిపై ధ్యాస పెట్టండి, నష్టోమోహులుగా, ఎవరెడీగా అవ్వండి ....15-12-07

ఈరోజు సర్వ ఖజానాల దాత, జ్ఞాన ఖజానా, శక్తుల ఖజానా, సర్వ గుణాల ఖజానా, శ్రేష్ఠ సంకల్పాల ఖజానాను ఇచ్చే బాప్‌దాదా తన యొక్క నలువైపుల ఉన్న బాలకుల నుండి యజమానులు అయిన అధికారి పిల్లలను చూస్తున్నారు. అఖండ ఖజానాలకు యజమాని అయిన బాబా పిల్లలందరినీ సర్వ ఖజానాలతో సంపన్నం చేస్తున్నారు. ప్రతి ఒక్కరికీ సర్వ ఖజానాలను ఇచ్చారు, కొందరికి తక్కువ, కొందరికి ఎక్కువ ఇవ్వలేదు ఎందుకంటే అఖండ ఖజానా. నలువైపుల ఉన్న పిల్లలు బాప్‌దాదా నయనాలలో ఇమిడి ఉన్నారు. ఖజానాలతో నిండుగా హర్షితంగా ఉన్నారు.

1. వర్తమాన సమయాన్ని అనుసరించి అన్నింటికంటే అమూల్య శ్రేష్ఠ ఖజానా - పురుషోత్తమ సంగమయుగి సమయం. ఎందుకంటే ఈ సంగమయుగంలోనే కల్పమంతటి ప్రాలబ్ధాన్ని తయారు చేసుకోగలరు. ఈ చిన్న యుగంలోని ప్రాప్తులు మరియు ప్రాలబ్ధాన్ని అనుసరించి ఒక్క సెకండు యొక్క విలువ ఒక సంవత్సరంతో సమానం. ఇది ఇంతటి అమూల్య సమయం. ఇప్పుడు లేకున్నా మరెప్పుడూ లేదు అనేది ఈ సమయం యొక్క మహిమయే. ఎందుకంటే ఈ సమయంలోనే పరమాత్మని పాత్ర నిర్ణయించబడి ఉంది. అందువలన ఈ సమయం వజ్రతుల్యమైనది. సత్యయుగాన్ని బంగారుయుగం అని అంటారు కానీ ఈ సమయం వజ్రతుల్యం. మరియు పిల్లలైన మీరందరు కూడా వజ్రతుల్య జీవితం యొక్క అనుభవీ ఆత్మలు. చాలాకాలంగా దూరం అయిపోయిన ఆత్మలు ఈ సమయంలోనే పరమాత్మ యొక్క కలయిక, పరమాత్మ ప్రేమ. పరమాత్మ జ్ఞానము, పరమాత్మ ఖజానాల ప్రాప్తికి అధికారులు అవుతారు. మొత్తం కల్పంలో దేవాత్మలు, మహాత్మలు ఉన్నారు కానీ పరమాత్మ యొక్క ఈశ్వరీయ పరివారం ఈ సమయంలోనే ఉంది. కనుక వర్తమాన సమయం ఎంత గొప్పదో ఆ గొప్పతనాన్ని తెలుసుకుని స్వయాన్ని ఎంత శ్రేష్టంగా కావాలంటే అంత చేసుకోవచ్చు. మీరందరు కూడా ఈ మహా యుగంలో పరమాత్మ భాగ్యమును ప్రాప్తింప చేసుకునే కోటానుకోట్ల అదృష్టవంతులు. మీ భాగ్యం యొక్క ఆత్మిక నషా మరియు అదృష్టాన్ని తెలుసుకుని, అనుభవం చేసుకుంటున్నారు కదా! సంతోషంగా ఉంటుంది కదా! మనస్సులో ఏ పాట పాడుకుంటారు? ఓహో! నా భాగ్యం!! అని పాడుకుంటారు కదా! ఎందుకంటే ఈ సమయం యొక్క శ్రేష్ఠ భాగ్యం ముందు ఇతర ఏ యుగాలలోను ఇంతటి శ్రేష్ఠ భాగ్యము లభించదు.

అయితే చెప్పండి, మీ భాగ్యాన్ని స్మృతిలో ఉంచుకుని సదా హర్షితంగా ఉంటున్నారు కదా? మేము సదా హర్షితంగా ఉంటున్నాము, అప్పుడప్పుడు కాదు, సదా ఉంటున్నాం అనేవారు చేతులెత్తండి. సదా, సదా, సదా అనే పదాన్ని అండర్‌లైన్ చేయండి. ఇప్పుడు టి.వి.లో మీ ఫోటో వస్తుంది. శుభాకాంక్షలు. మాతలు ఎత్తండి, శక్తులు ఎత్తండి, డబల్ విదేశీయులూ! ఏ మాటను గుర్తు పెట్టుకుంటారు? సదా అనే మాటను. అప్పుడప్పుడు అనేవారు చివర్లో వస్తారు. బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు - సమయం చాలా తీవ్ర వేగంతో ముందుకి వెళ్ళిపోతుంది. సమయం యొక్క వేగాన్ని తెలుసు కున్నవారు స్వయాన్ని పరిశీలించుకోండి - మాస్టర్ సర్వశక్తివంతులైన మా వేగం తీవ్రంగా ఉందా? పురుషార్థం అయితే అందరూ చేస్తున్నారు కానీ బాప్‌దాదా ఏమి చూడాలని అనుకుంటున్నారు? ప్రతి బిడ్డను తీవ్ర పురుషార్థిగా చూడాలను

Created by Universal Document Converter

కుంటున్నారు. ప్రతి సబ్జక్టులో పాస్‌విత్‌ఆనర్‌గా ఉన్నారా లేక కేవలం పాస్ అయ్యారా? 2. తీవ్ర పురుషార్థులకు విశేషంగా రెండు గుర్తులు ఉంటాయి, 1. నష్టోమోహా 2. ఎవరెడీ. అన్నింటికంటే ముందు ఈ దేహభ్రాంతి మరియు దేహాభిమానం నుండి నష్టోమోహులు అయితే ఇతర విషయాలలో నష్టోమోహులుగా అవ్వటం కష్టం కాదు. దేహభ్రాంతికి గుర్తు వ్యర్థం. వ్యర్థ సంకల్పము, వ్యర్థ సమయము, వీటి పరిశీలన స్వయం బాగా చేసుకోగలరు. సమయాన్ని సాధారణంగా గడపటం అనేది కూడా నష్టోమోహగా కానివ్వదు. ప్రతి సెకండు, ప్రతి సంకల్పం, ప్రతి కర్మ సఫలం అవుతున్నాయా? అని పరిశీలించుకోండి. ఎందుకంటే సంగమ యుగంలో బాబా యొక్క విశేష వరదానం ఏమిటంటే సఫలత మీ జన్మసిద్ధ అధికారం. అధికారం సహజంగా అనుభవం చేయిస్తుంది. మరియు ఎవరెడీ. ఎవరెడీ అంటే మనసా, వాచా, కర్మణా, సంబంధ సంపర్కాలలో సమయం యొక్క ఆజ్ఞ అకస్మాత్తు అని ఉంటే ఎవరెడీగా మరియు అకస్మాత్తుగానే జరుగుతాయి. మీ దాదీని చూశారు కదా - అకస్మాత్తు మరియు ఎవరెడీ. ప్రతి స్వభావంలో, ప్రతి కార్యంలో సహజంగా ఉండేవారు. సంపర్కంలో సహజంగా, స్వభావంలో సహజంగా, సేవలో సహజంగా, సంతుష్టం చేయటంలో సహజంగా, సంతుష్టంగా ఉండటంలో సహజంగా ఉండేవారు. కనుక బాప్‌దాదా సమయం యొక్క సమీపత గురించి మాటిమాటికి సైగ చేస్తున్నారు. స్వ పురుషార్థానికి చాలా తక్కువ సమయం ఉంది. కనుక మీ జమఖాతాను పరిశీలించుకోండి. 1. పురుషార్థంతో ప్రాలబ్ధం యొక్క ఖాతా, ప్రాప్తుల ఖాతాను జమ చేసుకోవాలి 2. సంతుష్టంగా ఉంటూ, దీనిలో సదా అనే పదం కలపండి, సర్వులను సంతుష్టం చేయటం ద్వారా పుణ్యఖాతా జమ అవుతుంది. ఈ పుణ్యఖాతా అనేక జన్మల ప్రాలబ్ధానికి ఆధారం. 3. సేవలో సదా అలసిపోనివారిగా, నిస్వార్థంగా మరియు విశాల హృదయంతో సేవ చేయాలి. దీని ద్వారా ఎవరి సేవ అయితే చేస్తున్నారో వారి నుండి స్వతహాగానే ఆశీర్వాదాలు లభిస్తాయి. పురుషార్థం, పుణ్యం మరియు ఆశీర్వాదాలు. ఈ మూడు ఖాతాలు జమ అయ్యాయా? పరిశీలించుకోండి, ఎందుకంటే 3.అకస్మాత్తుగా ఏదైనా పరీక్ష రావచ్చు. ఎందుకంటే వర్తమాన సమయాన్ని అనుసరించి చిన్న చిన్న ప్రకృతి యొక్క అలజడులు ఎప్పుడైనా రావచ్చు. కనుక కర్మలగుహ్యగతి యొక్క జ్ఞానంపై విశేష ధ్యాస ఉండాలి. కర్మలగతి చాలా గుహ్యం. ఎలాగైతే డ్రామాపై, ఆత్మిక స్వరూపంపై మరియు ధారణలపై ధ్యాస ఉంటుందో అలాగే కర్మల గుహ్యగతిపై ధ్యాస ఉంచటం అవసరం. సాధారణ కర్మ, సాధారణ సమయం, సాధారణ సంకల్పం వలన ప్రాలబ్ధములో తేడా వస్తుంది. ఈ సమయంలో పురుషార్థులు అయిన మీరందరు శ్రేష్ఠ, విశేష ఆత్మలు. సాధారణమైనవారు కాదు. విశ్వపరివర్తనకు బాధ్యులు. కనుక మీ శ్రేష్ఠ స్వరూపం యొక్క స్మృతి స్వరూపులుగా అవ్వండి. బాప్‌దాదా చూశారు - అందరికీ బాబాపై మరియు సేవపై ప్రేమ మంచిగా ఉంది. నలువైపుల ఏదొక ప్లాన్ తయారుచేస్తూ సేవావాతావరణం ఉంది. దీనితో పాటు ఇప్పుడు సమయాన్ని అనుసరించి దు:ఖిగా, అశాంతిగా ఉన్న విశ్వాత్మలను దు:ఖం మరియు అశాంతి నుండి విడిపించడానికి మీ శక్తులతో శక్తినివ్వండి. ఎలా అయితే సూర్యుడు తన ప్రకాశంతో అంధకారాన్ని వెలుగులోకి తీసుకువస్తాడు మరియు తన కిరణాల శక్తి ద్వారా ఎన్నో వస్తువులను పరివర్తన చేస్తాడు అలాగే మాస్టర్ జ్ఞాన సూర్యులు అయిన మీరు పొందిన సుఖశాంతులనే కిరణాల ద్వారా, శక్తి ద్వారా ఆత్మలను దు:ఖం, అశాంతి నుండి ముక్తుల్ని చేయండి. మనసా సేవ చేయండి, శక్తిశాలి వృత్తి ద్వారా వాయుమండలాన్ని పరివర్తన

Created by Universal Document Converter

చేయండి. కనుక ఇప్పుడు మనసాసేవ చేయండి. ఎలా అయితే వాచా సేవను విస్తారంగా చేశారో అలాగే మనసా శక్తి ద్వారా ఆత్మలలో హ్యాపీ అండ్ హోప్ (ఆనందం మరియు ఆశ) అని మీరు ఏ విషయం అయితే పెట్టారో దానిని వ్యాప్తి చేయండి. ధైర్యాన్ని ఇవ్వండి, ఉత్సాహ ఉల్లాసాలను ఇవ్వండి. ఈ విషయాల నుండి వారిని ముక్తులు చేయండి. శక్తినిచ్చే అవసరం ఇప్పుడు చాలా ఉంది. ఈ సేవలో మనస్సుని బిజీ చేయండి అప్పుడు మాయాజీత్‌లుగా మరియు విజయీ ఆత్మలుగా స్వతహాగానే అయిపోతారు. మిగిలిన చిన్న చిన్న విషయాలు మార్గమధ్య దృశ్యాల వంటివి. మార్గమధ్య దృశ్యాలలో కొన్ని మంచివి ఉంటాయి, కొన్ని చెడ్డవి ఉంటాయి, వీటిని దాటి గమ్యానికి చేరుకోవలసి ఉంటుంది. ఈ మార్గమధ్య దృశ్యాలను చూడడానికి సాక్షి స్థితి అనే ఆసనంపై ఆసీనులు కండి. అప్పుడు ఆ మార్గమధ్య దృశ్యాలు మనోరంజనంగా అయిపోతాయి. మరి ఎవరెడీగా ఉన్నారా? రేపు ఏదైనా జరిగినా ఎవరెడీగా ఉన్నారా? మొదటి వరుసలోని వారు ఎవరెడీగా ఉన్నారా? రేపు జరిగినా కానీ? టీచర్లు తయారుగా ఉన్నారా, మంచిది. ఈ వర్గాల వారు తయారుగా ఉన్నారా? ఎన్ని వర్గాల వారు వచ్చారో వారందరు తయారుగా ఉన్నారా? ఆలోచించండి. చూడండి, దాదీలు, అందరూ చేతులు ఊపుతున్నారు. మంచిది, శుభాకాంక్షలు. ఒకవేళ తయారుగా లేకపోతే ఈరోజు రాత్రి తయారైపోండి. ఎందుకంటే సమయం మీ కోసం ఎదురు చూస్తూ ఉంది. ముక్తిద్వారాన్ని తెరిచేటందుకు బాప్‌దాదా ఎదురుచూస్తూ ఉన్నారు. ఎడ్వాన్స్‌పార్టీ వారు కూడా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నారు. ఎందుకు చేయలేరు? మాస్టర్ సర్వశక్తివంతులే కదా? ఇది చేయాలి, ఇది చేయకూడదు అని దృఢ సంకల్పం చేయండి అంతే. చేయకూడదు అని అనుకుంటే దృఢ సంకల్పంతో వద్దు అనే దానిని చేయకండి. మాస్టర్ అయితే ఉన్నారు కదా! మంచిది.

మొదటిసారిగా వచ్చిన వారు ఎవరు? మొదటిసారిగా వచ్చినవారు చేతులెత్తండి. చేతులు పెద్దగా ఎత్తండి. ఊపండి. ఇంతమంది వచ్చారు, మంచిది. మొదటిసారి వచ్చిన వారందరికీ కోటానుకోట్ల రెట్లు శుభాకాంక్షలు. కల్పక్రితం పిల్లలు మరలా తమ పరివారానికి చేరుకున్నందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు. కావున ఇప్పుడు వెనుక వచ్చినవారు అద్భుతం చేసి చూపించండి. వెనుకే ఉండిపోకండి. వెనుక వచ్చినా కానీ వెనుక ఉండిపోకండి. ముందు ముందుకు వెళ్ళండి. దీని కోసం తీవ్ర పురుషార్థం చేయవలసి ఉంటుంది. ధైర్యం ఉంది కదా! ఉందా ధైర్యం! మంచిది. పిల్లల ధైర్యము మరియు బాప్‌దాదా, పరివారం యొక్క సహాయం. ఎందుకంటే పిల్లలు ఇంటికి అలంకరణ. కనుక వచ్చిన వారందరు మధువనానికి అలంకరణ. మంచిది.

**నలువైపుల ఉన్న సర్వ తీవ్ర పురుషార్థి, సదా దృఢ సంకల్పం ద్వారా సఫలతను ప్రాప్తింప చేసుకునేవారికి, సదా విజయీ తిలకధారి, బాప్‌దాదా హృదయ సింహాసనాధికారి, డబల్ కిరీటధారి, విశ్వ కళ్యాణకారి, సదా లక్ష్యం మరియు లక్షణాలను సమానంగా చేసుకుని పరమాత్మ ప్రేమలో పాలన పొందేటటువంటి సర్వశ్రేష్ఠ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు మనస్పూర్వక ఆశీర్వాదాలు మరియు నమస్తే.**

ప్రశ్నలు

1. సంగమయుగం యొక్క సమయం ఎంత అమూల్యమైనది?
2. తీవ్ర పురుషార్థి యొక్క లక్షణాలు ఏమిటి?
3. వర్తమాన సమయానుసారంగా ఏ విషయంపై విశేష ధ్యాస అవసరం

Created by Universal Document Converter

# క్రొత్త సంవత్సరంలో అఖండ మహాదాని, అఖండ నిర్విఘ్న, అఖండ యోగి మరియు అఖండ సఫలతామూర్తిగా అవ్వాలి .... 31-12-07

ఈరోజు బాప్‌దాదా తన ఎదురుగా డబల్ సభను చూస్తున్నారు. 1. సాకారంలో సమ్ముఖంగా కూర్చున్న వారి సభ 2. దూరంగా కూర్చున్నా కానీ మనస్సుతో సమీపంగా కనిపిస్తున్న వారి సభ. రెండు సభలలోని శ్రేష్ఠాత్మల మస్తకంలో ఆత్మ మెరుస్తూ ఉంది. ఎంతో అందంగా మెరుస్తూ కనిపిస్తుంది. ఇంతమంది కూడా ఒకే సంకల్పంలో, ఏకీరస స్థితిలో పరమాత్మ ప్రేమలో లవలీనమై ఏకాగ్ర బుద్ధితో స్నేహంలో లీనమై ఎంతో ప్రియంగా అనిపిస్తు న్నారు! మీరందరు కూడా విశేషంగా ఈరోజు క్రొత్త సంవత్సరాన్ని జరుపుకునేటందుకు వచ్చారు. పిల్లలందరి యొక్క ఉత్సాహ ఉల్లాసాలను చూసి, మెరుస్తున్న ఆత్మ దీపాన్ని చూసి బాప్‌దాదా కూడా హర్షిస్తున్నారు.

ఈరోజు సంగమ రోజు. పాత సంవత్సరం యొక్క వీడ్కోలు మరియు క్రొత్త సంవత్సరానికి స్వాగతం పలికే రోజు. క్రొత్త సంవత్సరం అంటే క్రొత్త ఉత్సాహ ఉల్లాసాలు, స్వ పరివర్తన యొక్క ఉల్లాసం, స్వయానికి ప్రాప్తించిన సర్వ ప్రాప్తులను చూసి మనస్సులో ఉల్లాసం పొందటం. ప్రపంచం వారు కూడా ఈ ఉత్సవాన్ని జరుపుకుంటారు, వారికైతే ఒక రోజే ఉత్సవం, అదృష్టవంతులు, ప్రియమైన పిల్లలైన మీకు అయితే సంగమయుగం యొక్క ప్రతి రోజు ఉత్సవమే. ఎందుకంటే సంతోషం యొక్క ఉత్సాహం మీకు ఉంది. ప్రపంచం వారు అయితే ఆరిపోయి ఉన్న దీపాలను వెలిగించి క్రొత్త సంవత్సరాన్ని జరుపుకుంటారు కానీ బాప్‌దాదా అయితే నలువైపుల వెలిగి ఉన్న ఇంతమంది దీపాలతో క్రొత్త సంవత్సరం యొక్క ఉత్సవాన్ని జరుపుకునేటందుకు వచ్చారు. మీరు అనుసరించే ఆచార పద్ధతులు అన్నీ నిమిత్తమాత్రంగా చేస్తున్నారు కానీ మీరందరు కూడా వెలిగి ఉన్న దీపాలు. మీ మెరిసే దీపం కనిపిస్తుంది కదా! ఈ దీపం అవినాశి.

అయితే ఈ క్రొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరు మనస్సులో స్వయం కొరకు, విశ్వంలోని ఆత్మల కొరకు క్రొత్త ప్లాన్ ఏదైనా తయారుచేశారా? 12 గం॥ల తర్వాత క్రొత్త సంవత్సరం ప్రారంభం అయిపోతుంది. అయితే ఈ సంవత్సరాన్ని విశేషంగా ఏ రూపంలో జరుపుకుంటారు? పాత సంవత్సరం ఎలాగైతే వీడ్కోలు తీసుకుంటుందో అదేవిధంగా మీరందరు కూడా పాత సంకల్పాలు, పాత సంస్కారాలకు వీడ్కోలు ఇచ్చే సంకల్పం చేశారా? సంవత్సరంతో పాటు మీరందరు కూడా పాత వాటికి వీడ్కోలు ఇచ్చేసి క్రొత్త ఉత్సాహ ఉల్లాసాల యొక్క సంకల్పాలను ప్రత్యక్షంలోకి తీసుకువస్తారు కదా! అయితే మీలో ఏమి నవీనత తీసుకువస్తారో ఆలోచించండి! క్రొత్త ఉత్సాహ ఉల్లాసాల యొక్క ఏ అలను వ్యాపిస్తారు? ఏ విశేష సంకల్పం యొక్క తరంగాలను వెదజల్లుతారు? ఆలోచించారా? ఎందుకంటే బ్రాహ్మణాత్మలైన మీరందరు విశ్వంలోని ఆత్మలందరి పరివర్తనకు నిమిత్తులు. మీరు విశ్వానికి పునాది, పూర్వీకులు, పూజ్యులు. కనుక ఈ సంవత్సరం మీ శ్రేష్ఠ వృత్తి ద్వారా ఏ తరంగాలను వ్యాపింప చేస్తారు? 1. ప్రకృతి అప్పుడప్పుడు వేడిని, అప్పుడప్పుడు చలిని, అప్పుడప్పుడు వసంతం యొక్క తరంగాలను నలువైపుల వ్యాపింపచేస్తుంది కదా! ప్రకృతిపతులు, ప్రకృతిజీతలు అయిన మీరు ఏ తరంగాలను వ్యాపిస్తారు? దాని ద్వారా ఆత్మలకు కొద్ది సమయం అయినా సుఖం, శాంతి అనుభవం అవ్వాలి. దీని కొరకు బాప్‌దాదా చేసే సైగ ఏమిటంటే మీకు ఏవైతే ఖజానాలు లభించాయో ఆ ఖజానాలను సఫలం చేస్కోండి

Created by Universal Document Converter

మరియు సఫలతా స్వరూపం అవ్వండి. విశేషంగా సమయం యొక్క ఖజానా ఎప్పుడూ వ్యర్థం కాకూడదు. ఒక్క సెకను కూడా వ్యర్థ కార్యంలో ఉపయోగించకండి. సమయాన్ని సఫలం చేస్కోండి. ప్రతి శ్వాసను సఫలం చేస్కోండి. ప్రతి సంకల్పాన్ని సఫలం చేస్కోండి. ప్రతి శక్తిని, ప్రతి గుణాన్ని సఫలం చేస్కోండి. ఈ సంవత్సరాన్ని విశేషంగా సఫలతామూర్తిగా అయ్యే సంవత్సరంగా జరుపుకోండి. ఎందుకంటే సఫలత మీ జన్మసిద్ధ అధికారం. ఆ అధికారాన్ని కార్యంలో ఉపయోగించి సఫలతామూర్తి అవ్వండి ఎందుకంటే ఇప్పటి సఫలత అనేక జన్మలు మీతో పాటు ఉంటుంది. సమయం సఫలం చేసుకున్న దాని యొక్క ప్రాలబ్ధంగా అర్ధకల్పం అంతా సఫలత యొక్క ఫలాన్ని పొందుతారు. ఇప్పుడు సమయం యొక్క సఫలత యొక్క ప్రాలబ్ధం మొత్తం సమయం అంతా పొందుతారు. 2. శ్వాసను సఫలం చేసుకోవటం ద్వారా, మీ శ్వాస యొక్క సఫలతకు పరిణామంగా భవిష్యత్తులో ఆత్మలందరు పూర్తి సమయం ఆరోగ్యంగా ఉంటారు. అనారోగ్యం యొక్క గుర్తులు ఉండవు. వైద్యుల రంగమే ఉండదు ఎందుకంటే వైద్యులందరూ ఎలా అయిపోతారు? రాజులు అయిపోతారు, విశ్వ యజమాని అయిపోతారు. కానీ ఈ సమయంలో శ్వాసను సఫలం చేసుకుంటేనే సర్వాత్మలు ఆరోగ్యంగా ఉండే ప్రాలబ్ధం ప్రాప్తిస్తుంది. అదేవిధంగా జ్ఞాన ఖజానా; దీని ఫల స్వరూపంగా స్వర్గంలో మీ రాజ్యంలో ఎంత తెలివైనవారిగా, శక్తివంతులుగా అవుతారంటే అక్కడ ఏ మంత్రి నుండి సలహా తీసుకోవలసిన అవసరం ఉండదు. స్వయమే తెలివైనవారిగా, శక్తివంతులుగా ఉంటారు. అదేవిధంగా ఇక్కడ మీరు శక్తులను సఫలం చేసుకుంటున్నారు, దానికి ప్రాలబ్ధంగా అక్కడ సర్వశక్తులు అంటే విశేషంగా ధర్మశక్తి, రాజ్యశక్తి రెండు విశేష శక్తులు అక్కడ ప్రాప్తిస్తాయి. అదేవిధంగా గుణాల ఖజానాను సఫలం చేసుకుంటున్నారు దానికి ప్రాలబ్ధంగా దేవతాపదవి పొందుతున్నారు. దేవత అనగా దివ్యగుణధారి అని అర్థం. దానితో పాటు ఇప్పుడు ఈ అంతిమ జన్మలో మీ జడమూర్తులను పూజిస్తున్నప్పుడు ఏమని మహిమ చేస్తారు? సర్వ గుణ సంపన్నులు అని చేస్తారు. అంటే ఈ సమయం యొక్క సఫలత యొక్క ప్రాలబ్ధం స్వతహాగానే ప్రాప్తిస్తుంది. అందువలన పరిశీలించుకోండి – ఖజానాలు లభించాయి, ఖజానాలతో సంపన్నం అయ్యారు కానీ స్వయం కొరకు, విశ్వం కొరకు ఎంత సఫలం చేసుకున్నాను? పాత సంవత్సరానికి వీడ్కోలు ఇచ్చేస్తున్నారు కనుక ఈ పాత సంవత్సరంలో ఖజానాలు ఎంత సఫలం చేసుకున్నాను? ఎంత జమ చేసుకున్నాను? అని పరిశీలించుకోవాలి మరియు రాబోయే సంవత్సరంలో కూడా ఈ ఖజానాలన్నింటినీ వ్యర్థం చేయకూడదు, సఫలం చేసుకోవాల్సిందే. ఒక్క సెకండు కూడా ఏ ఖజానా వ్యర్థం కాకూడదు. ఇంతకు ముందు కూడా చెప్పాను కదా – సంగమయుగి సమయం యొక్క ఒక్క సెకండు కూడా ఒక్క సెకండు కాదు, ఒక సంవత్సరంతో సమానం. కనుక ఒక్క సెకండు లేదా ఒక్క నిమిషమే వ్యర్థంగా వెళ్ళింది కదా అని అనుకోకండి. వ్యర్థం చేయడాన్నే నిర్లక్ష్యం అని అంటారు. బ్రహ్మాబాబా సమానంగా సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవ్వాలన్నది మీ అందరి లక్ష్యం. కనుక బ్రహ్మాబాబా ఆది నుండి అంతిమ రోజు వరకు సర్వ ఖజానాలను సఫలం చేసుకున్నారు. దాని యొక్క ప్రత్యక్ష రుజువు చూశారు. సంపూర్ణ ఫరిస్తాగా అయిపోయారు. మీ ప్రియ దాదీని కూడా చూశారు కదా, సఫలం చేసుకున్నారు మరియు ఇతరులకు కూడా సఫలం చేసుకునే ఉత్సాహ ఉల్లాసాలను పెంచారు. అందువలనే డ్రామానుసారంగా విశేషంగా విశ్వసేవ యొక్క ఆల్‌రౌండ్ పాత్రకు నిమిత్తమయ్యారు. కనుక ఈ సంవత్సరం, రేపటి నుండి

Created by Universal Document Converter

ప్రతి రోజు చార్ట్ పెట్టుకోవాలి–వ్యర్థం అయ్యిందా? సఫలం అయ్యిందా? ఏది అయ్యింది? ఎంత వరకు అయ్యింది? అని చార్ట్ పెట్టుకోవాలి. సఫలత నా జన్మ సిద్ధ అధికారం, సఫలత నా కంఠహారం, సఫలతా స్వరూపంగా అవ్వటమే సమానంగా అవ్వటం అని అమృతవేళలోనే దృఢ సంకల్పం చేయాలి లేదా స్మృతి స్వరూపంగా అవ్వాలి. 3.బ్రహ్మాబాబాపై ప్రేమ ఉంది కదా! అయితే బ్రహ్మాబాబాకి అన్నింటికంటే ఎక్కువగా దేనిపై ప్రేమ ఉంది? తెలుసా? మురళీతో ప్రేమ ఉంది. చివరి రోజు కూడా మురళీ పాఠాన్ని మిస్ చేయలేదు. కనుక బాబా సమానంగా అవ్వడానికి పరిశీలించుకోండి – బ్రహ్మాబాబాకి దేనిపై ప్రేమ ఉందో దానిపై నాకు ప్రేమ ఉందా? దేనిపై బ్రహ్మాబాబాకు ప్రేమ ఉందో దానిపై మీకు కూడా ప్రేమ సహజంగా ఉండటమే బ్రహ్మాబాబాపై ఉన్న ప్రేమకు రుజువు. బ్రహ్మాబాబా యొక్క మరొక విశేషత ఏమి ఉండేది? సదా సంసిద్ధంగా ఉండేవారు. సోమరితనం ఉండేది కాదు. చివరి రోజు కూడా సంసిద్ధ రూపంలో తన యొక్క సేవాపాత్రను అభినయించారు. శరీరం బలహీనంగా ఉన్నా కానీ సంసిద్ధంగా ఉన్నారు, ఏ ఆధారం తీసుకుని కూర్చోలేదు మరియు మూడు విషయాల యొక్క మంత్రం చెప్పి వెళ్ళిపోయారు. అవి అందరికీ గుర్తు ఉన్నాయి కదా! అందువలన ఎవరు ఎంత సంసిద్ధంగా ఉంటారో, బాబాను అనుసరిస్తారో అంతగా సోమరితనం సమాప్తి అయిపో తుంది. సోమరితనం యొక్క విశేష మాటలు బాప్‌దాదా వింటూ ఉంటారు. తెలుసు కదా! బాబా చెప్పిన ఆ మూడు విషయాలను (నిరాకారి, నిర్వికారి, నిరహంకారి) సదా మీ మనస్సులో త్రిప్పుకుంటూ మరియు అనుభవం చేసుకుంటూ ఉంటే స్వతహాగా మరియు సహజంగా సమానంగా అయిపోతారు. కనుక ఒక విషయం – సఫలం చేస్కోండి మరియు సఫలతామూర్తి అవ్వండి. రెండవ విషయం – బాప్‌దాదా పిల్లల యొక్క ఈ సంవత్సరం ఫలితాన్ని చూశారు. ఏమి చూశారు? మహాదానిగా అయ్యారు కానీ అఖండ మహాదానిగా అవ్వాలి, అఖండం అనే విషయంపై ధ్యాస పెట్టుకోవాలి. అఖండ మహాదాని, అఖండ యోగి, అఖండ నిర్విఘ్నంగా అవ్వాలి, ఇప్పుడు ఇవి అవసరం. అఖండంగా కాగలరా? కాగలరా? మొదటి వరుసలోని వారు అఖండంగా కాగలరా? కాగలిగితే చేతులెత్తండి. చేయగలరా? చేయగలిగిన వారు ఎత్తండి. మధువనం వారు చేయి ఎత్తుతున్నారు. బాప్‌దాదా మధువనం వారిని మొదట చూస్తున్నారు. మధువనంతో ప్రేమ. శాంతివనం, పాండవ భవనం లేదా దాదీ యొక్క భుజాలు ఎవరైతే ఉన్నారో అందరినీ ధ్యాసగా చూస్తున్నాను. ఒకవేళ అఖండంగా అయిపోతే మనస్సు ద్వారా శక్తిని వ్యాపింప చేసే సేవలో బిజీగా ఉండండి. వాచా ద్వారా జ్ఞాన సేవ మరియు కర్మ ద్వారా గుణదానం లేదా గుణాల సహయోగం ఇచ్చే సేవ చేయండి. 4. ఈరోజుల్లో అజ్ఞాని ఆత్మలు అయినా, బ్రాహ్మణాత్మలు అయినా కానీ అందరికీ గుణాల దానం లేదా గుణాల సహయోగం ఇవ్వటం అవసరం. ఒకవేళ మీరు సహజంగా సాధారణ రూపంలో ఒక ఉదాహరణ అయ్యి ఉంటే గుణమూర్తి అయిన మీ సహయోగం స్వతహాగానే ఇతరులకు లభిస్తుంది. ఈరోజుల్లో బ్రాహ్మణాత్మలు కూడా ఉదాహరణ చూడాలనుకుంటున్నారు, వినాలనుకోవటం లేదు. పరస్పరం కూడా ఏమి చెప్పుకుంటున్నారు? ఎవరు తయారయ్యారు? అని అంటున్నారు. అంటే గుణమూర్తిని ప్రత్యక్ష రూపంలో చూడాలను కుంటున్నారు. కనుక కర్మ ద్వారా విశేషంగా గుణాల సహయోగం లేదా గుణదానం ఇవ్వవలసిన అవసరం ఉంది. వినాలని ఎవరూ అనుకోవటం లేదు, చూడాలను కుంటున్నారు. వాచా ద్వారా జ్ఞానం చెప్పే సేవ చేస్తున్నారు మరియు చేస్తూనే ఉండాలి, వదులుకూడదు

Created by Universal Document Converter

కానీ ఇప్పుడు మనస్సు మరియు కర్మ రెండూ ఉండాలి. మనస్సు ద్వారా తరంగాలు వ్యాపిపచేయండి. తరంగాలు లేదా శక్తి దూరంగా ఉన్నా కానీ పంపవచ్చు. కనుక ఈ సంవత్సరం ఇప్పుడు మనస్సు ద్వారా శక్తి యొక్క తరంగాలను, కర్మ ద్వారా గుణాల సహయోగాన్ని లేదా అజ్ఞాని ఆత్మలకు గుణదానం చేయాలి. క్రొత్త సంవత్సరానికి బహుమతి కూడా ఇస్తారు కదా! కనుక ఈ సంవత్సరం స్వయం గుణమూర్తి అయ్యి గుణాల యొక్క బహుమతి ఇవ్వాలి. గుణాల ప్రసాదాన్ని తినిపిస్తారు కదా! కలుసుకున్నప్పుడు ప్రసాదం పెడతారు కదా! ప్రసాదం పెట్టి సంతోషం అయిపోతారు కదా! కొంతమంది ఆత్మలు మరియు వెళ్ళిపోయినవారు కూడా ప్రసాదాన్ని గుర్తు చేసుకుంటారు. మిగిలినవన్నీ మర్చిపోతారు కానీ టోలీ గుర్తు వస్తుంటుంది. అయితే ఈ సంవత్సరం ఏ టోలీ పంచిపెడతారు? గుణాల ప్రసాదాన్ని పంచాలి. గుణాల విహారయాత్రను చేయాలి ఎందుకంటే 5. సమయం యొక్క సమీపతను అనుసరించి మరియు దాదీ యొక్క సైగను అనుసరించి సమయం యొక్క సంపన్నత అకస్మాత్తుగా జరగటం సంభవం. అందువలన బాబా సమానంగా అవ్వాలి లేదా దాదీకి ప్రేమకి బదులు ఇవ్వాలంటే మనసా మరియు కర్మ ద్వారా సహయోగిగా అవ్వాలి. ఎవరు ఎలా ఉన్నా కానీ వీరు తయారైతే నేను తయారవుతాను అని అనుకోకూడదు. వీరు తయారైతే నేను తయారవుతాను అని అనుకుంటే మొదట తయారైన వారు మొదటి నెంబరు అవుతారు, మీరు రెండవ నెంబరు అవుతారు. మరయితే మీరు రెండవ నెంబరు అవ్వాలను కుంటున్నారా లేక మొదటి నెంబరు అవ్వాలనుకుంటున్నారా? ఒకవేళ ఎవరైనా మీరు రెండవ నెంబరు తీస్కోండి అని అంటే తీసేసుకుంటారా? మొదటి నెంబరే కావాలని అందరూ అంటారు కదా! కనుక మొదట నిమిత్తంగా అవ్వాలి. ఇతరులను నిమిత్తంగా ఎందుకు తయారు చేసుకుంటున్నారు? మిమ్మల్ని మీరు నిమిత్తంగా చేస్కోండి. బ్రహ్మాబాబా ఏమి అన్నారు? ప్రతి విషయంలో స్వయం నిమిత్తమై నిమిత్తంగా తయారుచేశారు. ఓ అర్జునా! అయ్యి పాత్రను అభినయించారు. నేను నిమిత్తం అవ్వాలి, నేను చేయాలి అని అనుకోవాలి. ఇతరులు చేయాలి అనుకోకూడదు, నన్ను చూసి ఇతరులు చేస్తారు అని అనుకోవాలి కానీ ఇతరులను చూసి నేను చేస్తాను అని అనుకోకూడదు. నన్ను చూసి ఇతరులు చేస్తారు, బ్రహ్మాబాబా యొక్క మొదటి పాఠం ఇదే. మరి ఏమి చేయాలో విన్నారా? సఫలం చేసుకుని సఫలతామూర్తి అవ్వాలి. అఖండ దానిగా అవ్వాలి. అప్పుడు మాయకి వచ్చే ధైర్యమే ఉండదు. 6. ఎప్పుడైతే అఖండ మహాదానిగా అయిపోతారో, నిరంతర సేవాధారిగా ఉంటారో, బిజీగా ఉంటారో, మనస్సు, బుద్ధితో సేవాధారిగా ఉంటారో అప్పుడు మాయ ఎక్కడి నుండి వస్తుంది? ఇప్పుడు ఈ సంవత్సరం ఏవిధంగా అవ్వాలి? అందరి హృదయాల నుండి ఒక మాట రావాలని బాప్‌దాదా కోరుకుంటున్నారు; అది ఏమిటి? సమస్య అనేది లేదు, సంపూర్ణులు. సమస్య లేదు కానీ సంపూర్ణంగా అవ్వవలసిందే. ధృఢ నిశ్చయబుద్ధిగా, విజయీమాలలోని సమీప మణిగా అవ్వాల్సిందే. సరేనా! తయారవ్వాలి కదా! మధువనం వారు తయారవ్వాలి. ఫిర్యాదులు లేవా? లేవు ఫిర్యాదులు. ధైర్యం పెట్టుకునేవారు చేతులెత్తండి. ఏ సమస్యా లేదు, ఓహో! శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

చూడండి, నిశ్చయానికి ప్రత్యక్ష రుజువు ఆత్మిక నషా. ఆత్మిక నషా లేదు అంటే నిశ్చయం కూడా లేనట్లే. కొద్దిగా అయితే ఉంటుంది కానీ పూర్తి నిశ్చయం లేదు. నషా పెట్టుకుంటే పెద్ద విషయం ఏమి ఉంటుంది! మీరే బాబా సమానంగా ఎన్ని కల్పాలు అయ్యాయి? గుర్తు ఉందా?

Created by Universal Document Converter

లెక్కలేనన్నిసార్లు అయ్యారు. కనుక మేమే తయారయ్యాం, మేమే అవుతాము మరియు మాటిమాటికి మేమే అవుతూ ఉంటాం అనే నషా పెట్టుకోండి. ఈ నషా సదా కర్మలో కనిపించాలి. సంకల్పం లేదా మాటలో కాదు కానీ కర్మలో కనిపించాలి. కర్మ అంటే నడవడికలో, ముఖంలో కనిపించాలి. అయితే హోమ్‌వర్క్ లభించింది. లభించింది కదా? కనుక ఇప్పుడు నెంబరువన్‌లోకి వస్తారో, నెంబరువారీలోకి వస్తారో చూస్తాను. మంచిది.

బాప్‌దాదా దగ్గరకి కార్డులు, ఉత్తరాలు, ఈ మెయిల్స్, ప్రియస్మృతులు కంప్యూటర్ ద్వారా కూడా చాలా వచ్చాయి. దూరంగా ఉన్నా కానీ హృదయ సింహాసనాధి కారులైన పిల్లలను ఎదురుగా ప్రత్యక్షం చేసుకుని ప్రతి ఒక్కరికీ పేరుపేరున ప్రియస్మృతులు మరియు మనస్పూర్వక ఆశీర్వాదాలను ఇస్తున్నారు. ప్రేమ అయితే అందరికీ ఉంటుంది అని బాప్‌దాదాకి తెలుసు మరియు బాప్‌దాదా అమృతవేళ విశేష బ్రాహ్మణాత్మలకు ప్రియస్మృతుల యొక్క జవాబు ఇస్తారు. మంచి మంచి కార్డులు తయారుచేశారు, వాటిని ఇక్కడ పెడతారు కానీ వతనంలో బాప్‌దాదా దగ్గరకి ముందుగానే చేరిపోతాయి. మంచిది.

**నలువైపుల మెరుస్తున్న ఆత్మిక దీపాలైన పిల్లలకు, సదా సఫలం చేసుకునే సఫలతా స్వరూప పిల్లలకు, సదా అఖండ మహాదాని, అఖండ నిర్విఘ్న, అఖండ జ్ఞాన, యోగయుక్తులకు, సదా ఒకే సమయంలో మూడు సేవలు చేసేవారికి, మనసా తరంగాల ద్వారా, వాయుమండలం ద్వారా, వాచా ద్వారా మరియు నడవడిక లేదా ముఖం ద్వారా అంటే కర్మ ద్వారా ఇలా మూడు సేవలు ఒకే సమయంలో కలిసి ఉంటే అప్పుడు మీ యొక్క ప్రభావం అనేది బావుంది అనే వారిపై కాకుండా, బాగా తయారయ్యేవారిపై పడుతుంది. ఇలా అనుభవీమూర్తి ద్వారా అనుభవం చేయించే పిల్లలకు బాప్‌దాదా యొక్క నూతన సంవత్సరం యొక్క కోటానుకోట్ల ప్రియస్మృతులు, ఆశీర్వాదాలు మరియు హృదయ సింహాసనంపై సింహాసనాధికారులుగా అయ్యేవారికి, నలువైపుల ఉన్న పిల్లలకు, ఎదురుగా ఉన్నవారికి లేదా దూరంగా ఉన్నా కానీ హృదయసింహాసనంపై ఉండేవారికి అందరికీ పేరుపేరున మరియు విశేషత సహితంగా ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ప్రశ్నలు

**1.** ఈ సంవత్సరాన్ని విశేషంగా ఏ సంవత్సరంగా జరుపుకోవాలి?
**2.** ఏయే ఖజానాలను సఫలం చేసుకోవటం ద్వారా ఏయే ప్రాప్తులు లభిస్తాయి?
**3.** బ్రహ్మాబాబాకు అన్నింటికంటే దేనిపై ప్రేమ ఉండేది?
**4.** వర్తమాన సమయంలో అజ్ఞాని ఆత్మలకైనా, బ్రాహ్మణ ఆత్మలకైనా ఏ దానం లేదా సహయోగం అవసరం?
**5.** దాదీ యొక్క ప్రేమకు బదులు ఇవ్వటం అంటే ఏమిటి?
**6.** ఎవరి దగ్గరకి మాయ రాలేదు?

Created by Universal Document Converter